

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 224 పేజీలు: 10+4 వెల: 6.50



హైడ్రా అధికారులను అడ్డుకున్న ముగ్గురిపై కేసు 3

మణిపూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస 5


## ఉచిత ప్రయాణం చేసిన 83.42 కోట్ల మహాలక్ష్ములు



### అవసరాలకు అనుగుణంగా కొత్త బస్సులు
### ఆర్టీసీపై సమీక్షలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్10:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలుకు రంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెరగిన అవసరాలు,నూతన మార్గాలను ఇందుకు ప్రాతిపదిక చేసుకోవాలని ఆయన సూచించారు. టీజీ ఆర్టీసిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మహాలక్ష్మీ పథకం మహిళలు వినియోగించుకుంటున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. >>2



మంగళవారం హైదరాబాద్‌లో 16వ ఫైనాన్స్ కమిటీతో భేటీఅయిన సిఎం రేవంత్, డి.సిఎం భట్టి తదితరులు

## పట్టణాభివృద్ధి భేష్

### అదనపు రుణాల అంశం పరిశీలిస్తాం
### ఆర్థిక సంఘం చైర్మన్ పనగారియా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 10:** రుణాల రీస్ట్రక్చరింగ్ లేదా అదనపు రుణాలకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని, ఆ అంశంపై అధ్యయనం చేస్తామని 16వ కేంద్రం సంఘం చైర్మన్ డాక్టర్ అర్వింద్ పనగారియా తెలిపారు. దేశ వ్యాప్తంగా తమ పర్యటన కొనసాగుతోందని, అరో రాష్ట్రంగా తెలంగాణలో కమిషన్ పర్యటిస్తోందని,రాష్ట్ర ఆర్థిక >>2

### తెలంగాణ దేశంలోనే యంగెస్ట్ స్టేట్
### భారీ రుణమే రాష్ట్రానికి పెను భారం
### మా డిమాండ్ నెరవేర్చితే మోడీకి సహకరిస్తాం
### 16వ ఫైనాన్స్‌కమిటీతో సిఎం రేవంత్ భేటీ

## పన్నుల వాటా 50 శాతానికి పెంచాలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్10:** దేశంలోని తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని, దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బలమైన పునాదులు,చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. కేంద్ర పన్నుల్లో నిధుల వాటాను 50శాతానికి పెంచాలని ఆర్థిక సంఘాన్ని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొని,ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్, మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణభారం >>2



## ప్రయాణించే దూరానికే టోల్..

### శాటిలైట్ ఆధారిత టోల్‌ను నోటిఫై చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** శాటిలైట్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ వసూలు దిశగా మరో ముందడుగు పడింది. ఎప్పటి నుంచో ఈ విధానాన్ని తీసుకొస్తామని ప్రకటిస్తూ వస్తున్న కేంద్ర రవాణా శాఖ తాజాగా దీన్ని నోటిఫై చేసింది. ఈ మేరకు జాతీయ రహదారుల ఫీజు నిబంధనలను సవరిస్తూ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం టోల్ ప్లాజాల వద్ద కొత్తగా గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారిత టోల్ విధానం అమల్లోకి రానుంది. ప్రస్తుతం అనుసరిస్తున్న ఫాస్టాగ్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ టెక్నాలజీకి అదనంగా ఈ కొత్త విధానం అమలు కానుంది. నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్‌తో కూడిన ఆన్ బోర్డు యూనిట్ లిగిన వాహనాలు టోల్ ప్లాజామీదుగా వెళ్లినప్పుడు ప్రయాణించిన దూరానికిగాను టోల్ ఫీజు ఆటోమేటిక్‌గా చెల్లింపు జరిగిపోతుంది. ఈ తరహా వాహనాలకు ప్రత్యేక లేన్‌లనుఅమర్చనున్నారు. నావిగేషన్ డివైజ్ లేని వాహనాలకు సాధారణ టోల్ ఛార్జీలే వర్తిస్తాయి. అలాగే కొత్తగా 20 కిలోమీటర్ల వరకు జీరో టోల్ కారిడార్‌ను తీసుకొచ్చారు. అంటే జాతీయ రహదారిపై 20 కిలోమీటర్ల >>2

## టాంక్‌బండ్‌లో గణేశ నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్



### 2021 నాటి ఆదేశాలు పాటించాలి
### టాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్‌లో భారీ విగ్రహాలకు అమనుమతి లేదు
### నెక్లెస్‌రోడ్‌లో ప్రత్యేక పాండ్ల ఏర్పాట్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** ట్యాంక్‌బండ్‌లో ఈ ఏడాది గణేష్ విగ్రహాల నిమజ్జనం విషయంలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. గణేశ విగ్రహాల నిమజ్జనాలపై అనుమతి ఇస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి 2021లో తాము ఇచ్చిన ఆదేశాలను పాటించాలని హైకోర్టు సూచించింది. ఈ విషయమై న్యాయవాది వేణుమాధవ్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం డిస్మిస్ చేసింది. హైకోర్టు ఆదేశాలతో గణేష్ నిమజ్జనం విషయంలో స్పష్టతకు వచ్చిన అధికారులు దీనిపై ఏర్పాట్లు చేయసాగారు. గడచిన మూడేళ్లుగా కొనసాగుతున్నట్లుగానే ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ ప్రాంతాలలో భారీ విగ్రహాల నిమజ్జనం ఈ ఏడాది కూడా జరగడం లేదు. ఇందుకోసం ట్యాంక్‌బండ్‌పై ఇప్పటికే ఇనుప కంచెను ఏర్పాటు చేయగా ఎన్టీఆర్ మార్గ్‌లో బారీ కేడ్లను బిగిస్తున్నారు. జంట నగరాలలో గణేష్ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేసే విషయమై కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఈ విషయమై కొన్ని రోజులుగా జరుగుతున్న విచారణకు హైకోర్టు మంగళవారం నాడు ముగింపు పలుకుతూ ట్యాంక్‌బండ్‌లో పిఓపి విగ్రహాల విషయమై 2021లో ఇచ్చి ఉత్తర్వులను అమలు చేయాలని పేర్కొంది. ట్యాంక్‌బండ్‌లో పిఓపి విగ్రహాల నిమజ్జనాన్ని వ్యతిరేకించే పర్యావరణ సంఘాల తరపున వాదించిన న్యాయవాది వేణుమాధవ్ గత ఏడా దే విగ్రహాల నిమజ్జనాన్ని హైకోర్టు నిషేధించిందని, అయితే సర్కారు దీనిని అమలు చేయడంలో విఫలం అయ్యిందని పేర్కొన్నారు. గత ఏడాది సర్కారు ఈ ఒక్క ఏ డాది అంటూ పెద్ద సంఖ్యలో పిఓపివిగ్రహాలను నిమజ్జనం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ ఏడాది ఎట్టిపరిస్థితుల్లోనూ నిమజ్జనం చేసేందుకు వీల్లేదని, ఇందులో ఎలాంటి వివాదాలకు తావులేదని ఆయన వాదించారు. ఈ విషయంలో సర్కారు కొత్తగా ఏర్పాటు చేసిన హైడ్రాను కూడా ప్రతివాదిగా చేయాలని ఆయన కోరారు. అ యితే దీనిపై గణేష్ విగ్రహాల తయారీదారుల (కళాకారులు) సంక్షేమ >>2


ఇంటర్ అడ్మిషన్ల గడువు మళ్లీ పొడిగింపు 2


## రాష్ట్రానికి మరో నాలుగు మెడికల్ కాలేజీలు

### పచ్చ జెండా ఊపిన కేంద్రం
### ఈ యేడాది 8 కాలేజీలను సాధించిన సర్కార్
### అందుబాటులోకి 400 ఎంబిబిఎస్ సీట్లు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్10:** యాదాద్రి,మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ దరఖాస్తు చేసిన 4కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. ఇదే విషయాన్ని తెలుపుతూ రాష్ట్రప్రభుత్వానికి కేంద్రఆరోగ్య శాఖమంగళవారం సాయంత్ర లేఖ రాసింది. ఒక్కో కాలేజీలో 50 ఎంబిబిఎస్ సీట్ల చొప్పున మొత్తం 200 సీట్లు ఈ కాలేజీల్లో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ములుగు, నర్సంపేట్, గద్వాల్,నారాయణపేట్ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతి ఇచ్చింది. మొత్తం 8 కాలేజీల్లో కలిపి 400 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో ప్రభుత్వ కాలేజీల్లోనూ మొత్తం సీట్ల సంఖ్య 4090కి పెరిగింది. ఈ ఏడాది మొత్తం 8 కాలేజీలకు ప్రభుత్వం దరఖాస్తు చేసింది. జూన్‌లో ఈ కాలేజీల పరిశీలనకు వచ్చిన ఎన్ఎంసీ అధికారులు, ఇక్కడ కాలేజీల ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాలు లేవని ఆసంతృప్తి వ్యక్తం చేశారు. టీచింగ్ స్టాఫ్,సౌకర్యాలు లేకుండా అనుమతులు ఇవ్వలేమన్నారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకురావడంతో,అవసరమైన నిధులను కొత్త సర్కార్ కేటాయించింది. ఎన్ఎంసీ లేవనెత్తిన లోపాలను సవరించి ఫస్ట్ అప్పీల్‌కు వెళ్లింది. ఈ అప్పీల్ తర్వాత ములుగు,నర్సంపేట్,గద్వాల్, నారాయణపేట్‌కాలేజీలకు పర్మిషన్ ఇచ్చిన ఎన్ఎంసీ,మిగిలిన 4 కాలేజీలకు పర్మిషన్ ఇవ్వలేదు. ఆ కాలేజీల అనుమతులపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ రెగ్యులర్‌గా మానిటర్ చేసి... యాదాద్రి,మెదక్,మహేశ్వరం,కుత్బుల్లాపూర్ కాలేజీలకు స్టాఫ్‌ను నియమించారు. ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్‌ఫర్లలో తొలుత ఆ 4 కాలేజీల్లో ఖాళీలను నింపిన తర్వాతే... మిగిలిన కాలేజీల్లోకి స్టాఫ్‌ను బదిలీ చేశారు. ప్రొఫెసర్ల కొరతను అధిగమించేందుకు ఎలిజిబిలిటీ ఉన్నవారికి ప్రమోషన్లు ఇప్పించారు. కాలేజీ,హాస్పిటల్‌లో ఉండాల్సిన లాబోరేటరీ, డయాగ్నస్టిక్,ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేసేందుకు నిధులు కేటాయించారు. ఇలా ఎన్ఎంసీ లేవనెత్తిన అన్ని లోపాలను సవరించి కేంద్ర ఆరోగ్యశాఖకు సెకండ్ అప్పీల్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి,మంత్రి రాజనర్సింహ ఆదేశాలతో ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ,మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి,ఇతర ఆఫీసర్లు,డాక్టర్ల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఆరోగ్యశాఖ,ఎన్ఎంసీ అధికారులను కలిశారు. కాలేజీల ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ఇంకేమైనా అవసరం ఉంటే అవి కూడా సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా వివరించారు. ఈ నేపథ్యంలోనే మొత్తం అన్ని కాలేజీలకు అనుమతులతు >>2


సోలార్ గ్రామం కొండారెడ్డిపల్లి 7

పూర్తిస్థాయి సౌరశక్తి గ్రామంగా చేసే ప్రక్రియ ఆరంభం




## నేడు రేపు ఖమ్మం జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తుఫాన్ భీభత్సం వల్ల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు వరదలపై జరిగిన నష్టం అంచనా వేసేందుకు కేంద్రం బృందం నేడు జిల్లాకు రానుంది. జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించనుంది. బుధ, గురువారాల్లో వరద పీడత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ బృందం కేంద్ర ప్రభుత్వానికి పంపే నివేదికపైనే వరద బాధితుల కష్టాలు కన్నీళ్లు, కడగండ్లు కొంతమేరకు అయినా నేరవేరే అవకాశం ఉంది. ఇప్పటికే వరద నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పర్యటించి జిల్లాలో వరద నష్టం రూ. 339.46కోట్లుగా తేల్చింది. అలాగే 15200 ఇండ్లు కోల్పోయినట్లు నిర్ధారించింది. గత 11రోజులుగా ఎడతేరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పూర్తి స్థాయిలో నష్టం అంచనాను తయారుచేయలేకపోయారు. ఈ నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది.

ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గ గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తదితరులు కేంద్ర బృందం త్వరలో రానున్నదని జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి సమర్పిస్తుందని ఈ వరద నష్టం వివరణ కొరకు జిల్లా కేంద్ర బృందంలో వ్యవసాయ శాఖ మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు, వివిధ శాఖలకు సంబంధించిన సైంటిస్టులు, శాస్త్రవేత్తలు జిల్లాకు వస్తున్నారు. ప్రధానంగా మొదట జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాలల్లో పర్యటించి అటు తర్వాత మున్నేరు బాధితులను కలుసుకొనే అవకాశం ఉంది.

## భద్రాద్రిలో తప్పిన జలప్రళయం


### ఇంకా జలదిగ్బంధంలో జాతీయ రహదారులు
### రాకపోకలపై పోలీసులు నిషేధాజ్ఞలు



మంగళవారం భద్రాచలం వద్ద ఉగ్రగోదావరి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శరవేగంగా పెరిగింది. హమ్మయ్య గోదావరి జలప్రళయం దాదాపు తప్పినట్లే ఇక ఇప్పట్లో గోదావరి వరదల భయం లేదని అనుకున్న పరివాహక ప్రాంత ప్రజలకు షాక్ ఇస్తూ సోమవారం సాయంత్రం నుంచి గోదావరి వేగంగా పెరుగుతూ వస్తుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 40 గేట్లను తెరవగా, లక్ష్మీబ్యారేజీ ప్రాజెక్టు వద్ద 85 గేట్లను, సరస్వతి బ్యారేజీకు వద్ద 66 గేట్లును తాలిపేరు ప్రాజెక్టు గేట్లను పూర్తి స్థాయిలో ఎత్తి వరద నీటిని గోదావరి దిగువ ప్రాంతానికి విడుదల చేయడంతో భద్రాచలం వద్ద గోదావరి ఒక్కసారిగా పెరిగి భయభ్రాంతులకు గురి చేసింది. సోమవారం ఉదయం 25.30 అడుగుల మేర నిలకడగా ప్రవహిస్తూ వచ్చిన గోదావరి క్రమక్రమంగా పెరుగుతూ సాయంత్రం 6 గంటలకు 29.60 అడుగులకు చేరుకుంది. రాత్రి 9 గంటల సమయం నుంచి గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతూ వచ్చింది. అర్ధరాత్రి 12 గంటలకు 33.70 >>2

## నీటికి చేటు తెస్తున్న ఇసుక మేటలు



### గోదావరిలో ఇసుక మేటలు పెరిగి కాళేశ్వరం ఎత్తిపోతలకు గండి
### యేడాదిలో 73 టన్నుల మట్టి నదిలోకి
### బఫర్‌జోన్, ఎఫ్‌టిఎల్‌లోనూ ఆగని సాగు
### 80 టిఎంసిలకు తగ్గిన శ్రీరామ్‌సాగర్ సామర్థ్యం
### అదే తరహాలో ఎల్ఎండి, ఎల్లంపల్లి
### రివర్స్ స్లూస్ లేక లక్ష్మీ, సరస్వతి, పార్వతి బ్యారేజీల్లోనూ ఇసుక మేటలు
### గేట్లు దించలేని దుస్థితిలో ప్రాజెక్టులు

**హైదరాబాద్,సెప్టెంబర్10,ప్రభాతవార్త:** గోదావరి నదిలో వేగవంతమైన అవక్షేపణ (సెడిమెంటేషన్) కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై నిర్వహణపై ప్రతికూలంగా మారింది. ప్రకృతి సహజంగా జరిగే అవక్షేపణకు తోడు మానవ తప్పిదాలతో కూడా నష్టాలుజరుగుతున్నాయి. గోదావరి నదిపై నిర్మించిన జలాశయాల ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ హద్దుల కింద సేకరించిన భూమిలో వ్యవసాయం, వ్యవసాయేతర వ్యాపకాలు చేపట్టడంతో భారీగా నేలకోతకు గురై గోదావరిలో మట్టి చేరుతోన్నది.. ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్లలో భూములు కోల్పోయిన యజమానులు పరిహారం తీసుకొని మళ్ళీ అక్కడ వ్యవసాయం, వ్యవసాయేతర వ్యాపకాలు చేస్తున్నారు. ఎస్సారెస్పీ, ఎల్ఎండి, ఇతర ప్రాజెక్టు ఫుల్ రిజర్వాయర్ లెవల్‌లో, బఫర్ జోన్‌లు ఇరిగేషన్‌శాఖ సంరక్షణ చర్యలు చేపట్టడంలేదు. అక్కడ నేల కోత గురికాకుండా చెట్లు పెంచాల్సిన అవసరం ఉన్నా వాటిపై దృష్టిసారించలేదు. మరోవై కరెంటు కనెక్షన్లు కూడా ఇచ్చి అక్కడ సాగుచేయడానికి ప్రోత్సహించడంతో కోతగణనీయంగా పెరిగి మట్టి ఇసుక గోదావరి నదిలోకి కొట్టుకొచ్చి పేరుకుపోతున్నాయి,.ప్రాజెక్టు శిఖంలో అక్రమంగా సాగు కారణంగా ఒక సంవత్సరకాలంలో పది హెక్టార్లలో 73టన్నుల మట్టి కూడా కోతకుగురై గోదావరిలో కలుస్తున్నదని పర్యావరణనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫలితంగా 120టిఎంసిల గరిష్ఠ నీటినిల్వ సామర్థ్యం ఉన్న శ్రీరాంసాగర్ పూడికతో క్రమంగా తగ్గి 80టిఎంసి గరిష్ఠ నీటి సామర్థ్యంకు కుచించుకు >>2



జమ్మూలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్

# పట్టణాభివృద్ధి భేష్

>> స్థితిగతులు, అన్ని అంశాలను కమిషన్‌కు ప్రభుత్వం వివరించిందని చెప్పారు. రుణాలు, రుణభారం గురించి రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రజాభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలు బాగున్నాయని కమిషన్ చైర్మన్ అర్వింద్ ప్రశంసించారు. ఎక్కడైనా పట్టణాభివృద్ధిని సాధారణంగా నిర్లక్ష్యం చేస్తారని కానీ, తెలంగాణ మాత్రం పట్టణాభివృద్ధికి మంచి ప్రాధాన్యం ఇస్తోందని కితాబిచ్చారు. సెస్, సర్‌చార్జీల్లోనూ వాటా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రం కోరిందని అరవింద్ తెలిపారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు నష్టం జరుగుతోందని, ప్రోత్సాహకం ఇవ్వాలని తెలంగాణ, కర్ణాటక కోరాయని, వాటిని పరిశీలిస్తామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సూచనల మేరకు కేంద్రం డివిజబుల్ పూల్‌లో 41శాతం నిధులు సిఫారసు చేసిందని, ఆ మొత్తాన్ని రాష్ట్రాలకు ఇస్తున్నారని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం సిపారసుల్లో రాష్ట్రాలు, ఆయా రంగాలకు ప్రత్యేకంగా సిఫారసు చేసిన గ్రాంట్లు మాత్రమే రాలేదని, ఇది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని చైర్మన్ అని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత తగిన సిఫారసులు చేస్తామని అరవింద్ తెలిపారు. చాలా పారదర్శకంగా చర్చలు జరిగాయని, రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని రాష్ట్రం వివరించిందన్నారు. తెలంగాణలో ఉన్న భవిష్యత్ ప్రణాళికలు ఫైనాన్స్ కమిషన్‌ను ఆకర్శించిందని, అర్బన్ డెవలప్‌మెంట్‌పై తెలంగాణ ఫోకస్ చేయడం అభినందనీయమన్నారు. దీంతో పాటుగా గ్రామీణాభివృద్ధిపై కూడా ఫోకస్ చేశారని, రాష్ట్రంలో ఆర్థిక వృద్ధి, అప్పులపై ప్రజెంటేషన్ ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలు అభిప్రాయాలు, వినతులను తీసుకున్నామని ఆయన తెలిపారు. లోకల్‌బాడి అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి వినతులను తీసుకున్నామని తెలిపారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధులపై ప్రభుత్వం నుంచి వినతి ఇచ్చారని చెప్పారు. కమిషన్ ఇచ్చే సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని, నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర ఆలోచన విధానాన్ని మేము ప్రశ్నించలేమని ఆయన వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పన్నుల ఆదాయం, గ్రాంట్ల రూపంలో రావాల్సిన మొత్తంతో పాటు రాష్ట్ర ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇవ్వాల్సిన నిధుల అంశాన్ని రాష్ట్ర సర్కార్ మంగళవారం కేంద్ర ఆర్థిక సంఘానికి నివేదించింది. అరవింద్ పనగారియా నేతృత్వంలోని 16వ ఆర్థిక సంఘం, హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వంతో సమావేశమైంది. సిఎం రేంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎంమల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఉన్నతాధికారులు సమావేవంలో పాల్గొన్నారు. మీడియా సమావేశంలో చైర్మన్‌తో పాటు సభ్యులు అజయ్ నారాయణ్ జా, అన్నీ జార్జ్ మాథ్యూ, డాక్టర్ మనోజ్ పాండా, సౌమ్య కాంతి ఘోష్, సంఘం కార్యదర్శి రిత్విక్ పాండే పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్ల గడువు మళ్లీ పొడిగింపు

### 15 వరకు అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకి రెండో విడత అడ్మిషన్లకి మరోసారి గడువు పొడిగించారు. ఇప్పటికే రెండో విడతలో గడువును మూడుసార్లు పొడిగించగా.. ఇప్పుడు నాలుగోసారి పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 94 వేల మంది విద్యార్థులు చేరారు. ఇంటర్ మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 30తో ముగిసింది.

దాంతో రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను జులై 31 కొనసాగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకోగా.. అడ్మిషన్లకి ఎక్కువ విద్యార్థులు గడువు కోరుతున్నారని రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను ఆగస్టు 20 వరకు పొడిగించారు. ఆ తరువాత గడువును రెండోసారి ఆగస్టు 31 వరకు గడువును పెంచగా ఇప్పుడు మూడోసారి ఈ నెల 7 వరకు గడువును పెంచినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పూర్తయి.. జూన్ 1 నుంచే క్లాసులను కూడా ప్రారంభించాయి. కానీ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది.

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మే 8న ఇంటర్ బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్‌ను జారీ చేసింది.. అప్పటి నుంచి అడ్మిషనన్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది.

## భద్రాద్రిలో తప్పిన జలప్రళయం

>> అడుగుల ఉన్న గోదావరి, 1 గంటకు 34.90 అడుగులు, మంగళవారం ఉదయం 5 గంటలకు 40 అడుగులకు చేరుకుంది. 6 గంటలకు 41.60 అడుగులకు చేరుకోగా, 7 గంటలకు 42.40 అడుగులకు చేరు కుంది. అదేవిధంగా 8 గంటలకు 43 అడుగలను దాటి గోదావరి ప్రవహించగా భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఉదయం 9 గంటలకు 44.20 అడుగులు, 11 గంటలకు 45.50 అడుగులు, మధ్యాహ్నాం 1 గంటకు 46.41 అడుగులు, సాయంత్రం 5.15 గంటల సమయానికి 48 అడుగులకు చేరుకోవడంతో ఆర్డీవో రెండవ ప్రమాద హెచ్చరికను సైతం జారీ చేశారు. దీంతో అధికార యంత్రాంగం అంతా ఒక్కసారిగా ఉరుకులు పరుగులు తీస్తూ గోదావరి పరివాహక ప్రాంతానికి హుటాహుటిన చేరుకున్నారు. గోదావరి కరకట్ట వద్ద ఉన్న స్లూయిస్‌లను పటిష్ట పరచాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కంట్రోల్ రూం వద్ద సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తున్నారు. భద్రాచలంకు సమీపంలోని ఆంధ్ర ప్రాంతంలో గల ముర్మూరు, పోలిపాక రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో ఆంధ్ర పోలీసు యంత్రాంగం రాకపోకలను నిషేధించారు. అదేవిధంగా వాజేడు మండలం టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపైకి వరద నీరు చేరడంతో ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు రాకపోకలు స్థంభించాయి. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రమైన కుంట ఇంజారం బ్రిడ్జిపై కూడా గోదావరి వరద నీరు చేరింది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 10/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 607353
2nd Prize Rs.7000/- 95675
3rd Prize Rs.3500/-
02464 11103 21105 26900 45254
49173 82502 92821 96542 97387
4th Prize Rs.200/-
0437 3696 4694 5536 5663
5740 5753 8599 8696 9419
5th Prize Rs.100/-
0382 2061 3025 3400 3752
3827 4147 5281 8451 9881
6th Prize Rs.50/-
0093 2084 3183 5532 7139 9127
0109 2373 3224 5581 7156 9164
0292 2517 3341 5614 7196 9219
0326 2530 3498 5704 7277 9271
0499 2579 3661 5810 7334 9290
0642 2587 3774 5862 7538 9375
0656 2731 4123 5894 7750 9384
0796 2746 4144 6082 8008 9572
1004 2758 4526 6099 8032 9657
1200 2806 4531 6117 8065 9704
1308 2902 4594 6307 8390 9765
1371 3065 4641 6525 8486 9793
1453 3093 4784 6635 8632 9797
1649 3114 5084 6683 8764 9811
1796 3121 5097 6819 8909 9837
1897 3133 5249 6869 9032
1923 3181 5325 6987 9056

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 569210
2nd Prize Rs.7000/- 92651
3rd Prize Rs.3500/-
18074 22523 30251 35228 43239
47122 64104 72555 81527 97486
4th Prize Rs.200/-
0608 1403 3079 3198 3600
4431 5374 6839 7577 9052
5th Prize Rs.100/-
0014 1516 1646 4852 5070
6158 6316 7896 9031 9321
6th Prize Rs.50/-
0001 2049 3328 5653 7089 8279
0034 2099 3380 5660 7136 8287
0114 2171 3420 5704 7172 8486
0174 2187 3612 5807 7535 8574
0534 2208 3685 6184 7554 8764
0629 2370 3838 6371 7762 8884
0693 2590 3889 6439 7763 8887
0918 2660 3990 6592 7778 9053
0993 2671 4089 6638 7820 9239
1114 2687 4247 6645 7826 9403
1337 2728 4586 6738 7835 9424
1405 2754 4631 6754 7875 9755
1698 2804 5006 6784 7957 9814
1887 2924 5112 6791 8038 9954
1983 3022 5133 6803 8104 9988
2014 3111 5336 6931 8116
2039 3179 5571 7013 8271

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 693873
2nd Prize Rs.7000/- 09507
3rd Prize Rs.3500/-
21519 29446 33154 54934 67809
75559 78423 91425 99321 99780
4th Prize Rs.200/-
2010 2190 3194 3317 4739
6461 7446 8767 9143 9168
5th Prize Rs.100/-
0310 1635 3188 5052 5751
6972 7058 7125 9229 9795
6th Prize Rs.50/-
0476 1770 3128 5235 7330 8743
0501 1837 3314 5309 7378 8819
0802 1989 3340 5323 7428 8834
0953 2089 3719 5331 7467 9093
0957 2107 3741 5410 7584 9182
1060 2155 3902 5453 7669 9290
1156 2223 3994 5915 7952 9478
1179 2250 4082 6047 7954 9519
1187 2328 4084 6101 7989 9574
1342 2339 4230 6186 8168 9744
1388 2543 4529 6189 8199 9816
1432 2684 4564 6259 8219 9871
1485 2766 4655 6283 8276 9926
1489 2964 4692 6388 8497 9966
1528 2986 4765 6442 8499 9983
1695 3010 4782 7097 8542
1745 3058 5067 7290 8623

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 778843
2nd Prize Rs.7000/- 74059
3rd Prize Rs.3500/-
02715 17509 48540 49317 60936
60956 69702 72495 86475 91666
4th Prize Rs.200/-
1472 2352 2431 2529 3600
4608 5822 6113 6161 9913
5th Prize Rs.100/-
0658 1740 2169 2287 3864
5279 5298 8738 9295 9446
6th Prize Rs.50/-
0063 1169 2788 4377 6220 8318
0071 1190 2847 4561 6287 8362
0209 1196 2880 4602 6655 8370
0217 1252 3143 4663 6690 8381
0323 1452 3145 5006 6931 8396
0435 1569 3170 5024 7043 8627
0638 1793 3324 5104 7145 9298
0693 1895 3467 5129 7152 9328
0789 1930 3544 5259 7153 9365
0862 1986 3560 5314 7159 9403
0889 2219 3726 5500 7185 9498
0921 2339 3804 5504 7294 9543
0926 2372 3977 5661 7568 9562
0971 2386 4050 5697 7688 9674
1003 2459 4124 5923 7815 9912
1108 2631 4180 6156 7978
1126 2706 4189 6206 8082

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 128196
2nd Prize Rs.7000/- 17592
3rd Prize Rs.3500/-
01375 05244 12588 13450 13503
33643 34068 47794 92509 97172
4th Prize Rs.200/-
1359 1970 2044 2572 2978
4850 5404 5446 9395 9733
5th Prize Rs.100/-
0397 2096 3070 3512 4275
4672 5580 5656 8022 8687
6th Prize Rs.50/-
0000 1779 3910 5304 6436 8724
0007 1907 3973 5330 6624 8747
0062 2005 4118 5388 6626 8755
0083 2088 4173 5477 6916 8814
0086 2176 4243 5512 7093 9038
0156 2243 4305 5549 7237 9087
0183 2252 4350 5672 7248 9211
0572 2364 4409 5718 7390 9299
0746 2855 4548 5808 7434 9304
0764 2909 4834 5811 7734 9442
0835 3067 4853 5815 7849 9452
1049 3261 5115 5886 7858 9564
1172 3546 5136 5933 7935 9726
1254 3617 5143 5993 7956 9913
1272 3642 5164 5994 8161 9921
1399 3654 5232 6105 8173
1728 3657 5302 6248 8711

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 861728
2nd Prize Rs.7000/- 47728
3rd Prize Rs.3500/-
15610 24218 32280 44097 44328
45399 72773 79008 81850 99817
4th Prize Rs.200/-
0490 1118 1888 6017 7026
7481 7922 8117 9030 9746
5th Prize Rs.100/-
0912 1074 3618 4071 4670
4897 5269 6586 8925 9383
6th Prize Rs.50/-
0003 1468 2755 4712 7564 9206
0008 1504 2976 4785 7674 9274
0327 1527 3176 5017 7719 9345
0372 1532 3235 5054 7789 9471
0429 1542 3699 5107 7798 9531
0489 1767 3712 5136 7866 9630
0549 1842 3825 5153 8113 9631
0597 1887 3880 5295 8118 9645
0682 1893 3911 5550 8314 9720
0704 2034 4091 5593 8458 9740
0852 2097 4250 5608 8679 9781
0875 2451 4345 5779 8690 9807
0892 2486 4350 6002 8757 9825
0919 2506 4365 6438 8867 9904
1218 2572 4452 6653 8934 9942
1388 2584 4589 7113 9074
1452 2685 4615 7293 9188

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 518921
2nd Prize Rs.7000/- 41457
3rd Prize Rs.3500/-
01351 17375 26904 32899 42713
56851 67991 80560 96509 96932
4th Prize Rs.200/-
0590 0652 0923 3105 4053
4131 4298 6331 6527 8128
5th Prize Rs.100/-
0116 0525 1291 1577 1791
2864 3493 3667 7797 8460
6th Prize Rs.50/-
0136 1606 3496 5793 7263 8479
0359 1620 3589 5909 7329 8509
0401 1767 3725 6084 7394 8526
0439 1783 3811 6216 7577 8612
0678 1808 3818 6238 7688 8641
0741 1886 3828 6507 7715 8829
0760 1954 4025 6689 7814 8984
0786 2076 4047 6705 7842 9125
0827 2220 4146 6783 7910 9197
0948 2366 4519 6911 7926 9411
0972 2471 4696 7153 8121 9420
1091 2675 4735 7169 8138 9602
1111 2769 4824 7179 8158 9765
1134 2884 4888 7180 8198 9772
1368 3059 5123 7222 8223 9840
1419 3193 5436 7225 8247
1485 3204 5747 7257 8284

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 826299
2nd Prize Rs.7000/- 96513
3rd Prize Rs.3500/-
28101 43687 45390 47747 50236
52469 96266 96709 98186 99398
4th Prize Rs.200/-
0498 2685 3219 3635 3780
4206 5093 6638 8365 9362
5th Prize Rs.100/-
0576 1027 3617 3648 4033
4284 5876 6408 8111 9773
6th Prize Rs.50/-
0054 1822 3339 4685 5920 7916
0072 1843 3365 4902 6202 8026
0234 1945 3389 5035 6407 8231
0438 2095 3453 5126 6508 8406
0840 2110 3497 5150 6532 8832
0892 2176 3600 5216 6748 8890
0964 2230 3649 5258 6751 9199
0997 2391 3660 5269 6899 9271
1070 2412 3717 5296 6925 9609
1161 2494 3794 5308 6926 9693
1316 2542 4283 5373 6976 9697
1324 2806 4349 5376 7198 9827
1431 2928 4353 5531 7369 9837
1457 2929 4384 5605 7425 9842
1485 2987 4417 5657 7477 9971
1507 3033 4557 5742 7545
1688 3113 4573 5896 7549

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 778252
2nd Prize Rs.7000/- 81999
3rd Prize Rs.3500/-
20901 22542 27675 36270 36464
42063 45891 51808 60727 83803
4th Prize Rs.200/-
0555 0891 2197 2384 3374
4931 5488 5507 5849 8816
5th Prize Rs.100/-
1316 2855 3620 4068 4149
5366 6930 7139 8547 9218
6th Prize Rs.50/-
0059 1966 3619 4772 6899 8504
0211 2024 3820 4778 6909 8573
0231 2142 3874 4932 7060 8827
0248 2144 3879 4955 7080 8877
0432 2192 4046 5128 7422 8933
0700 2247 4062 5150 7490 8939
0728 2441 4095 5197 7645 9116
0730 2452 4124 5314 7706 9158
0807 2605 4272 5865 7766 9172
0880 2937 4291 5883 7895 9236
0961 3094 4301 5949 7926 9305
1167 3106 4323 6066 7978 9472
1192 3125 4365 6090 7990 9587
1195 3163 4410 6462 8055 9602
1644 3395 4451 6642 8281 9627
1673 3471 4662 6788 8351
1889 3531 4731 6798 8410

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 742889
2nd Prize Rs.7000/- 97159
3rd Prize Rs.3500/-
18378 18762 29225 31235 42223
53748 64356 75209 75405 86516
4th Prize Rs.200/-
0189 1603 1979 2258 4285
6727 7177 9329 9385 9890
5th Prize Rs.100/-
1293 2722 5295 5497 6046
6846 7206 8544 8884 9197
6th Prize Rs.50/-
0058 1746 3366 4827 6384 8255
0233 1974 3409 4896 6414 8421
0247 2099 3462 5142 6430 8626
0328 2122 3546 5312 6591 8788
0365 2198 3600 5436 6854 8936
0417 2260 3626 5488 6929 9026
0493 2266 3634 5640 7014 9073
0496 2423 3654 5755 7100 9170
0532 2707 3930 5797 7236 9351
0612 2743 3936 5808 7302 9371
0805 2764 3978 5813 7468 9490
0858 2769 4035 5880 7545 9525
1081 2866 4125 5962 7832 9742
1269 2874 4222 6016 7886 9858
1467 2929 4333 6104 8084 9933
1497 3021 4368 6187 8103
1547 3279 4456 6270 8143

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 952616
2nd Prize Rs.7000/- 74626
3rd Prize Rs.3500/-
17443 28317 28908 39697 41527
52184 63110 74314 85190 96476
4th Prize Rs.200/-
0567 2353 4593 5107 6003
6488 7284 7286 9190 9296
5th Prize Rs.100/-
0924 4647 4710 5186 5243
6755 6908 7016 7226 8819
6th Prize Rs.50/-
0025 2216 3491 4516 6169 8585
0081 2258 3496 4575 6210 8719
0131 2275 3578 4605 7058 8777
0185 2327 3597 4656 7062 8783
0305 2484 3654 4742 7124 8876
0465 2487 3830 4981 7182 8923
0643 2639 3911 5059 7428 8955
0670 2642 3945 5193 7554 8965
0870 2654 3977 5268 7761 9110
0874 2668 4033 5385 7897 9350
1068 2670 4059 5450 8054 9417
1340 2694 4177 5668 8115 9491
1364 2766 4197 5790 8134 9807
1615 2929 4409 5869 8233 9845
1651 2972 4456 6031 8445 9856
1857 3112 4474 6091 8508
1897 3346 4488 6110 8572

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 269908
2nd Prize Rs.7000/- 26403
3rd Prize Rs.3500/-
07405 09433 14464 23166 23305
34394 60772 81141 83387 96500
4th Prize Rs.200/-
0655 1523 4234 4255 4263
4363 5596 6380 7083 9361
5th Prize Rs.100/-
1297 1588 1596 1933 2131
4034 5942 6401 6432 9416
6th Prize Rs.50/-
0104 1998 4613 6076 7679 8771
0270 2287 4632 6097 7706 8850
0342 2373 4635 6143 7797 9145
0507 2402 4643 6209 7895 9414
0540 2857 4660 6299 7927 9446
0553 3081 4741 6364 7958 9451
0607 3168 4766 6425 7969 9515
0620 3597 5126 6452 7990 9575
0673 3866 5237 6475 8081 9617
1093 3949 5294 6538 8230 9716
1187 3951 5559 6630 8243 9752
1532 4003 5663 6679 8246 9873
1538 4059 5702 6697 8255 9878
1666 4139 5785 6823 8260 9885
1767 4261 5838 6973 8368 9914
1819 4281 5954 7105 8536
1825 4292 6063 7530 8749


# నీటికి చేటు తెస్తున్న ఇసుక మేటలు

>> పోయింది. ఇసుక మట్టి కొట్టుకు వస్తున్న ఎల్ఎండి, శ్రీపాద ఎల్లపల్లి వంటి గోదావరిలోని ప్రతి ప్రాజెక్టు గరిష్ఠనీటి నిల్వసామర్థ్యం తగ్గిపోతున్నది. రివర్స్ స్లూస్ లేకపోవడంతో లక్ష్మీ, సరస్వతి, పార్వతి బ్యారేజిలలో ఇసుక మేటలు వేయడం తప్పనిసరి తద్దినంగా మారింది. భారతదేశంలోనే గోదావరి బేసిన్‌లో సెడిమెంటేషన్ అధికంగా ఉంటుంది. పొరుగున ఉన్న కృష్ణాబేసిన్‌లో కూడా అవక్షేపణ చాలా తక్కువ స్థాయిలో ఉంటుంది. జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాదికారసంస్థ (ఎన్‌డిఎస్‌ఏ) సూచనమేరకు బ్యారేజి వద్ద గేట్ల కింద మేట వేసిన ఇసుకను తొలగించి రెండు నెలలు గడవకముందే మళ్ళీ 3నుంచి 4 మీటర్ల మేరకు ఇసుక పేరుపోయింది. బ్యారేజిలో 4,5,6 బ్లాకలలోఇసుకమేట వేయడంతో అక్కడ ఉన్న 18 గేట్లు కిందికి దించాలన్నా ప్రస్తుతం ఇబ్బందిగానే ఉంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మూడు బ్యారేజిలలో ఐదు టిఎంసిలకు మించి నీటి నిల్వ చేసేలా డిజైన్ ఇటు డ్యామ్‌లుగా కాకుండా అటు బ్యారేజిలు కాకుండా నిర్మాణలు చేయడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. బ్యారేజి ఎలివేషన్ మీన్ సీలెవల్ 106 మీట్లర ఎత్తులో ఉండాలి కానీ ప్రస్తుతం కొన్ని చోట్ల 110 నుంచి 11 మీటర్లకు పెరిగింది. అన్నారంలోని బ్యారేజి గోదావరికి ఒకవైపు బ్యారేజి ఎలివేషన్ మీన్ సీ లెవల్‌కు 103 నుంచి 104ఎత్తులో ఉంటే మరోవైపు 111నుంచి 112 మీటర్ల వరకు ఉంటుంది., దీన్ని ఒక లెవల్‌కు తెచ్చి 106 మీటర్ల వరకు క్రస్ట్ నిర్మించి పైనగేట్లు అమర్చారు. అయితే వరద వచ్చినప్పుడు గోదావరి తన పూర్వస్థితికి చేరుతుండటంతోక్రస్ట్‌గేట్లపై ఐదు మీటర్ల వరకు ఇసుక చేరుకుంటున్నది. రాఫ్ట్ ఎంఎస్ఎల్‌కు 106 మీటర్లలో ఉంటున్నది. దీనిపైనా 3 నుంచి 4 మీటర్ల మేరకు ఇసుక మేటలు ఏర్పడ్డాయి లాంచింగ్ ఆప్రాన్ 104.5స్టిల్లింగ్ బేసిన్ 103.5 మీటర్ల ఎత్తులో ఉంది అక్కడ కూడా ఏడు నుంచి ఎనిమిది మీటర్ల ఎత్తులో ఇసుక నిక్షేపాలు కొట్టుకు వచ్చి చేరాయి. గతంలో లేని విధంగా బ్యారేజి దిగువ భాగంకు ఇసుక నిక్షేపాలు వచ్చినాయి వర్షాల వల్ల వస్తున్న వరదల కారణంగా మరింత అవక్షేపణ జరిగే అవకాశం ఉంది. ఎన్‌డిఎస్‌ఏ ఆదేశాలమేరకు ఇప్పుడు గేట్లు అన్నితెరిచి ఉంచారు. ఎన్‌డిఎస్‌ఏ గేట్లు దించాలని ఆదేశించినా ప్రస్తుతం ఉన్న రీతిలోఇసుక మేటలు వేస్తే వాటిని దించడం కూడా కష్టతరమే అని ఇంజనీర్ నిపుణులు అంటున్నారు. గోదావరిలో నాలుగైదు మీటర్ల ఎత్తులో ఇసుక మేటలు ఉంటే బ్యారేజి డిజైన్‌కు భిన్నంగా ప్రవాహాలు గతి తప్పే అవకాశం ఉంటుంది దీనితో బ్యారేజి మనుగడపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుందని నిపుణులు ఆందోలన వ్యక్తం చేస్తునానరు. గోదావరి ప్రవాహం తగ్గాక ఇసుకను తొలగించి గేట్లు మూసి నీటిని నిల్వ చేసే అవకాశం ఉంటుందని కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు అంటున్నారు. ఎన్‌డిఎస్‌ఏ సూచించిన విధంగా గేట్లు తెరిచి ఉంచామని వారు సూచించిన టెస్ట్‌లు చేయడానికి కొంత మేరకు ఇసుకను తొలగించామని ఇరిగేష్ అధికారులు అంటున్నారు. బ్యారేజి నీటి సీపేజికి గల కారణాలు తేలే వరకు నీటిని నిల్వ చేయవద్దనే ఎన్‌డిఎస్‌ఏ సూచనలు తూ,చ తప్పకుండా పాటిస్తున్నామని ఇరిగేషన్ అధికారులు అంటున్నారు.

## పన్నుల వాటా 50 శాతానికి పెంచాలి

>> రూ.6.85లక్షల కోట్లకు చేరుకుందని, ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్ బడ్జెట్ రుణాలు ఉన్నాయని, గుర్తుచేశారు. గత పదేళ్లలో ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని, అన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికి వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందని సిఎం రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘాన్ని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. రుణాన్ని రీస్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని వేడుకున్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాని పేర్కొన్నారు. ఈ డిమాండ్‌ను ఆర్థిక సంఘం నెరవేర్చితే, దేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని మోడీ ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామని సిఎం తెలిపారు. తెలంగాణను మేం ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దుతామని స్పష్టం చేశారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని, అందుకు దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నెరవేరుస్తామని వివరించారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామన్నారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లనుఅధిగమించేందుకు మీ సిఫార్సులు ఉపయోగ పడుతా యని మేం నమ్ముతున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం చైర్మన్, సభ్యులతో జరిగిన సమావేశానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి జితేందర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. మధ్యాహ్నాం వరకు ఆర్థిక సంఘంతో సిఎం సమావేశమయ్యారు.

# 83.42 కోట్ల మహాలక్ష్ములు

>> మహాలక్ష్మీ పథకం అద్భుతంగా ఉందని, ఇప్పటి వరకు 84.42 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, ఇందుకు సంబంధించి మహిళా ప్రయాణికులకు రూ.2,840.71 కోట్లు ఆదా అయ్యాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసిలో 7292 బస్సుల్లో మహాలక్ష్మీ పథకం వర్తిస్తోందని ఆయన వివరించారు. మహాలక్ష్మీ పథకం ప్రారంభమైన తర్వాత వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు వస్తున్న మహిళ సంఖ్య పెరుగుతోందని, అందుకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలను ముఖ్యమంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో చూపారు. అనంతరం వివిధ బ్యాంకులు, ఉద్యోగుల భవిష్యత్ నిధి ఖాతా నుంచి వాడుకున్న నిధులు, విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు తదితరాలకు కలిపి రూ.6,322 కోట్ల రుణాలు ఉన్నట్లు అధికారులు వివరించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు చెల్లిస్తున్న వడ్డీ రేటు ఎక్కువగా ఉందని, వడ్డీ రేట్లు తగ్గింపు అప్పుల రీస్ట్రక్చర్‌పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సంస్థపై క్రమంగా రుణభారం తగ్గించాలని ఆయన సూచించారు. మహాలక్ష్మీ పథకంతో అక్యుపెన్సీ రేటు పెరగడంతో పాటు ప్రభుత్వం చెల్లిస్తున్న రీయింబర్స్‌మెంట్‌తో సంస్థ లాభాల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసీం, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, టిజిఎస్ ఆర్టిసి ఎండీ సజ్జనార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మరో నాలుగు మెడికల్ కాలేజీలు

>> ఇవ్వాలతని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయించింది. లెటర్ ఆఫ్ పర్మిషన్ జారీ చేయాలని ఎన్‌ఎంసీని ఆదేశించింది. కాలేజీలకు అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి, సకాలంలో అవసరమైన నిధులు కేటాయించిన సిఎం రేవంత్‌రెడ్డికి రాజనర్సింహ్మా కృతజ్ఞతలు తెలిపారు.

## గణేశ నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

>> సంఘం తరపున వాదించిన న్యాయవాది కళాకారులకు వి గ్రహాల తయారీ ఉపాధిని ఇస్తుందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా వున్నట్లుండి వీటిని నిషేధిస్తే ఎలా అన్ని ప్రశ్నించారు. పిఓపి విగ్రహాల తయారీపై వున్న నిషేధాన్ని ఎత్తి వేయాలని ఆయన కో రారు. ఇదే విషయమై ఇరువర్గాల మధ్య జరిగిన విచారణను హైకోర్టు మంగళవారం నాడు ముగిస్తూ ఈ అంశమై మూడేళ్ల క్రితం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయా లని, కొత్తగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వబోమని పేర్కొంది. దీనిపై న్యాయవాది వేణు మాధవ్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఆయన కోరినట్లుగా గణేష్ నిమజ్జనం లో హైడ్రాను ప్రతివాదిగా చేయడం కుదరదని, చివరి నిమిషంలో ఇలాంటి పిటిషన్ వేయడం ఏమిటనీ హైకోర్టు ప్రశ్నించింది. దీనిపై ఇదివరకే తాము స్పష్టమైన ఆ దేశాలు ఇచ్చామని, మరోసారి దీనిపై విచారణ చేయడం సరైంది కాదని వెల్లడించింది.

**ఎన్టీఆర్ స్టేడియం సహా పలుచోట్ల బేబీ పాండ్ల ఏర్పాటు**

ఇదిలావుండగా ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనం విషయంలో హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గంలో భారీ విగ్రహాల నిమజ్జనం చే యకుండా ఇప్పటికే భారీ ఇనుప కంచెను బల్దియా అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్‌లోనూ బారికేడ్లను ఏర్పాటు చేస్తుండగా నెక్లెస్ రోడ్ మార్గంలో ప్రత్యేక పాండ్లను (కృత్రిమ నీటి కొలనులు) ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు ఎన్టీఆర్ స్టేడియం సహా నగరంలోని అన్ని బల్దియా జోన్లలో వందకు పైగా బేబీ పాండ్లను ఏ ర్పాటు చేయసాగారు. ఆయా ప్రాంతాలలో కృత్రిమంగా ఏర్పాటు చేసిన నీటి కొలనుల్లో పిఓపి విగ్రహాలను నిమజ్జనం చేయాలని అధికారులు ప్రజలను కోరుతున్నారు.



గణేశ నిమజ్జనం కోసం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పాండ్లు

## వారం - వర్జ్యం

తేది : 11-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
అష్టమి రా.11.47
జ్యేష్ఠ రా.9.21
వర్జ్యం : లేదు
దు.ఉ.11.48-12.37
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** వత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. స్వల్ప ధనలాభం.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోనివారికి అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంతానంనకు నూతన అవకాశాలు.

**సింహం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వాహనయోగం.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. వస్తు, వస్త్రా సేకరణ.

**తుల :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. పట్టింది బంగారంగా వుంటుంది.

**ధనుస్సు:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** ఉద్యోగాలలో ఉన్నత హోదాలు పొందుతారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

**కుంభం:** రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహనాలు, గృహాలు కొనుగోలుచేస్తారు.

**మీనం :** సన్నిహితులనుండి కీలక సమాచారం అందుకొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సీతారాం ఏచూరి ఆరోగ్యం విషమం

### ఎయిమ్స్ ఐసియులో చికిత్స

### అధికారికంగా ప్రకటించిన సిపిఎం కేంద్ర కమిటీ



**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాత వార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఐఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్యం విషమంగా ఉంది. గత నెల 19న శ్వాసకోస సంబంధిత అనారోగ్యంతో ఆయన ఎయిమ్స్‌లో చేరారు. అప్పటి నుంచి ఆయన చికిత్స తీసుకుంటూనే ఉన్నారని.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం విషమంగా ఉన్నట్టు పార్టీ కేంద్ర కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితిపై పార్టీ మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో గత నెల 19న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరి ఐసీయూలో చికిత్స పొందుతున్నట్టు పార్టీ ప్రకటనలో తెలిపింది. గత వారం చికిత్సకి ఏచూరి సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపిన పార్టీ ప్రస్తుతం ఆయన ఆరోగ్యం విషమంగా ఉన్నట్టు పేర్కొంది. ఐసీయూలో చికిత్స పొందుతున్న ఏచూరికి మల్టీ డిసిప్లినరీ వైద్యులబృందం చికిత్సను అందిస్తున్నట్టు ప్రకటనలో తెలిపింది. సీపీఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి త్వరగా కోలుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ కోరుకుంటున్నట్టు తెలిపారు.

## దూరానికే టోల్..

>> వరకు టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఆపై ప్రయాణిస్తే దూరానికి తగ్గట్లు టోల్ చెల్లించాల్సి ఉంటుంది. టోల్ ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు మార్పులు చేస్తోంది. ఒకప్పుడు మాన్యువల్‌గా చెల్లించే విధానం ఉండగా కొన్నేళ్ల క్రితం ఫాస్టాగ్‌ను తీసుకొచ్చారు. దీంతో కొన్ని సెకన్లపాటు వాహనం ఆపి తర్వాత ముందుకెళ్లాల్సి ఉంటుంది.

పైగా కిలోమీటర్లతో సంబంధం లేకుండా టోల్ చెల్లించాల్సిందే. కొత్త విధానంలో వాహనంలో ఉండే డివైజ్ ఎంత దూరం ప్రయాణించింది లెక్కగడుతుంది. దీంతో ప్రయాణించిన దూరానికే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. పైగా టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం లేదు. తొలుత ప్రధాన జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ఈ విధానాన్ని అమలు చేసి తర్వాత దేశవ్యాప్తంగా తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

## మరుగుదొడ్డే నివాసంగా వృద్ధురాలి జీవనం

### ఇల్లు కట్టిస్తానని సిఎం రేవంత్‌రెడ్డి భరోసా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 10:** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఇల్లు లేక మరుగుదొడ్డిలో నివాసం ఉంటున్న మల్లమ్మ అనే వృద్ధురాలి అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. 8 ఏళ్లుగా అక్కడే జీవనం సాగిస్తున్న మల్లమ్మ దీనస్థితి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లగా వెంటనే వృద్ధురాలికి అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి పరిస్థితి చూస్తుంటే బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లమ్మని పరామర్శించి ఆమె క్షేమం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇంటి మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. వికారా బాద్ జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి గ్రామంలో మల్లమ్మ అనే వృద్ధురాలు గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటుంది. కానీ ఆ వృద్ధురాలికి ఇల్లు లేక స్వచ్ఛ భారత్ పథకం ద్వారా వచ్చిన బాత్రూంనే నివాసంగా మలుచుకుంది. అందులోనే తన సమాన్లను పెట్టుకొని అక్కడే వంట వండుకుంటూ జీవనం సాగిస్తోంది. రోజూ కూలీ చేసుకుంటూ పూట గడుపుకుంటుంది. ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు బాత్రూంలో నీరుచేరి ఆ వృద్ధురాలిని ఇబ్బందులకు గురిచేసింది. ఇంట్లో ఉన్న సామాన్లు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. ఆ బాత్రూం కూడా శిథిలావస్థకు చేరడంతో భయపడుతూ జీవనం సాగిస్తోంది. ఆ వృద్ధురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారని వారి భర్తలు చనిపోయారని బాధితురాలు మల్లమ్మ తెలిపారు. వారికి ఇల్లులేక ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లారని వెల్లడించారు. కుమార్తెలు పండుగకు ఇంటికి రావడానికి ఇల్లు లేక ఇబ్బందిపడుతున్నారని మల్లమ్మ వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఇల్లు మంజూరు చేయాలని ప్రాధేయపడ్డారు.

## కేంద్ర ప్రభుత్వం సంక్షేమ నిధులను పెంచాలి

### కేంద్ర పథకాల్లో లోటుపాట్లను సవరించండి

### అట్టడుగువర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం

### ఆగ్రా సదస్సులో ప్రసంగించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** పెరిగిన ధరలకు అగుణంగా సంక్షేమ నిధులను పెంచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం వృద్దులు, వికలాంగులు, వితంతుల నెలవారి పెన్షన్ మొత్తాన్ని పెంచలేదన్నారు. వృద్దులు, వితంతువులకు రూ.200, వికలాంగులకు రూ.300లు ఇవ్వడం వల్ల ఆ పథకం లక్ష్యం నెరవేరడం లేదన్నారు. ఇక పేద వర్గాలకు సంబంధించి పథకాలలో కోతలు విధించడాన్ని మంత్రి తప్పుపట్టారు. యుపిలోని ఆగ్రాలో రెండు రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక న్యాయం, సాధికారత సదస్సులో మంగళవారం ప్రసంగించారు. పేదలు,అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. దీంతో పాటు కేంద్ర పథకాల నిధులను పెంచాల్సిన అవసరాన్ని సీతక్క ప్రధానంగా ప్రస్తావించారు. షెడ్యూల్ కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు, వయో వృద్దులు, డ్రగ్స్ బాధితులు, ట్రాన్స్ జెండర్లు, ఆదివాసీలు, సంచాల జాతులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, దివ్యాంగుల సంక్షేమంపై ఆగ్రా సదస్సులో ప్రధానంగా చర్చ జరగగా వాటికి మంత్రి వివరించారు. దివ్యాంగులకు ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఆదర్శ వివాహాలకు రూ.లక్ష నగదు ప్రోత్సాహకాలు, దివ్యాంగులకు స్వయం ఉపాధి కోసం రూ.50వేల నుంచి రూ.5లక్షల రూపాయల ఆర్థిక సహకారం, రూ.50కోట్ల బడ్జెట్‌తో దివ్యాంగులకు పరికరాలు, వాహనాల పంపిణీ, వృద్దులు వికలాంగుల కోసం ప్రత్యేక హాస్టళ్లు, ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేస్తున్నారమన్నారు. డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు తమన చేపట్టిన చర్యలను వివరించారు. వీటిపై 10లక్షల మంది యువతకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పలు సంక్షేమ పథకాలకు కేంద్రం నిధులు పెంచాలన్నారు. వృద్దులు, వితంతు వులు, సామాజిక భద్రత కల్పించేందుకు ఇచ్చే నెలవారి పెన్షన్ పదేళ్లుగా పెంచాలేదన్నారు. ములుగులో కంటేయిన్ ఆసుపత్రి మోడల్‌ను దేశ వ్యాప్తంగా అమలు చేస్తే బాగుంటుందని అన్నారు. కేవలం రూ.5లక్షల రూపాయలతో నిర్మించిన కంటేయినర్ ఆసుపత్రి ఆదివాసీలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాగా మంత్రి ప్రసంగాన్ని కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్‌తో పాటు పలు రాష్ట్రాల మంత్రులు అభినందించారు. కేవలం రాష్ట్రానికి పరిమితం కాకుండా దేశంలో అట్టడుగు వర్గాల ఆకాంక్షలు చెప్పడంతో పాటు కేంద్ర పథకాలను మెరుగుపరచడానికి చేపట్టాల్సిన చర్యలను మంత్రి సీతక్క సూచించడంతో పాటు పలు రాష్ట్రాల మంత్రులు సీతక్కను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన టిజిసెట్ పరీక్షలు

### 12 వరకు కొనసాగింపు

### టిజిసెట్ మెంబర్ సెక్రటరీ నరేశ్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** డిగ్రీ లెక్చరర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల అర్హత కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)-2024 పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలు రెండు సెషన్‌లలో నిర్వహించారు. టీజీ సెట్-2024 పరీక్షలు ఈ నెల 12 వరకు నిర్వహించనున్నారు. మంగళవారం జరిగిన పరీక్షల్లో ఉదయం సెషన్‌కి 75.5 శాతం మంది అభ్యర్థులుగా హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌కి 81.14 శాతం మంది హాజరైనట్లు టీజీ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం సెషన్ పరీక్షలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి లక్ష్మీనారాయణతోపాటు ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ పరీక్షలను పరిశీలించారు. మంగళవారం ఉదయం సెషన్‌లో 24 కేంద్రాల్లో 5975 మందికి.. మధ్యాహ్నం సెషన్‌లో 24 కేంద్రాల్లో 5775 మందికి ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, పెద్దపల్లఇ, సిద్దిపేట, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం పరీక్షను నిర్వహించనున్నారు. బుధవారం (సెప్టెంబర్ 11) ఉదయం సెషన్‌లో 24 సెంటర్లలో 5964 మందికి.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెషన్‌లో 20 కేంద్రాల్లో 4515 మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. ఇక ఈ నెల 12న నిర్వహించే పరీక్షలో ఉదయం సెషన్‌లో 22 కేంద్రాల్లో 5834 మందికి.. మధ్యాహ్నం సెషన్‌లో 23 కేంద్రాల్లో 5431 మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. మొత్తంగా మూడు రోజులపాటు టీజీ సెట్-2024కి 33,764 మంది పరీక్షలకి హాజరు కానున్నారు.


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (NIELIT)
NIELIT భవన్, ప్లాట్ నం.3, PSP పాకెట్, సెక్టార్-8, ద్వారకా, న్యూఢిల్లీ - 110077
रा.इ.सू.प्रौ.सं NIELIT

**బహిరంగ ప్రకటన**

భారత ప్రభుత్వం, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (MoE & IT) మంత్రిత్వ శాఖ పాలనా స్వాధీన అధీనంలోని ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల శాస్త్రీయ సంస్థ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (NIELIT) (పూర్వపు DOEACC సొసైటీ) దాని "O" లెవెల్ (IT) కోర్సు "A" లెవెల్ (IT) కోర్సులు, కంప్యూటర్ కాన్సెప్ట్‌పై కోర్స్ (CCC), బేసిక్ కంప్యూటర్ కోర్స్‌లు (BCC) పై కాపీ రైట్ కలిగి ఉన్నదని ఇందుమూలముగా ప్రజానీకానికి ప్రకటిస్తోంది.

పైన పేర్కొనబడిన కోర్స్‌లు నిర్వర్తించడం/నడిపించడానికి నాన్ ఎక్రిడిటెడ్ సంస్థలు అనుమతించబడవు. వారి ప్రదేశాలలో ఈ పై కోర్సులను నిర్వర్తించడం/నడపటం చేయాలంటే ఆ సంస్థ సంబంధిత కోర్సు కొరకు NIELIT యొక్క ఎక్రిడిటేషన్ తప్పనిసరిగా కలిగి ఉండవలెను.

NIELIT వెబ్‌సైట్‌పై గుర్తింపు పొందిన సంస్థల జాబితా అందుబాటులో ఉంది. మరియు ఎప్పటికప్పుడు సవరించబడుతోంది.

NIELIT యొక్క ఎక్రిడిటేషన్ లేకుండా ఈ కోర్సులను నడుపుతున్నట్టు బాధ్యులైన సంస్థలు ఉన్నట్లయితే, NIELIT యొక్క కాపీ రైట్ ఉల్లంఘన కారణంగా వారిపై కఠినమైన చట్టపరమైన చర్య తీసుకోబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

CBC 06102/12/0008/2425 రిజిస్ట్రార్


## తెలుగు చిత్ర పరిశ్రమలోనూ లైంగిక వేధింపులు

### పరిశ్రమ నుండి వైదొలగే పరిస్థితుల సృష్టి

### తెలంగాణ సర్కార్‌కు 2022లోనే అందిన కమిటీ నివేదిక

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** తెలుగు చలన చిత్ర పరిశ్రమ, టెలివిజన రంగంలోనూ మహిళలు లైంగిక వేధింపులకు గురి అవుతున్నారని తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు గతంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. అభద్రతాభావం, లింగవివక్ష కన్పిస్తోందని, నటీమణులు, గీత రచయితలు, జూనియర్ ఆర్టిస్టులు ఇలా అన్ని స్థాయిల్లోనూ పురుషాధిక్యత స్పష్టంగా కన్పిస్తోందని అందులో పేర్కొంది. సినీ పరిశ్రమలో మహిళల లైంగిక వేధింపులపై 2018 అక్టోబరులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అప్పటి ప్రభుత్వం 2019 ఏప్రిల్‌లో 25 మందితో కూడిన కమిటీని వేయగా, ఇందులో 12 మంది మహిళలు ఉప కమిటీగా ఏర్పడి విస్తృత అధ్యయనం అనంతరం ఓ నివేదికను రూపొందించింది. ఈ నివేదికను కమిటీ 2022 జూన్ 1న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినా తదుపరి అది వెల్లడి కాలేదు.

## 15న మహేశ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

### 16న సిఎం రేవంత్‌తో కలిసి ఢిల్లీ పయనం



**హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** నూతన పిసిసిగా నియమితులైన బి. మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదివారం (15న)గాంధీభవన్‌లో బాధ్యతలు స్వీకరించేందుకు సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తున్నది. పిసిసి అధ్యక్షుడుగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం అంటే 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్ళుతారు. పిసిసి పదవి కోల్పోయిన తరువాత రేవంత్‌రెడ్డికి, పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నతరువాత మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఇది తొలి పర్యటన కాబోతున్నది. ఈ పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క కూడా వెళ్ళనున్నారు. ఢిల్లీలో ఏఐసిసి పెద్దలతో మంత్రి వర్గ విస్తరణ,నామినెటెడ్ పోస్టుల భర్తీ, పిసిసి కార్యవర్గ కూర్పుపై అదిష్ఠానంతో వారు చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తున్నది.

**మహేశ్‌కుమార్‌ను దామోదర రాజనర్సింహ భేటీ**

నూతన టిపిసిసి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఎంపికైన సందర్భంగా హైదర్‌గూడాలోని ఎమ్మెల్సీ క్వార్టల్‌లో మంగళవారం కార్యకర్తలు,కాంగ్రెస్ నాయకులు ప్రముఖులు కలిసి అభినందించారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదరరాజనర్సింహ్, విప్ ఆదిశ్రీనివాస్‌లతో మహేశ్‌కుమార్ భేటి అయ్యారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మినిస్టర్ క్వార్టర్స్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## హైడ్రా అధికారులను అడ్డుకున్న ముగ్గురిపై కేసు

### సున్నంచెరువు ఆక్రమణల కూల్చివేతలో జరిగిన ఘటన

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** మాదాపూర్ గుట్టలబేగంపేట్‌లోని సున్నం చెరువు ఎఫ్‌టిఎల్,బఫర్‌జోన్‌లలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తుండగా అడ్డుకున్న ముగ్గురు వ్యక్తులపై మాదాపూర్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. హైడ్రా అధికారుల విధులకు ఆటంకం కలిగించడంతోపాటు ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. మాదాపూర్‌లోని గుట్టలబేగంపేట్ సర్వే నెంబర్లలో ఉన్న సున్నం చెరువు ఎఫ్‌టిఎల్,బఫర్‌జోన్‌లలో కొందరు పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారు. కాగా ఈనెల ఎనిమిదవతేదీ ఆదివారం హైడ్రా అధికారులు సదరు గుడిసెలతోపాటు అక్కడున్న గోదాములు, చిన్నచిన్న వ్యాపార సముదాయాలను తొలగించే యత్నం చేశారు. దీంతో వికారాబాద్‌కు చెందిన వెంకటేష్(35) వృత్తి డ్రైవర్, లక్ష్మి(28) వృత్తి దినసరి కూలీ, నరేశ్(28) వృత్తి డ్రైవర్ ముగ్గురు కలిసి తమ గుడిసెను తొలగించవద్దంటూ అధికారులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా అధికారులు వారిని పక్కకు తప్పించి జెసిబితో వారి గుడిసెలు తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఈముగ్గురు తమ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేశారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిపై నీళ్లు చల్లి అక్కడి నుంచి పోలీస స్టేషన్‌కు తరలించారు. ఇరిగేషన్ ఎఇఇ లక్ష్మినారాయణ ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు ముగ్గురు నిందితులపై బిఎన్ఎస్ సెక్షన్ 132 రెడ్‌విత్ 3(5) ప్రకారం కేసు నమోదు చేశారు.

## గోదావరి, కృష్ణకు పెరిగిన వరద

### ఎన్ఎస్‌పి 26 గేట్లు ఎత్తివేత

### భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** గోదావరి,కృష్ణానదులకు పై నుంచి నీటి వరద రావడంతో రెండు నదులు ఉరకలెత్తుతున్నాయి. నాగార్జునసాగర్ 26 గేట్లు మంగళవారం సాయంత్రం ఎత్తి స్పిల్‌వే ద్వారా నీటిని కిందికి వదులుతున్నారు. నాగార్జునసాగర్ నదికి 250629 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వుంటే అంతే మొత్తం బయటకు నీటిని విడిచిపెడుతున్నారు. గోదావరి ఉగ్రరూపంలో ప్రవహిస్తున్నది భద్రాచలం వద్ద మొదటి ప్రమాదహెచ్చరిక జారీచేశారు. ప్రస్తుతంఅక్కడ 46.7 అడుగుల ఎత్తులో నీరు ప్రవహిస్తున్నది 48అడుగుల ఎత్తుకు రాగానే రెండో ప్రమాదహెచ్చరిక జారీ చేస్తారు. భద్రాచలంలో ప్రస్తుతం 9,46,412 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. గోదావరికి వరద పెరిగే అవకాశం ఉండటంతో లోతట్టు ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు. ములుగు జిల్లా రామన్నగూడెం పుష్కర్ ఘాట్ వద్ద రెండో ప్రమాదహెచ్చరిక జారికి చేరువలో ఉంది. కృష్ణానది ఎగవ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఉగ్రరూపంలో వరద పారుతోన్నది.




వార్త


పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళం లేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

-మెకాలే

# అన్నదాతలు అతలాకుతలం

మానవుడు సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ఇతర రంగాల్లో మరెంత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితి నుంచి బయటపడలేకపోతున్నాడు. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల రూపంలో వస్తున్న ముప్పు నుంచి బయటపడలేక వరదల తాకిడికి దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కొన్నిసార్లు ప్రకృతి కరుణించడంతో పెనుముప్పులు తప్పిపోతున్నాయి. ప్రకృతి ఏ మాత్రం కన్నెర్ర చేసినా తట్టుకోలేక విలవిల్లాడుతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల విలువైన పంటలు, ఆస్తులతో పాటు అనేక మంది ప్రాణాలు నీటిలో కలిసిపోతున్నాయి. చివరకు బలహీనపడిన తర్వాత కూడా ఈ తుఫాన్‌లు సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న జోరు వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో ప్రజల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇటు తెలంగాణలోనూ మున్నేరు, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ బుడమేరు పొంగిపొర్లి జనజీవనం మీద పడడంతో ఇప్పటికీ వారు కోలుకోలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో యాభై మంది మరణించినట్లు అనధికార వార్తలు చెబుతున్నాయి. మరెందరో గల్లంతయ్యారు. అనేక ప్రాంతాల్లో చెరువులకు గండ్లు పడ్డాయి. రోడ్లు తటాకాలను తలపిస్తున్నాయి. ఈ అల్పపీడనాలు, కుంభవృష్టిల వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడినా ముఖ్యంగా కోలుకోలేని దెబ్బ తగిలేది వ్యవసాయరంగంపైనే. అయితే ఈ రంగంపై పడిన ప్రకృతి విలయ ప్రభావం పరోక్షంగా భారమంతా ప్రజలు మోయకతప్పదు. తెలుగు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో రైతాంగం అతలాకు తలం అవుతున్నది. ఇప్పటికే కోట్లాది రూపాయల విలువైన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి లాంటి పంటలు నీటిపాలు కావడంతో రైతుల పరిస్థితి వేదనా భరితంగా ఉన్నది. ఇప్పటికే అన్నదాతలు ఈ వర్షాలకే తట్టుకోలేక అల్లాడుతుంటే మరో రెండు, మూడు రోజులు వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడం వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మరొకపక్క ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో శ్రీరాంసాగర్, శ్రీశైలం నాగార్జున సాగర్ లాంటి భారీ ప్రాజెక్టులతోపాటు మొన్న నిర్మించిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు, చిన్న నీటివనరులన్నీ నిండుకుండను తలపిస్తున్నాయి. ఇప్పుడు మళ్లీ భారీ వర్షాలు, తుఫాన్‌లు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన ఇంజినీర్లలో కూడా వ్యక్తమవుతుంది. ఇలాగే కొనసాగితే భారీ నష్టం చవిచూడాల్సి వస్తుందని అంచనాలకు అందకపోవచ్చునని చెబుతున్నారు. తుఫాన్‌ల గూర్చి అధ్యయనం దాదాపు ఆరు, ఏడు దశాబ్దాల క్రితం ప్రారంభమైనా, రాకడా పోకడ గురించి కొంత సమాచా రం అందించగలుగుతున్నా నివారించే చర్యలు తీసుకునే సాంకేతిక పరిజ్ఞానం ఇంకా మన శాస్త్రవేత్తలు కనుగొన లేదు. ఫలితంగా తుఫాన్‌ల గూర్చి అంతో, ఇంతో ముందుగా హెచ్చరిస్తున్నారే తప్ప వాటి ప్రభావం ప్రజా జీవనంపై పడకుండా దిశను మార్చేశక్తి ఇంకా శాస్త్రవేత్తలకు అందుబాటులోకి రాలేదు. 1961 నుంచి కృత్రిమగ్రహాలు (శాటిలైట్స్) అందుబాటులోకి వచ్చిన తర్వాత వాతావర ణాన్ని అవగాహన చేసుకొని రాకపోకడల రహస్యాలను కొంతమేరకు కనుగొంటున్నారు. తుఫాన్‌లు ఎక్కువగా బంగాళాఖాతంలోనే ఆవిర్భవిస్తున్నట్లు వాతావరణ శాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అరేబియా సముద్రంలో ఒక తుఫాన్ వస్తే బంగాళాఖాతంలో సరాసరి నాలుగు తుఫాన్‌లు వస్తున్నాయి. ఈ తుఫాన్‌లు తీరం దాటేటప్పుడు వీస్తున్న గాలులు సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. ఎందుకోఏమోకానీ ఆంధ్రప్రదేశ్‌లోనే తీవ్ర పెనుతుఫాన్‌లు అత్యధికంగా తీరాన్ని దాటుతున్నాయి. ఈ తుఫాన్ కాలపరిమితి సాధారణంగా ఐదారు రోజులు మించి ఉండదు. కానీ గత అనుభవాలను పరిశీలిస్తే కొన్ని తుఫాన్‌లు శాస్త్రవేత్తల అంచనాలకు అందని విధంగా ముప్పైఒక రోజులకు మించిపోయింది. 1994లో వచ్చిన టైపూన్ ముప్పైఒక్క రోజులు ఉండగా, అంతకు ముందు 1971లో వచ్చిన హరికేన్ జింజర్ తుఫాన్ ఇరవైఎనిమిది రోజులు ఉంది. ఇంకాఈ తుఫాన్‌లు చేస్తున్న గాలులను పరిశీలిస్తే ఎంతటి బీభత్సం సృష్టిస్తాయో తెలుస్తుంది. కొన్నిసార్లు పెను తుఫాన్‌లుగా మారి ధనధాన్యాలతో తులతూగే పల్లె సీమలను మరభూములుగా మార్చుతు న్నాయి. 1977 నవంబర్ 19న సంభవించిన తుఫాన్ ధాన్యాగారమైన దివిసీమను దిక్కులేని శవాల సీమగా మార్చేసింది. ఆనాడు ఆ తుఫాన్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. వేలాది మంది ప్రాణాలు నీటిలో కలిసిపోయాయి. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి మరిచి పోలేకపోతున్నారు. రికార్డుస్థాయిలో గంటకు 220 కిలో మీటర్లకు పైగా గాలులు వీచాయి. ఆదిలో తుఫాన్‌లకు పేర్లు ఉండేవి కావు. గుర్తించేందుకు పేర్లు పెడుతున్నారు. ఈ తుఫాన్‌లకు సంబంధించి సమగ్ర వివరాలు సేకరించి సాంకేతిక పరిజ్ఞానం మనకు ఇంకా పూర్తిగా అందుబాటులోకి రాలేదని చెప్పొచ్చు. వ్యవసాయం లాభసాటిగా ఉంటే ఒక యేడాది తుఫాన్ ద్వారా నష్టం వచ్చినా అన్నదాతలు తట్టుకోగలరు. కానీ వ్యవసాయ రంగం రానురాను నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. అందుకే ఇప్పటికైనా కేంద్ర పాలకులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి గిట్టుబాటు ధర ఇప్పించి రైతులను ఈ సంక్షోభాల నుంచి గట్టెక్కించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

పగతీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒక రోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.



తిరుక్కురళ్

పేరు, ప్రఖ్యాతులు పెరుగుతున్న కొద్దీ తలదించుకునే నడవాలి కానీ తలకెక్కించుకోకూడదు.



హరివంశరాయ్ బచన్

# జాట్ ల్యాండ్‌లో విజేత ఎవరు?

**జాట్ సామాజిక వర్గం కాంగ్రెస్ వైపుకి మొగ్గుచూపే అవకాశాలే స్పష్టంగా కనబడుతున్నాయి. పది సంవత్సరాల తర్వాత ఎన్నికలు జరుగుతున్న మరొక రాష్ట్రం కాశ్మీర్‌లో కూడా ఎన్నికలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్‌లో ఎన్నికలు జరగడం బిజెపికి ఎంతవరకు కలిసి వస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల ప్రభావం రాబోయే జార్ఖండ్, మహారాష్ట్ర, బీహార్ అసెంబ్లీ ఎన్నికలపై కూడా పడుతుంది. కాబట్టి హర్యానా, కాశ్మీర్ శాసనసభ ఎన్నికలలో గెలుపు కోసం బిజెపి, ఇండియా కూటములు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి.**



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికలలో అనూహ్య ఫలితాలు వెలువడిన తర్వాత జరగబోతున్నహర్యానా, కాశ్మీర్ శాసనసభ ఎన్నికలు బిజెపికి, ఇండియా కూటమికి ప్రతిష్టాత్మకంగా మారినాయి. ఈ రెండు రాష్ట్రాలలో గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపిని నిరాశపరిస్తే ఇండియా కూటమి బలమైన ప్రతిపక్షంగా ఎదగడానికి దోహదం చేశాయనే చెప్పాలి. మారిన రాజకీయ పరిస్థితులలో జరుగుతున్న హర్యానా, కాశ్మీర్ శాసనసభ ఎన్నికలలో గెలుపుద్వారా బిజెపిపై పైచేయి సాధించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంటే, లోక్‌సభ ఎన్నికలలో ఎదురైనా నిరాశాజనక ఫలితాల నుండి బయటపడి పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న హర్యానాని నిలబెట్టుకోవడంతోపాటు పది సంవత్సరాల తరువాత, 370 ఆర్టికల్ రద్దు చేసిన తర్వాత జరుగుతున్న కాశ్మీర్ ఎన్నికలలో జయకేతనం ఎగరవేసి తన సత్తా చాటాలని బిజెపి భావిస్తుంది. చిన్న రాష్ట్రమైనా ఉత్తరాది రాజకీయాలలో బలమైన రాజకీయ వారసత్వం గల హర్యానాలో గెలుపు కోసం అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అనే స్థాయిలో తలపడుతున్నాయి. గత నాలుగు శాసనసభ ఎన్నికలలో రెండు పర్యాయాలు గెలిచినకాంగ్రెస్ పార్టీ మరొక రెండు పర్యాయలు గెలిచిన బిజెపి పార్టీలు ఈ శాసనసభ ఎన్నికలలో గెలిచి పైచేయి సాధించాలనిసర్వశక్తులు వడ్డబోతున్నాయి. 90అసెంబ్లీ స్థానాలు కలహర్యానా అసెంబ్లీకి లోక్‌సభ స్థానాలలో గెలిచి సమ ఉజ్జీలుగా నిలబడిన నేపథ్యంలో శాసనసభ ఎన్నికలలో గెలుపు ఎవరిని వరిస్తుందో అనే అంశంపై రాజకీయవర్గాలలో ఆసక్తి నెలకొన్నది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, ఆప్ కూటమి 47.6 శాతం ఓట్లను సాధించి 46 శాసనసభ స్థానాలలో ఆధిక్యతను సాధిస్తే బిజెపి మాత్రం 46.1 శాతం ఓట్లతో 44 శాసనసభ స్థానాలలో మాత్రమే ఆధిక్యత సాధించింది. కానీ గత శాసనసభ ఎన్నికల నుండి లోక్‌సభ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌పార్టీ తన ఓట్ల శాతాన్ని 18.7శాతం పెంచుకుంటే బిజెపి మాత్రం 11.9 శాతం ఓట్లను కోల్పోవడంతో హర్యానా శాసనసభ ఎన్నికలలో రెండుపార్టీల మధ్య బలమైన పోటీనెలకొన్నది. 2014శాసనసభ ఎన్నికలలో 33.2 శాతం ఓట్లతో 47శాసనసభ స్థానాలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి 2019 శాసనసభ ఎన్నికల నాటికి తన ఓట్ల శాతాన్ని 36.4 శాతానికి పెంచుకున్నా 540 శాసనసభ స్థానాలలో మాత్రమే విజయం సాధించి ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన 46శాసనసభ స్థానాలను సాధించలేకపోవడం వలన పది శాసనసభ స్థానాలు గెలిచిన దుష్యంత్ చౌతాలా సారథ్యంలోని జన నాయక్ జనతా పార్టీతో పొత్తు పెట్టుకుని సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గతదశాబ్ద కాలంగా హర్యానాలో బిజెపికి ఓట్ల శాతం పెరుగుతున్నా శాసనసభ స్థానాలనూ, లోక్‌సభ స్థానాలనూ సాధించడంలో బిజెపి బలహీన పడిందనే చెప్పాలి. మరొకవైపు కాంగ్రెస్ పార్టీ భూపేందర్‌సింగ్ హుడా నేతృత్వంలో 2005,2009 లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారం చేపట్టినా 2014,2019 శాసనసభ ఎన్నికలలో ఓటమి చెందిందికానీ 2019 శాసనసభ ఎన్నికలలోనూ 2024 లోక్‌సభ ఎన్నికలలోనూ తన ఓటు బ్యాంకుని పెంచుకోవటమే కాదు శాసనసభలోనూ లోక్‌సభలోనూ కాంగ్రెస్‌పార్టీ తన ప్రాతినిధ్యాన్ని పెంచుకొని బిజెపికి బలమైన ప్రత్యర్థిగా హర్యానాలో నిలబడిందనే చెప్పాలి. హర్యానా రాజకీయాలలో బిజెపి కాంగ్రెస్ పార్టీలే కాదు మాజీ ఉప ప్రధాని జనతా దళ్ నాయకుడు చౌదరి దేవిలాల్ పరివారానికి చెందిన ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ,జన నాయక్ జనతాపార్టీలు కూడా ప్రభావాన్నిచూపించేవే. 2019 శాసనసభ ఎన్నికలలో ఏపార్టీకి మెజార్టీ రాని నేపథ్యంలో 10శాసనసభ స్థానాలు గెలిచిన జెజెపి సహకారంతోటే బిజెపి హర్యానాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.



మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాష్ చౌతాల నేతృత్వంలోని ఐఎన్ఎల్డీ అవినీతి ఆరోపణలతో,చీలికలతో తన ప్రభావాన్ని కోల్పోయింది అనే చెప్పాలి. జాట్‌ల బలమైన మద్దతు ఉన్న ఐఎన్ఎల్‌డి జేజేపీలు గత లోక్‌సభ ఎన్నికలలో జాట్‌ల మద్దతు కోల్పోవడం వలన ఒక్క లోక్‌సభ స్థానంలో కూడా విజయం సాధించలేకపోయింది. అయితే ఐఎన్ఎల్‌డి, బిఎస్‌పితో పొత్తుపెట్టుకుని జేజేపి అజాద్ సమాజ్‌పార్టీ (కాన్షిరాం)తో పొత్తు పెట్టుకుని హర్యానా శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్నాయి. కాబట్టి ఈ పార్టీలు చీల్చేఓట్లు కాంగ్రెస్, బిజెపి విజయ అవకాశాలపై ప్రభావం చూపిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. హర్యానాలో అధికార బిజెపి బలంగా కనిపిస్తున్నా రైతు ఉద్యమాలు, అగ్నివీర్, జాతీయ రెజ్లింగ్ అసోసియేషన్ మాజీఅధ్యక్షులు బ్రిజ్‌భూషణ్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా రెజ్లర్ల ఆందోళన(ఒలంపిక్ పతకం విజేతలు వినేష్ ఫొగట్ బజరంగ్ పునీయాలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు)తోపాటు 26 శాతం ఉన్న బలమైన జాట్ సామాజిక వర్గం బిజెపికి దూరం కావడంతో బిజెపి విజయ అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపట్టే అవకాశం లేకపోలేదు. నష్టనివారణ చర్యలలో భాగంగా బిజెపి 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన మనోహర్ లాల్ కట్టర్‌నీ తప్పించి అతని స్థానంలో 35శాతం ఉన్న ఓబిసి సామాజిక వర్గానికి చెందిన నాయబ్ సింగ్ షైనీని లోక్‌సభ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రిగా అవకాశంకల్పించినా లోక్‌సభఎన్నికలలో బిజెపి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండటంతో ప్రభుత్వ ప్రజావ్యతిరేకత కూడా బిజెపిపై స్పష్టంగాకనిపిస్తుంది. మధ్యప్రదేశ్‌లో విజయం సాధించడానికి దోహదపడిన లాడ్లీబెహెన్ లాంటి పథకాలు హర్యానాలో కూడా ఆదుకుంటాయనిబిజెపి భావిస్తుంది. మరొకవైపు హర్యానా శాసనసభ ఎన్నికలలో విజయంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి ధీమాని వ్యక్తం చేస్తుంది. లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ ఐదు లోక్‌సభ స్థానాలలో విజయం సాధించడంతో ఆ పార్టీకి కలిసి వచ్చే అంశాలు ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అంబాల సిర్సాలాంటి ఎస్సీ రిజర్వుడ్ లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీనే గెలుచుకుందనే విషయాన్ని గమనించాలి. కాంగ్రెస్ పార్టీకి గెలుపు అవకాశాలు కనిపిస్తున్నా కాంగ్రెస్‌పార్టీలోని మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, మాజీ కేంద్ర మంత్రి కుమారి షెల్జా, రణదీప్ సింగ్ సూర్జేవాలా గ్రూప్ తగాదాలు పార్టీ విజయ అవకాశాలని దెబ్బతీసే అవకాశం లేకపోలేదు. అలాగే కాంగ్రెస్‌పార్టీ విజయంపై అతివిశ్వాసంతో ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ అయిన నాలుగుశాతం ఓటు బ్యాంకు కలిగిన ఆమ్‌ఆద్మీ పార్టీతో పొత్తు పెట్టుకోకపోవడం కూడా కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే అవకాశం లేకపోలేదు. లోక్‌సభ ఎన్నికలకు ముందు నవీన్ జిందాల్ సావిత్రి జిందాల్ కాంగ్రెస్‌పార్టీని వీడి బిజెపిలోకి వెళ్లడం కూడాకాంగ్రెస్ విజయ అవకాశాలపై ప్రభావం చూపిస్తుంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో కురుక్షేత్ర లోక్‌సభ స్థానం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీచేసిన నవీన్ జిందాల్ గెలుపొందారు. గెలుపునకు అవకాశం ఉన్న ఏ చిన్న అవకాశాన్ని బిజెపి వదులుకోదు. కానీ కాంగ్రెస్ పార్టీ గెలుపుకున్న అన్ని అవకాశాలను వదులుకుంటుందనేది వాస్తవం. మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో గెలుపుపై అతి ధీమాతో కాంగ్రెస్ పార్టీ సమాజ్ వాది పార్టీతోనూ, భారత్ ఆదివాసీ పార్టీ పార్టీతోనూ పొత్తుకి నిరాకరించి చతికిలపడిన విధంగానే హర్యానాలో కూడా కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో పొత్తుపెట్టుకోకుండాగెలుపు ముందు చతికల పడుతుండా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కానీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది హర్యానాలో కాంగ్రెస్ తన విజయ అవకాశాలని మెరుగుపరచుకుంటున్నట్లుగానే కనిపిస్తుంది. హర్యానా రాజకీయాలపై జాట్ సామాజిక వర్గ ప్రభావమే ఎక్కువగా కనిపిస్తుంది. దేవీలాల్, ఓం ప్రకాష్ చౌతాలా, బన్సీ లాల్, భూపేందర్‌సింగ్ హుడాలాంటి జాట్ సామాజికవర్గ నాయకులు హర్యానాను 33 సంవత్సరాలు పరిపాలించారు. 36 శాసనసభ నియోజకవర్గాలలో గెలుపు ఓటములను జాట్ సామాజికవర్గం ప్రభావితంచేయగలుగుతుంది. కాబట్టి జాట్ సామాజిక వర్గం ఏపార్టీనిసమర్థిస్తే ఆ పార్టీకి గెలుపు అవకాశాలు హర్యానాలో మెరుగవుతాయని హర్యానా రాజకీయ చరిత్ర చెబుతుంది. బిజెపిపై జాట్ సామాజిక వర్గంలో అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో జాట్ నాయకుడు భూపేందర్ సింగ్ హుడాకాంగ్రెస్ పార్టీనుండి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నాయి. కాబట్టి జాట్ సామాజిక వర్గం కాంగ్రెస్ వైపుకి మొగ్గుచూపే అవకాశాలే స్పష్టంగా కనబడుతున్నాయి. పది సంవత్సరాలతర్వాత ఎన్నికలు జరుగుతున్న మరొకరాష్ట్రం కాశ్మీర్‌లో కూడా ఎన్నికలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్‌లో ఎన్నికలు జరగడం బిజెపికి ఎంతవరకు కలిసి వస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల ప్రభావం రాబోయే జార్ఖండ్ మహారాష్ట్ర బీహార్ అసెంబ్లీ ఎన్నికలపైకూడా పడుతుంది. కాబట్టి హర్యానా, కాశ్మీర్‌శాసనసభ ఎన్నికలలో గెలుపుకోసం బిజెపి ఇండియా కూటములు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. •

# పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలు దేనికి సంకేతం?

సట్ల మురళీకృష్ణ

దేశంలో ఆర్థిక అసమానతలు దినదినం పెరిగిపోతున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. ఏరోజుకారోజు పేదలు నిరుపేదలుగా మారిపోతుంటే వారికండ్ల ముందే సంపన్నులు కుబేరులుగా సంపదను పోగుచేసుకుని ఆర్థిక అసమానతలకు ఆజ్యం పోస్తున్నారు. ఇలా కార్పొరేట్ శక్తులు పట్టపగలు ప్రజల సొమ్మును దోచుకుంటూ, రాత్రికిరాత్రే సంపన్నులుగా మారిపోతున్నారు. దేశంలో పేద, ధనిక వర్గాల మధ్య అసమానతలు దినదినం అధికమవుతున్నాయి. దీనిని నివారించేందుకు కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో దేశ సంపద కొంత మంది చేతుల్లోనే మగ్గాల్సి వస్తోంది. ఈ విధానం ఇలాగే కొనసాగితే, రాబోయే కాలంలో దేశంలో అశాంతి, అసహనం పెరిగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. సంపన్నుల మాట అటు ఉంచితే దేశంలో పేదరికం ఎలాఉందంటే, ఇప్పటికీ 75శాతం భారతదేశం పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో స్పష్టంగా వివరించిందంటే పరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. 1980 నుండి దేశంలో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరుగుతూ వస్తున్నాయి. పేదలు, నిరుపేదలుగా మిగిలిపోతుండగా, ధనికులు అత్యంత ధనవంతులుగా కుబేరులుగా మారిపోతున్నారు. 1980-1990 మధ్యకాలంలో భారతదేశంలో ఇద్దరేఇద్దరు బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం ఆసంఖ్య 334కు పెరిగింది. ఆనాడు ఆ ఇద్దరు బిలియనీర్ల సంపద విలువ 3.2బిలియన్ డాలర్లు మాత్రమేకాగా, నేడు మనదేశంలో కుబేరుల్లో ప్రథమస్థానాన్ని ఆక్రమించిన వారి సందప విలువ 11 లక్షల 61వేల 800 కోట్లుగా ఉందని, 2024 హురుణ్ ఇండియా రిచ్ లిస్టు ఇటీవల వెల్లడించింది. ఈ సంవత్సరం వారి సంపద 95 శాతం పెరిగిందని కూడా ఆ సంస్థ తేల్చిచెప్పింది. ఆ తర్వాత స్థానంలో ఉన్నవారి సంపద 10 లక్షల 14వేల 700 కోట్ల సంపద. ఇంచుమించు ఇద్దరు బిలియనీర్ల సంపద భారతదేశ వార్షిక బడ్జెట్లో సగం కంటే కుబేరుల ఆదాయ ఆర్జనను అర్థంచేసుకోవచ్చు. ఈవిధంగా దేశ సంపద కేవలం కొంతమంది చేతుల్లోకి వెళ్లడం కారణంగా దేశంలో ఆదాయ ఆర్థిక అసమానతలు పెరిగి దేశాభివృద్ధి కుంటుపడేప్రమాదం ఉంది. దేశంలో అవినీతిపరులు, కోటీశ్వరులు, కుబేరులు ఎవరికి వారు అందినంత దోచుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కారణంగా 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఇప్పటికీ, ఎదిగిన దేశంగా కాకుండా ఎదుగుతున్న వర్ధమాన దేశంగా నేల చూపులు చూస్తూ గడపాల్సిరావడం దురదృష్టకరం. దేశ జనాభాలో అత్యధికులు ఇంకా కటిక దారిద్ర్యంలోనే మగ్గుతున్నారు. తినడానికి తిండి లేక, కట్టడానికి బట్ట లేక, ఉండడానికి ఇల్లు లేక సగంమంది భారతీయులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని అనేక అంతర్జాతీయ సంస్థలు సర్వేలు ఎప్పటికప్పుడు స్పష్టంచేస్తున్నాయి. పేదరికం వారసత్వపు ఆస్తిగా దేశాన్ని పట్టిపీడిస్తోంది. ఇప్పటికీ 75శాతం భారత దేశ పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో స్పష్టంగా వివరించింది. 1990 నుంచి ఆదాయ సంపదల అసమానతలు గణనీయంగా పెరుగుతూవస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆర్థిక అసమానతలు తగ్గించే విధంగా తగు చర్యలు చేపట్టకపోతే రాబోయే కాలంలో దేశం అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. •

# ప్రకృతిని కబళిస్తున్న స్వార్థ శక్తులెవరు?

బండారు రామ్మోహన రావు

భూమి, ఆకాశం, నీరు, నిప్పు, గాలి, ప్రకృతిలోని పంచభూతాలు ప్రకోపిస్తే ఏం జరుగుతుందో ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రకృతి వైపరీత్య పరిణామాలను చూస్తే మనకు అర్థమవుతుంది. వివిధ దేశాల్లో వస్తున్న భూకంపాలు, టోరెంటోలు, కొండ చరియలు విరిగిపడడం, సముద్రాలు ఉప్పొంగడం వల్ల వచ్చే ఉప్పెనలు, సునామీలు చూస్తున్నాం. ఇవి పూర్వకాలంలో రాలేదా అంటే వచ్చాయి. కానీ ప్రస్తుతం ఎక్కువగా వస్తున్నాయి. అదే మనం ఆందోళన చెందాల్సిన విషయం. గతంలో ఎక్కువగా ప్రాణనష్టం ఆస్తినష్టం జరిగేది. శాస్త్రవిజ్ఞానం పెరిగిన కొద్దీ వీటిని ముందుగా అంచనావేస్తున్నా కూడా ఒక్కోసారి మన అంచనాలకు మించి ప్రకృతి ప్రకోపిస్తుంది. దానికి కారణం ప్రకృతి శాపం మాత్రమే కాదు మానవ తప్పిదంతోపాటు పాలకుల పాపమే అని నిక్కచ్చిగా చెప్పవచ్చు. ప్రకృతి వనరులను వచ్చే తరాలకు మిగల్చకుండా మనం మన అవసరాల కోసం దోపిడీ చేస్తున్నాం. దాని ఫలితంగానే మనకు ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను విశ్లేషించాలి, వాటికి పరిష్కార మార్గాలను కనుక్కోవాలి. ఇటీవల తెలుగు రాష్ట్రాలలో మున్నేరు ఖమ్మం పట్టణాన్ని ముంచెత్తింది. బుడమేరు విజయవాడ నగర దుఃఖదాయినిగా మరోసారి రుజువు చేసుకుంది. పర్యావరణాన్ని నాశనం చేస్తున్న మన ఆధునిక అవసరాలు 'గ్లోబల్ వార్మింగ్' వల్ల భూగోళం వేడెక్కి ఉత్తర ధ్రువం, దక్షిణ ధ్రువంలోని మంచు కరిగి సముద్రపు మట్టాలు పెరిగి సముద్ర తీరంలోని గ్రామాలు ఉన్న పట్టణాలు నగరాలను మెల్ల మెల్లగా కబళిస్తున్నాయి. సంవత్సరానికి రెండు,మూడు సెంటీమీటర్లు మన భారత ఉపఖండం ఉత్తరం వైపుకి ఒత్తినట్లు జరుగుతుంటే మనకు తెలియకుండానే లక్షల సంవత్సరాలలో ముడత పర్వతాల పేరుమీద హిమాలయాలు ఏర్పడ్డాయి. అలాగే ఒకనాడు ప్రపంచంలో కలిసి ఉన్న అనేక భూభాగాలు ఖండఖండాలుగా విడిపోయాయి. ఇదంతా మన కళ్లముందే జరిగినా కూడా ఎన్నో తరాలు వేల సంవత్సరాలు గడిస్తే కానీ మనకు ప్రస్తుతం ఉన్న భూగోళంలోని మార్పులు కనబడడం లేదు. మనకు తెలియకుండానే మన కాళ్ల కింద భూమి కదిలిపోతుంటుంది. కరిగిపోతుంటుంది కూడా. మనదాకా వచ్చేదాకా మనకే తెలియకుండా ప్రకృతి ప్రకోపానికి మనం బలి అవుతూనే ఉంటాం. చివరికి చేతులు కాలాక ఆకులుపట్టుకున్నా కూడా మనకు ఉపశమనం లభించదు. ఇదంతా మనకు తెలుసు కానీ మనం పట్టించుకోము. మనం మనుషులం కదా! కానీ చరాచర ప్రకృతిలో ఉన్న 84 లక్షల జీవరాశులలో ఉన్న 'ఎరుక' మనకు లేకుండా పోతుంది. అందుకే ప్రకృతి అనుగుణంగా పక్షులు, పశువులు జీవిస్తుంటే ప్రకృతికి వ్యతిరేకంగా మనం ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నాం. ప్రకృతి అనుకూల జీవన విధానం మాని మనదే గొప్ప అని భావిస్తున్నాం. చివరికి 'సబ్ కుచ్ లుటాకే హోష్ మే అయేతో క్యాహోగా' అన్నట్లు అంతా అయిపోయాక మనం గతం తలచి వర్తమానాన్ని మరచి భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలను అంచనా వేయకుండా ఎప్పటికప్పుడు ఎప్పటికయ్యది ప్రస్తుతం అన్నట్లుగా మనకు ఏది అవసరమో దాన్నిమాత్రం పాటిస్తూ తరువాత వగస్తే లాభం ఏమిటి అని మనం ఆలోచించాలి. అప్పుడు మాత్రమే నిజమైన పరిష్కారాలు దొరుకుతాయి. వ్యవసాయంలో ఎలుకల నిర్మూలనకు తన పొలంలో మాత్రమే ఒక రైతు పనిచేస్తే ఆ ఎలుకల నిర్మూలన సాధ్యంకాదు. సామూహికంగా అందరి పొలాల్లో ఎలుకల నిర్మూలనకు ప్రయత్నిస్తే తప్ప ఎలుకల నిర్మూలనజరగదు. ఈ ఉదాహరణ ప్రపంచానికి, పర్యావరణానికి కూడా పనికి వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా బాగా శాస్త్రసాంకేతిక విజ్ఞానాలను వాడుకుంటున్న అమెరికా, చైనా, రష్యా, జపాన్, జర్మనీ, ఫ్రాన్స్ లాంటి దేశాలతోపాటు మనదేశం కూడా ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉండి మనం కూడాప్రకృతి వినాశనానికి 'తిలా పాపం తలా పిడికెడు' అన్నట్టు మన వంతు ఆజ్యం పోస్తున్నాం. అందుకే ఎలుకల నిర్మూలనకు రైతులు ఎలా సామూహికంగా ప్రయత్నించాలో పర్యావరణ పరిరక్షణకు చిన్న,పెద్ద దేశాలు అన్నీ కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేసినప్పుడు మాత్రమే పర్యావరణ విధ్వంసం జరగదు ప్రకృతి ప్రకోపించదు. ఇక తెలుగురాష్ట్రాలలో వచ్చిన వరదల విషయంలో ప్రజలు వరదలో బురదలో అల్లాడిపోతూ ఎవరైనా రక్షించేవారున్నారా అంటూ హాహాకారాలు చేస్తుంటే వరద సమయంలో బురద రాజకీయాలు చేస్తున్న రాజకీయ పార్టీలను కూడా చూస్తున్నాం. మొదటిగా మొదలుపెట్టింది ఎవరు అంటే తమలపాకుతో ఒకరంటే తలుపు చెక్కతో మరొకరు జవాబు ఇస్తున్నారు. మధ్యన రాజకీయ పొట్లగిత్తల పోరాటంలో లేక దూడల లాగా మనం అమాయకంగా బలి అవుతున్నాం. దీనికితోడు మనకు నచ్చిన రాజకీయ పార్టీ సిద్ధాంతాల సంగతి పక్కన పెట్టి కేవలం పార్టీ దుర్మార్గ రాజకీయాల క్రీడలో ప్రజల మధ్య వైష్యమ్యాలు లేపడానికి మీడియాతోపాటు సోషల్ మీడియా అనే భూతంతో కూడా ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తున్నాయి. ప్రచారం చేయకూడని అంశాలను ప్రచారం చేస్తున్నాయి. అలాగే ప్రకృతి వనరులను కేవలం రాజకీయ వ్యాపార వర్గాలే కాకుండా సామాన్య ప్రజలు కూడా తమవంతు స్వార్థంతో ఎవరికి అందినంతవారు కబళిస్తున్నారు. ఈ ప్రకృతి వినాశనం అరికట్టబడాలంటే ప్రకృతితో మమేకమై బతకడం నేర్చుకోవాలి. దానికి మన జీవన విధానాన్ని మార్చుకోవాలి. అలాగే పాలకులు తరతమ అనే భేదం లేకుండా ముందస్తుగా ప్రకృతి వినాశనాన్ని అరికట్టే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. అప్పుడు మాత్రమే ప్రకృతి ప్రకోపించకుండా ఉంటుంది. దీనికి 'పిల్లి మెడలో ఎవరు గంట కట్టాలి' అంటే ప్రజాస్వామ్యంలో ప్రభువులమైన మనమే పాలకులను శాసించాలి. విధాన నిర్ణయాలలో మనం కూడా భాగస్వామ్యం కావాలి. ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవాలి. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ఒక్కటే సరిపోదు. ప్రజల ఓటువేసే నిర్ణయాధికారంమాత్రమే అంతకంటే సరిపోదు పాలనలో ప్రజల భాగస్వామ్యంతో పాటు చట్టబద్ధ పాలన, స్వయం దిద్దుబాటు ఉన్నప్పుడు మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. •



# ప్రజావాక్కు



## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఇప్పటివరకూ జరిగిన అపారనష్టాన్ని భర్తీ చేసి ఆదుకోవడానికికేంద్రప్రభుత్వం చొరవచూపాలి. బుడమేరు వాగు వరద నీటి ప్రవాహం విజయవాడ నగరాన్ని ముంచెత్తి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. వేలాది ఇళ్లు వరద నీటిలో మునగడం వలన లక్షలాది ప్రజలు బాధితులుగా మిగిలారు. చిన్న పిల్లలు, వృద్ధులతోసహా వివిధ రకాల అనారోగ్యాలతో ఉన్న ప్రజలు వరదనీటిలో చాలా కష్టాలు చవిచూశారు. రాష్ట్రవ్యాప్తంగా గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన నదులకు, కాల్వలకు గండ్లు ఏర్పడి లక్షలాది ఎకరాల్లో వ్యవసాయ పంట నీట మునిగింది. రాష్ట్రప్రభుత్వం స్పందించి బాధితులను ఆదుకొనేందుకు చర్యలు చేపట్టింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలవైపునకు పిల్లలను, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ప్రణాళికప్రకటించింది. దీన్ని మరింత క్రియాశీలకంగా ఆచరణలో పెట్టడమే రాష్ట్ర ప్రభుత్వం ముందున్న తక్షణకర్తవ్యం. ఇందులో భాగంగా సమయానికి పాఠ్యపుస్తకాలు అందరికీ చేరేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రుతుస్రావం మొదలైన ఆడపిల్లలు స్కూళ్లకు వచ్చేందుకు అయిష్టత చూపుతున్నారు. దీనికి కారణం వారి అవసరాలకు తగిన పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం. కనుక ప్రభుత్వం ఈఅంశంపై దృష్టి సారించాలి. ఇలా సవాలక్ష సమస్యల్లో కునారిల్లుతున్న బడులకు ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలను ఎలా పంపిస్తారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పార్కింగ్‌లతో సమస్యలు

హైదరాబాద్ సిటీలో పాదచారులు నడిచే రోడ్లు కనుమరుగైపోయాయి. ఎక్కడ చూసినా చిన్న చిన్న అంగుళ్ల పేవమెంట్స్‌ని కబ్జాచేస్తే పెద్దపెద్ద మాల్స్ షాపింగ్ కాంప్లెక్సులు చక్కగా రోడ్డుమీదే పార్కింగులు పెట్టేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈయూటర్న్ కల్చర్ ఎక్కువయ్యాక దూరం పోలేక వాహనదారులు రాంగ్‌వేలో వచ్చి పాదచారులకు మరింత సమస్య అవుతోంది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆక్సిడెంట్‌లు తప్పవు.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

## భయం భక్తి ఉండాలి

మనిషికి భయం భక్తి ఉండాలి. లేకుంటే కఠిన చట్టాలకు కూడా భయపడకుండా ప్రవర్తిస్తుంటారు. మహిళలపై పాశవికంగా జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై ప్రజలు రోడ్డెక్కి నిరసనలు, నినాదాలు చేస్తుంటే, ఏదో ఒక చోట ఇలాంటివి పునరావృతం కావడం చాలా బాధాకరం. మానవ మృగాలకు ఎన్ని శిక్షలు వేసినా తక్కువే. సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లయిన మనదేశంలో ఇక నుంచి అయినా తగ్గుముఖం పట్టాలి. మానవుడికి భయం భక్తి తోడయితే సుగుణాలు వెతుక్కుంటూ వస్తాయి. సంఘంలో పేరు, ప్రతిష్టలుఅవలీగా సంపాదిస్తారు. అరాచకాలు ఎక్కువ కావడానికి కారణం బాల్యంలో తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోకపోవడమే అని నిపుణులు చెబుతారు. అతి గారాబం కూడా సమాజానికి చేటే. సమస్యలతో విడిపోయినా, కన్నబిడ్డల్ని మాత్రం మంచిగా పెంచి సొసైటీలో ఉత్తమ పౌరుడిగా అందిం చవలసిన బాధ్యత అమ్మానానలది.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## బదలీలపై షరతులు తగవు

ఎపి రాష్ట్రంలో సచివాలయం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కార్యదర్శులు తమజిల్లాలో తమఅభ్యర్థన బదలీలను సమర్పించడానికి అనుమతించబడ్డాయి. అయితే చాలాజిల్లాల్లో వాయిదా వేయబడినట్లుగా కాకుండా తక్షణ సహాయ ఏర్పాట్లు అవసరం. అయితే అలాంటి సిబ్బందిలో చాలా మంది తమ స్థానిక జిల్లాలకు దూరంగా తమ ఎంపిక చేసిన ప్రదేశాలలో ప్రాధాన్యతాక్రమంలో బదలీల కోసం ప్రత్యేక కారణాలతో ఒంటరిగా ఉంటున్నారు. కాబట్టిపరస్పరం లేదాఅనుకూల షరతుల ద్వారా అంతర్‌జిల్లా బదలీలను కూడా అనుమతించినట్లయితే అది వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది ప్రజలకు మరింత ప్రభావవంతంగా ఉత్తమ సేవలను అందిస్తారు.

-బొల్లోజు మేఘనాథం,విశాఖపట్నం

## శుభ్రత పాటించాలి

క్యాంటీన్లలో భోజనాలకు, టిఫిన్లకు స్టీల్ ప్లేట్స్ వాడుల వలన అనేక ఇబ్బందులున్నాయి. అనేక అంటువ్యాధులుప్రబలు తున్న సందర్భాలు ఉన్నాయి. అన్నా క్యాంటీన్లలో క్యాటరింగ్ ప్లేట్స్ అందుబాటులోనికి తీసుకురావాలి. టోకెన్‌లలో క్యాంటీన్ల వివరాలు ముద్రించాలి. టోకెన్ ఏ క్యాన్టీన్‌లో అయినా ఇచ్చి ప్లేట్ వినియోగదారులు తీసుకోవచ్చు.

-ఎ.వెంకటేష్, నెల్లూరు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మణిపూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస

## ఐదురోజులపాటు ఇంటర్నెట్ సేవలు బంద్



**ఇంఫాల్, సెప్టెంబరు 10:** మణిపూర్‌లో చెలరేగుతున్న హింసతో ప్రభుత్వం కట్టడి చర్యలు ప్రారంభించింది. ఐదురోజులపాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. శాంతిభద్రత పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తుండటంతో అల్లర్లను కట్టడి చేసేందుకు కఠిన చర్యలుచేపట్టింది. ఉద్రిక్తతలు ఎక్కువగా ఉన్న మూడుజిల్లాల్లో కర్ఫ్యూ అమలు చేస్తోంది. ఇంఫాల్, మధ్య, తూర్పు, పశ్చిమ జిల్లాల్లో కర్ఫ్యూను ప్రకటించారు. ముందురోజే ఇంఫాల్‌లో కేంద్ర దళాలను వెనక్కి పంపించేయాలంటూ పెద్ద ఎత్తున కాగడాల ర్యాలీని నిర్వహించిన సంగతి తెలిసిందే. హిందూ మైయిటీ తెగ ,క్రైస్తవ ప్రభావితమైన కుకీ తెగల మధ్య జాతుల వైరంగా కుతకుతలాడుతున్న సంగతి తెలిసిందే. విద్వేష ప్రసంగాలు, ఫోటోలు వంటి వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేసే ప్రమాదం ఉందని అందుకే ముందస్తు చర్యలుగా ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇంటర్నెట్, మొబైల్‌డేటా సేవలు అన్నీ కూడా నిలిచిపోతాయి. లీజ్‌లైన్లు, విశాట్‌లు, బ్రాడ్‌బాండ్లు, విపిఎన్ సేవలు వంటివి మొత్తం నిలిచిపోతాయి. ఈనెల 15వ తేదీవరకూ ఈ ఉత్త ర్వులు అమలులో ఉంటాయని ప్రభుత్వం ప్రకటించింది. ఏడాదికిపైగా మణిపూర్‌లో ఈ రెండు తెగలమధ్య వైరం నడుస్తున్న సంగతి తెలిసిందే.రాష్ట్రానిఈ రెండుతెగలమధ్య వైరం విభజించివేసింది. గతవారంలో కనీసం 11 మంది చనిపోయారు. ప్రత్యర్థివర్గంలోని మిలీషియాలు రాష్ట్రంలోని కొన్ని చోట్ల బ్లాకేడ్‌లు ఏర్పాటు చేయడంతో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తాయి. రాష్ట్రరాజధాని ఇంఫాల్‌లో కూడా ఇదే పరిస్థితిఉంది. మణిపాల్‌లోయ ప్రాంతంలోకూడా విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. నిరసనకారులు మిలిటెంట్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆధునిక ఆయుధాలను ఉపయోగిస్తున్నారని, డ్రోన్లద్వారా దాడులకు పాల్పడుతున్నారని పోలీసులు కూడా అంగీకరించారు. వీటివల్లనే రెండోసారి దాడులు పెరిగినట్లు తేలింది. ఈ ఉద్రిక్తతలను మరింతగా విస్తృత ప్రచారంలోకి రాకుండా కట్టడిచర్యలు అనివార్యం అవుతున్నా యని, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిపై షేర్‌చేయకుండా ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మైయిటీ, కుకీ తెగలమధ్య సుదీర్ఘకాలంగా ఈ వైరం నడు స్తోంది. భూమి, ప్రభుత్వ ఉద్యోగాల్లోనే సమాన వాటా ఉండాలన్న డిమాండ్ ఇరుతెగలమధ్య వైరాన్ని రాజేసింది. ఇదిలా ఉండగా కొత్తగా భారీ ఎత్తున రాజ్‌భవన్‌వైపు వెళ్లేందుకు నిరసకారులు నిర్వహించిన ర్యాలీని అందరూ అడ్డుకున్నారు. మణిపూర్ వర్సిటీ విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొన్నారు. తూర్పు, పశ్చిమ ఇంఫాల్ జిల్లాల్లో కర్ఫ్యూను అమలు చేస్తున్నారు.



# సుప్రీం ఉత్తర్వులను ధిక్కరించిన వైద్యులు

## గడువు తేదీన కూడా భారీ ఎత్తున నిరసన ప్రదర్శన

**కోల్‌కత్తా, సెప్టెంబరు 10:** విధుల్లో చేరాలని, రోగు లకు ఇబ్బందులు కలిగించవద్దని పేర్కొంటూ సుప్రీంకోర్టు ముందురోజు జారీచేసిన ఉత్తర్వులను సైతం బెంగాల్‌లోని జూనియర్ డాక్టర్లు, వైద్యులు, వైద్యసిబ్బంది అతిక్రమించారు. వారు తమ నిరసనను కొనసాగించారు. సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకల్లా అందరూ విధుల్లో చేరాలని, అయితే ప్రభుత్వం కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోదని, డ్యూటీల్లో ఉన్న తర్వాతకూడా వారిని ఎలాంటి వేధింపులకు గురిచేయదని సుప్రీంకోర్టు స్పష్టంచేసినప్పటికీ కూడా వైద్యులు పెడచెవిన పెట్టారు. ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలు కుటుంబానికి న్యాయం జరగాలని, ఆమె మృతికి సంబంధించిన వారిపై సమగ్ర దర్యాప్తుచేయడంతోపాటు కఠిన కార్యాచరణ అమలుచేయాలని తమ డిమాండ్లు నెరవేరేంతవరకూ సమ్మెకొనసాగిస్తామని వైద్యులు ప్రకటించారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్‌ప్రభుత్వం నిరసనల కారణంగా 23 మందిచనిపోయారని, మరికొందరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో సుప్రీంకోర్టు బెంగాల్ ప్రభుత్వంనుంచి హామీని తీసుకుని మరీ వైద్యులను విధుల్లో చేరాలని ఆదేశించింది. కోల్‌కత్తా పోలీస్ కమిషనర్‌ను తొలగించాలని ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఆరోగ్యసేవల డైరెక్టర్‌ను, వైద్యవిద్య డైరెక్టర్‌నుమంగళవారం ఐదు గంటల్లోపు తొలగించాలని డిమాండ్‌చేస్తున్నట్లు తెలిపారు. మేంబహిరంగ చర్చకు సిద్ధమేనన్నారు. గతనెల తొమ్మిదవ తేదీనుంచి జూనియర్ డాక్టర్లు తమ నిరసనను కొనసాగిస్తున్నారు,మహిళా పోస్టుగ్రాడ్యుయేట్ ట్రైనీపై జరిగిన హత్యాచారం సంఘటనతో ఈ ఆందోళన మరింత తీవ్రతరం చేసారు. అయితే తమ ఆందోళనకు గుర్తుగా వైద్యులు అందరూ చీపుళ్లుపట్టి ఆరోగ్యశాఖ కేంద్రకార్యాలయం వరకూ మార్చ్ నిర్వహించారు. ఆరోగ్యశాఖను పరిశుభ్రం చేస్తున్నామని, వారి ఆలోచనాధృక్పథంలో కూడా మార్పు తెచ్చేందుకే ఈ చర్యలు అని వైద్యులు చెపుతున్నారు. స్వాస్థ్యభవన్‌ప్రవేశ ద్వారం వద్ద ఆందోళనకారులు రాకుండా భారీ ఎత్తున బారికేడ్లు ఏర్పాటుచేసి పెద్దసంఖ్యలో పోలీసులను మొహరించారు.

# 21 మందితో బిజెపి రెండో జాబితా

## వినేశ్ ఫొగట్‌పై కెప్టెన్ యోగేష్ బైరాగి పోటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థుల రెండో జాబితాను బిజెపి హైకమాండ్ విడుదలచేసింది. 21 మంది అభ్యర్థులతో జాబితాను విడుదలచేసిన బిజెపి ఇప్పటివరకూ మొత్తం 87 మంది అభ్యర్థులనుప్రకటించింది. 90 సీట్ల అసెంబ్లీకి పూర్తిస్థాయిలో బిజెపి అభ్యర్థులను పోటీకి దించుతోంది. ఇపుడు జులానా స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఒలింపిక్స్ రెజ్లర్ వినేశ్‌ఫొగట్‌పై బిజెపి కెప్టెన్ యోగేష్ బైరాగిని పోటీకి దించింది. మొదట 67 మందితో తొలిజాబితాను విడుదలచేసింది. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనిని కర్నాల్‌కు బదులుగా లాద్వా స్థానంనుంచి పోటీకి దించుతోంది. సైని ఎంపిగా కురుక్షేత్రస్థానం నుంచి పోటీచేస్తున్నారు. 2019నుంచి 2024 వరకూ ఈస్థానం నుంచే ఎంపిగా పని చేస్తున్నారు. బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఓంప్రకాష్ ధంకర్ ప్రస్తుతం జాతీయ పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఇపుడు ఆయన్ను బద్లీ నియోజకవర్గంనుంచి పోటీచేయాలని టికెట్ ఇచ్చారు. మరో ప్రముఖుడు హోంమంత్రి అనిల్‌విజ్ కూడా తన సొంత నియోజకవర్గం అంబాలా కంటోన్మెంట్‌నుంచే పోటీచేస్తున్నారు. రాజకీయంగా ప్రముఖులు అనేక మంది పోటీలో దర్శనమిస్తున్నారు. బిజెపి వారికి సైతం టికెట్ ఇచ్చింది. జన్‌నాయక్ జనతాపార్టీ నాయకుడు దేవేందర్‌సింగ్ బబ్లీ తోహానానుంచి పోటీచేస్తుంటే హర్యానా మాజీ సీఎం బన్సీలాల్ మనుమరాలు శృతిచౌదరి తోషంనుంచే పోటీలో ఉన్నారు. అదేవిధంగా ఇందర్‌ఝిత్‌సింగ్‌కుమార్తె ఆర్తిసింగ్ రావ్ ఆతేలి స్థానంనుంచి పోటీలో ఉంటే కేంద్ర మంత్రికి మరికొందరు విధేయులకు కూడా హర్యానాలో టికెట్లు లభించాయి. వచ్చేనెల ఐదో తేదీనుంచి పోలింగ్ జరుగుతున్న సందర్భంగా బిజెపి వరుసగా మూడోసారి విజయం సాధించాలని భావిస్తుంటే అధికారంలోని కాంగ్రెస్ పార్టీకూడా ఇతర ఇండియా కూటమి పార్టీలను కలుపుకుని పోటీలోకి వచ్చింది. ఇదిలా ఉంట ఆమ్ ఆద్మీపార్టీ మొత్తం అన్ని స్థానాలకు పోటీ చేయనున్నట్లు ప్రకటించి 17 మంది అభ్యర్థులతో మొదటి జాబితానుకూడా ప్రకటించిన సంగతి తెలిసిందే.



# ప్రపంచంలోనే స్విట్జర్లాండ్ ఉత్తమ దేశం

## వరుసగా మూడో యేడాది ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం

**బెర్న్, సెప్టెంబరు 10:** స్విట్జర్‌లాండ్.. ఈ పేరు వినగానే అందమైన ఆల్ప్స్ పర్వ తాలు, ప్రకృతి సోయగాలు కళ్లముందు కదలాడుతాయి. స్విస్ అనగానే రాజకీయ నాయకుల 'బ్లాక్ మనీ' ఆరోపణలే గుర్తొ సాయి. వీటన్నింటికి మించి పర్యాటకులకు స్వర్గధామంగా నిలిచే ఈ చిన్న దేశం తా జాగా అరుదైన ఘనత సాధించింది. ప్రపం చంలోనే అత్యుత్తమ దేశంగా నిలిచింది. యుఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ విడుదల చేసిన 'బెస్ట్ కంట్రీస్ ర్యాంకింగ్ 2024'లో స్విట్జర్లాండ్ అగ్రస్థానం దక్కిం చుకుంది. వరుసగా మూడో యేడాది ఈ దేశం నంబర్ వన్‌గా నిలవడం విశేషం. సాహసం, వారసత్వం, వ్యాపార అవకా శాలు, జీవన నాణ్యత పరిమాణాలు, సంస్కృతి, సంప్రదాయాలు తదితర అంశాల ఆధారంగా చేపట్టి ఈ ర్యాంకింగ్స్ విడుదల చేశారు. మొత్తం 89 దేశాలతో జాబితాను రూపొందించారు. అత్యధిక విభాగాల్లో ఉన్నతంగా ఉన్న స్విట్జర్లాండ్ ఈ జాబి తాలో తొలి స్థానం దక్కించుకుంది. ఇప్ప టివరకు మొత్తంగా ఏడుసార్లు ఈ దేశం 'బెస్ట్ కంట్రీ'గా నంబర్ వన్ ర్యాంక్‌ను సాధించింది. భారత్ ర్యాంక్ ఎంతంటే..?ఇక, జపాన్ రెండో స్థానంలో నిలవగా.. అమె రికా, కెనడా, ఆస్ట్రేలియా తర్వాతి స్థానాలను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 33వ స్థానంలో ఉంది. గతేడాదితో పోలిస్తే మన దేశం మూడు స్థానాల కిందకు పడిపోవడం గమనార్హం. ఆసియా నుంచి జపాన్, సింగపూర్, చైనా, దక్షిణ కొరియా మాత్రమే ఇప్పటివరకు టాప్ 25లో చోటు దక్కించుకోగలిగాయి.

# స్వచ్ఛ, పర్యావరణహిత వాహనాలపై దృష్టి పెట్టాలి

## ఆటోమొబైల్ రంగానికి ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** స్వచ్ఛమైన, పర్యావరణ హిత వాహనాలపై ఆటోమేకర్లు దృష్టి సారించాలని ప్రధాని నరేంద్రమోడీ కోరారు. భారత్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చర్ సొసైటీ (ఎస్ఐఎఎం) 64వ వార్షిక సదస్సులో ప్రధాని తన సందేశంలో కీలక అంశాలు ప్రస్తావించారు. భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలని కోరారు. క్లీనర్, గ్రీనర్ మొబిలిటీ దిశగా ఆటోమొబైల్ రంగం దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇక ఈ సదస్సులో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ దేశాన్ని ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలనే ప్రధాని మోడీ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఆటోమొబైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ దిశగా ప్రయత్నాలు సాగితే ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మేటి ఆటో మాన్యుఫ్యాక్టరింగ్ ఇండస్ట్రీగా మనం ఎదగాలని కోరారు. 2070 నాటికి కార్బన్‌రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకమని చెప్పారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డి కుమారస్వామి మాట్లాడుతూ మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో మనం ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మళ్లుతున్నామని, పరిశ్రమ వృద్ధికి, నిలకడతో కూడిన వృద్ధికి ఇది కీలకమని అన్నారు.

# మహా ఎన్నికలకోసం పార్టీల్లో మొదలైన 'సీట్ల'పట్లు



**ముంబయి, సెప్టెంబరు 10:** మహారాష్ట్రలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల వాటాల పంపకంపై బిజెపి, శివసేన,ఎన్సీపీల మహాయుత కూటమి మేధోమధనంచేస్తున్నట్లు తెలుస్తోంది. 288 మంది సభ్యులున్న సభలో బిజెపి 140 నుంచి 150 స్థానాల్లో పోటీచేసే అవకాశం ఉందని అంచనా. ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని షిండే శివసేన 80స్థానాల్లో పోటీచేయాలనిచూస్తుంటే అజిత్‌పవార్ నాయకత్వంలోని అజిత్ ఎన్సీపీ 55స్థానాల్లో పోటీకి రావచ్చుని అంచనాలున్నాయి. చిన్న మిత్రపక్షాలకు మూడు సీట్లు కేటాయి స్తున్నారు. శరద్‌పవార్‌నేతృత్వంలోని కాంగ్రెస్; శివసేన(ఉద్ధవ్‌బాలాసాహెబ్) మరియు ఎన్సీపీతో కూడిన బలమైన ప్రతిపక్ష కూటమి ఎంవిఎను మహాయుతి కూటమి ఈ ఎన్నికల్లో ఎదుర్కొంటున్నది. నెలరోజులక్రితంజ రిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎంవిఎ రాష్ట్రంలోని 48 స్థానాలకుగాను 30స్థానాలు గెలుచుకుని మంచి పనితీరును చూపించింది. 17 స్థానాలు గెలిచిన మహాయుతి ఈ శీతాకాలంలో రాష్ట్ర ఎన్నికల్లో పునరాగమనంచేయాలనిచూస్తోంది. 2019మహా రాష్ట్ర ఎన్నికల్లో బిజెపి అవిభక్త శివసేన కూటమి అఖండ విజయం సాధించింది. ముఖ్యమంత్రి పదవిపై దీర్ఘకాలిక మిత్రపక్షాలు విడిపోయాయి. సేన అధినేత ఉద్ధవ్‌థాకరే ప్రభు త్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ఎన్సీపీతో జతకట్టారు. 2022లో సేన అగ్రనేత ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని తిరుగుబాటు ఉద్ధవ్‌థాకరే ప్రభుత్వాన్ని కూల్చివేసింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు షిండే బిజెపితో జతకట్టారు. మహావికాస్ అగాఢికి మరో ఎదురు దెబ్బతో ఎన్సీపీ నాయకుడు అజిత్‌పవార్ తన మామ కురువృద్ధుడు రాజకీయ నాయకుడు శరద్‌పవార్‌పై తిరు గుబాటుకు నాయకత్వం వహించాడు. దీనితో ఆ పార్టీలోకూడా చీలిక ఏర్పడింది. అయితే లోక్‌సభ ఫలితాలు, ఉద్ధవ్ ఠాక్రే శరద్‌పవార్ ఇద్దరూ తమ పార్టీపేరు గుర్తును కోల్పోయారు. అయితే మళ్లీ పునరాగమనం చేసారు. నిజమైన శివసేన, ఎన్సీపీ ఏది అనేది ఎన్నికల ఫలితాలు నిరూపించాయని ఇద్దరు నేతలు సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో ఎదురైన పరాభవంనుంచి పుంజుకునే ప్రయ త్నంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని కూటమికి ఈరాష్ట్ర ఎన్నికలు గట్టి పోటీగా మారే అవకాశం ఉంది. మహావికాస్ అగాఢి తమ సీట్లభాగ స్వామ్యాన్ని ఇంకా ప్రకటించలేదు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్, శివసేన యుబిటి ఎన్సీపీలు తీవ్ర స్థాయిలో బేరసారాలు సాగిస్తున్నాయి.

# జస్టిస్ హేమ కమిటీ నివేదికపై ఏవీ చర్యలు?

## కేరళ హైకోర్టు ఆగ్రహం




**తిరువనంతపురం, సెప్టెంబర్ 10:** హేమ కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేస్తోన్న విషయం తెలిసిందే. ఎంతోమంది నటీమణులు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న పరిస్థితులను బయటకు వెళ్లగక్కుతున్నారు. ఈ తరుణంలో కేరళ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులను ఆ కమిటీ బయటపెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏంచేస్తున్నారు? అని ప్రశ్నించింది. నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా? అంటూ ప్రభుత్వం తీరుపై ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రం ఉదాసీన వైఖరి మమ్మల్ని ఆందోళనకు గురి చేస్తోంది. ఒక కమిటీ వేసి, నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారు? మనలాంటి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం. మన రాష్ట్రంలో మహిళల జనాభానే అధికం. ఈ వేధింపు వ్యవహారం చిన్న విషయం కాదు. సిట్ అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి అని కోర్టు పేర్కొంది. అలాగే ప్రభుత్వం మౌనాన్ని ఒక అవకాశంగా చూడవద్దని ఈ వివక్షాపూరిత పరిస్థితులు మారాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టాలతో సమస్యకు పరిష్కారం లభించకపోతే కొత్త చట్టాలు తీసుకురావడం గురించి ప్రభుత్వాలు యోచించాలని సూచించింది. 2017లో కొచ్చిలో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం సృష్టించింది. రౌడీలతో ఆమెపై లైంగిక వేధింపులు జరిపినట్లు నటుడు దిలీప్ పై ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అతడు అరెస్టు అయ్యాడు. ఈ నేపథ్యంలో మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో కమిటీని ఏర్పాటుచేసింది. ఇటీవల ఈ కమిటీ మలయాళచిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులుపై పలు దిగ్భ్రాంతికర విషయాలను నివేదికలో పేర్కొంది. సినీ పరిశ్రమలో మహిళల సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతికరంగంలో మహిళల భాగస్వామ్యం మొదలైన విషయాలపై అధ్యయనం చేసిన కమిటీ పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. పలువురు సాక్షులు తెలిపిన ప్రకారం 235 పేజీల నివేదికను కేరళ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక బయటకు వచ్చిన తర్వాత పలువురు నటీమణులు తాము ఎదుర్కొన్న వేధింపులను బయటకు వెల్లడించారు. ఈ ఆరోపణలు కేరళలో సంచలనం సృష్టించాయి. దాంతో కేరళ చిత్రసీమకు చెందిన అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు మోహన్‌లాల్‌తో సహా ఇతర సభ్యులు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు నటీమణుల ఆరోపణలు తీవ్రమైన నేపథ్యంలో వాటిని విచారించేందుకు ముఖ్యమంత్రి విజయన్ ఏడుగురు సభ్యులతో సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

# ఐదేళ్లలో ఐదువేల సైబర్ కమాండోలకు శిక్షణ

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** సైబర్ సెక్యూరిటీ ప్రాము ఖ్యత గురించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధిలో సైబల్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తుం దని మానవత్వానికి ఈ సాంకేతిక ఓ వరం లాంటి'దన్నారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14సి) తొలి ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న షా ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరానికి హద్దులు లేవని దాని వల్ల కలిగే ముప్పును కలిసి ఎదుర్కొనేందుకు వాటాదారులంతా ముందుకు రావాలని అమిత్ షా పిలుపునిచ్చారు. 'సైబర్ సెక్యూరిటీ జాతీయ భద్రతలో అంతర్భాగం. ప్రస్తుతం ఇది అత్యంత ప్రాధాన్యత గల అంశంగా మారింది. ఇది లేకపోతే దేశాభివృద్ధి సాధ్యం కాదు. అందుకోసం మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలి.

# ఈ 'డివోర్స్' చాలా స్పెషల్..

## దుబాయ్ యువరాణి పోస్టు వైరల్

**దుబాయ్, సెప్టెంబర్ 10:** విడాకుల ప్రకటనతో అందరి దృష్టిని ఆకర్షించిన దుబాయ్ యువరాణి తాజాగా మరో పోస్టు చేశారు. సొంత బ్రాండ్ కింద పెర్ఫ్యూమ్‌ను ఆవిష్కరించారు. దానికి ఆమె పెట్టిన పేరు నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఇంతకీ విషయం ఏమిటంటే? తాను 'డివోర్స్' పేరిట ఒక కొత్త పెర్ఫ్యూమ్‌ను తీసుకొస్తున్నట్లు యువరాణి షేక్ మహ్రా ఇన్‌స్టాగ్రాం వేదికగా ప్రక టించారు. సొంత బ్రాండ్ 'మహ్రా ఎమ్1' కింద దానిని త్వరలో మార్కెట్‌లోకి తీసుకు రానున్నట్లు చెప్పారు. ఆ దృశ్యాలను షేర్ చేశారు. అయితే పెర్ఫ్యూమ్ విలువ ఎంతో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఆమె కొన్ని నెలల క్రితమే తన భర్త నుంచి విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దుబాయ్ పాలకుడు, యుఎఇ ప్రధానమంత్రి షేక్ మొహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ కుమార్తె షేక్ మహ్రా. బ్రిటన్‌లో ఉన్నతవిద్యను అభ్యసించిన ఆమె అంతర్జాతీయ వ్యవహారాల్లో పట్టా పొందారు.


SEBI भारतीय प्रतिभूति और विनिमय बोर्ड Securities and Exchange Board of India

సెక్యూరిటీస్ & ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా
ఓవర్సీస్ టవర్స్, 7వ అంతస్తు, 756-L, అన్నా సలై
చెన్నై-600002
టెలిఫోన్ : 2888 4141

**M/S సంఘీ ప్లాంటేషన్స్ లిమిటెడ్ యొక్క స్థిరాస్తి అమ్మకం కోసం ఇ.-వేలం కొరకు బహిరంగ ప్రకటన**

M/S సంఘీ ప్లాంటేషన్స్ లిమిటెడ్‌కు సంబంధించి తీయబడిన రికవరీ సర్టిఫికెట్ నం.3168 ఆఫ్ 2020 అనుసరించి మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("SEBI")చే ఉపక్రమింపబడిన రికవరీ ప్రొసీడింగ్‌ల కొనసాగింపుగా క్వికర్ రియాల్టీ లిమిటెడ్ (ఇకపై నుండి "ది ఏజెన్సీ"గా రిఫర్ చేయబడుతుంది) SEBIచే (ఇకపై నుండి "విక్రేత"గా కూడా రిఫర్ చేయబడుతుంది) దిగువ పేర్కొన్న ఆస్తిని ఇ-వేలం ప్లాట్‌ఫాం ద్వారా "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో" "ఏవి ఎలా ఉన్నవీ" "అక్కడ ఉన్నది అలా" మరియు "సహాయంపై ఆధారపడకుండా" అమ్మకానికి సహాయం పొందడానికి నియమింపబడింది. Quikr Realty Ltd. ఇ-వేలం ప్రొవైడర్‌గా నియమించబడింది మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మరియు ఇ-వేలం C1 ఇండియా యొక్క ఇ-వేలం ప్లాట్‌ఫారమ్‌ని ఉపయోగించి quikrrealty.com ద్వారా నిర్వహించబడుతుంది, ఇది Quikr Team ద్వారా బిడ్డర్‌లకు మార్గనిర్దేశం చేయబడుతుంది.

దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం కోసం EFT/NEFT/RTGS ద్వారా చెల్లించాల్సిన ఎర్నెస్ట్ మనీగా (క్రింద ఉన్న పట్టికలో చూపిన విధంగా) రిజర్వ్ ధరలో 10%కి సమానమైన మొత్తంతో పాటు ఉద్దేశించిన బిడ్డర్‌ల నుండి SEBI బిడ్‌లను ఆహ్వానిస్తోంది:

**స్థిరాస్తి యొక్క వివరణ**

| క్ర. సం. | వివరణ | రిజర్వ్ ధర (రూ.లలో) | బయానా (10%) (రూ.లలో | తనిఖీ యొక్క తేదీ | బిడ్ పెంపు సొమ్ము (రూ.లలో) | ఇ-వేలం యొక్క తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | వ్యవసాయ భూమి సర్వే నం.415 కలిగి ఉన్నది (కొత్త సర్వే నం.415/1) కొహెడా గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501511 | రూ. 6,31,26,000 | రూ. 63,12,600 | సెప్టెంబరు 19వ మరియు సెప్టెంబరు 20వ 2024 | రూ. 6,00,000 | అక్టోబరు 14వ 2024 (ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. వరకు) |

**గమనిక:** వేలంలో ఉంచిన ఆస్తికి సంబంధించి, ఆస్తి యొక్క భారాలు, వ్యాజ్యాలు, అటాచ్‌మెంట్‌లు, స్వాధీన బాధ్యతలు, టైటిల్, సర్వే నంబర్/ప్లాట్ నంబర్ మరియు క్లెయిమ్/హక్కులు/బకాయిలు మొదలైన వాటి గురించి ఉద్దేశించిన బిడ్డర్లు వారే స్వంత స్వతంత్ర విచారణలు ముందుగానే చేయాలి, వేలం ప్రకటనలో కలిగి ఉండదు వారి బిడ్‌ను సమర్పించడానికి మరియు SEBI/ఏజెన్సీ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. SEBI/ఏజెన్సీకి తెలిసిన లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. SEBI/ఏజెన్సీ ఏదైనా థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు మొదలైన వాటికి ఏ విధంగానూ బాధ్యత వహించదు.

1. EMD చెల్లింపులు: ఉద్దేశించిన బిడ్డర్ వారి EMDని అక్టోబర్ 11, 2024న సా.5.00 గం. వరకు లేదా అంతకు ముందు, EFT/NEFT/RTGS ద్వారా వరకు SEBI రికవరీ ప్రొసీడ్స్'కి బదిలీ చేయాల్సి ఉంటుంది. IFSC BKID0000122తో బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఖాతా నంబర్‌తో '012210210000013', తర్వాత సమాచారం **auctions@quikrrealty.com** మరియు **recoverysro@sebi.gov.in.**
2. KYC పత్రాలు మరియు EMD వివరాలతో పాటు బిడ్ ఫారమ్ (ఆన్‌లైన్) తాజాగా సమర్పించబడుతుంది అక్టోబర్ 11, 2024 నుండి సాయంత్రం 5:00 వరకు. ఆస్తి అంతా వేరుగా మరియు ఉద్దేశించిన బిడ్డర్ (లు) పేర్కొనాలి. ఆ సమయంలో పై పట్టికలో పేర్కొన్న విధంగా ఆస్తి పేరు మరియు దాని క్రమ సంఖ్య తప్పకుండా EMDని డిపాజిట్ చేస్తోంది.
3. **ఆన్‌లైన్ వేలం అక్టోబర్ 14, 2024**న ఆటోతో పైన ఇచ్చిన టైమ్‌లైన్‌ల ప్రకారం ప్రారంభమవుతుంది. విక్రయం ముగిసే వరకు ఒక్కొక్కటి 5 నిమిషాల సమయం పొడిగింపు. వేలం ఉదయం 11:00 గంటలకు ప్రారంభమవుతుంది. 12:00 pm ఆటో పొడిగింపుతో. బిడ్ ఫారమ్‌లో ఉద్దేశించిన బిడ్డర్ (లు) అందించే అత్యధిక ధర (రిజర్వ్ ధర కంటే తక్కువ కాదు) వద్ద వేలం ప్రారంభమవుతుంది మరియు తదుపరి బిడ్డర్ (లు) **"బిడ్ పెంపు మొత్తం"** యొక్క గుణకాలలో తమ బిడ్‌లను మెరుగుపరచవచ్చు.
4. అమ్మకం/వేలం ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా జరగాలి. బిడ్డర్లు ఎక్కడి నుండైనా ఇ-వేలంలో పాల్గొనవచ్చు. బిడ్ ఫారమ్‌ను పూరించడానికి ఉద్దేశించిన బిడ్డర్లు, ఏదైనా చెల్లుబాటయ్యే ఫోటో గుర్తింపు/చిరునామా రుజువు కాపీని మరియు పాన్ కార్డ్ & ఆధార్ కార్డ్ కాపీని సర్వీస్ ప్రొవైడర్ అందించిన ప్లాట్‌ఫారమ్‌లో అందులోని సూచనలను అనుసరించడం ద్వారా అప్‌లోడ్ చేయాలి.
5. స్థిరమైన రిజర్వ్ ధర కంటే తక్కువగా ఆస్తిని విక్రయించకూడదు.
6. తనిఖీ, సంబంధిత ఆస్తికి సంబంధించిన ప్రకటనలో పేర్కొన్న తేదీ & సమయంలో (పై పట్టికలో పేర్కొన్న విధంగా) పైన పేర్కొన్న ఆస్తిని తనిఖీ చేయాలనుకుంటున్న బిడ్డర్‌లకు అనుమతించబడుతుంది. తనిఖీ కోసం, **సెప్టెంబరు 19 & 20 2024లోపు** లేదా అంతకు ముందు తమ అభ్యర్థనను ఏజెన్సీకి **(auctions@quikrrealty.com)** సమర్పించాలనుకుంటున్న బిడ్డర్ సమర్పించవచ్చు/మెయిల్ చేయవచ్చు. ఆ డాక్యుమెంట్‌ల యొక్క స్కాన్ చేసిన ఫోటోకాపీల పరిశీలన మాత్రమే ఈ ఉద్దేశించిన బిడ్డర్‌లకు నమోదు ప్రక్రియ పూర్తి అయిన తర్వాత అందుబాటులో ఉంచబడుతుంది. ఆస్తిని తనిఖీ చేయకుండానే ఎవరైనా బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనవచ్చు.
7. విజయవంతమైన బిడ్డర్ వేలం ముగిసిన 48 గంటలలోపు విజయవంతమైన బిడ్ మొత్తంలో 25% (EMD మొత్తంతో సహా) డిపాజిట్ చేయాలి మరియు మిగిలిన మొత్తంతో పాటు అత్యధిక బిడ్ మొత్తంలో 1% పౌండ్ రుసుముగా వేలం ముగింపు నుండి 15 (పదిహేను) రోజులలోగా పైన పేర్కొన్న ఖాతా నంబర్‌కు. అన్ని చెల్లింపులు పైన పేర్కొన్న ఖాతా నంబర్‌కు EFT/RTGS/NEFT ద్వారా చేయబడతాయి మరియు **auctions@quikrrealty.com** మరియు **recoverysro@sebi.gov.in_immediately** ద్వారా తెలియజేయబడతాయి. నిర్ణీత గడువులోగా చెల్లించని పక్షంలో, వేలం ధర డిపాజిట్ డబ్బు నుండి రికవరీ చేయబడుతుంది మరియు మిగిలిన మొత్తాన్ని జప్తు చేస్తారు. ఏదైనా అథారిటీ, రవాణా, స్టాంప్ డ్యూటీ మొదలైన వాటితో సహా అన్ని ఛార్జీలు విజయవంతమైన బిడ్డర్ మాత్రమే భరించాలి.
8. విఫలమైన బిడ్డర్ యొక్క EMD, వేలం ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎలాంటి వడ్డీ లేకుండా తిరిగి చెల్లించబడుతుంది.
9. లాగిన్ ID & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో సహాయం అవసరమయ్యే ఆసక్తిగల బిడ్డర్లు, బిడ్ ఫారమ్‌ను సమర్పించడం, ఆన్‌లైన్ ఇంటర్-సీ బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన వంటివి, Quikr Realty Limited +91 9176197676లో సంప్రదించవచ్చు (లేదా) auctions@quikrrealty.com & QRL Teamలో మాకు వ్రాయవచ్చు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ని విజయవంతంగా పూర్తి చేయడానికి బిడ్డర్‌ను C1 ఇండియా టీమ్‌కి మళ్లిస్తుంది.
10. విక్రయం విక్రయ ప్రకటన యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది.

స్థలం: చెన్నై
తేదీ: సెప్టెంబరు 11, 2024

జనరల్ మేనేజర్ & రికవరీ ఆఫీసర్
సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా

CBC 15204/11/0113/2425



రజతోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## రామకృష్ణ మఠం సేవలు ఎనలేనివి

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (ముషీరాబాద్), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** యువత వ్యక్తిత్వ వికాసానికి శీల నిర్మాణానికి రామకృష్ణమఠం అందిస్తున్న సేవలు ఎనలేనివని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. మంగళవారం దోమలగూడలోని రామకృష్ణ మఠంలో అంతర్జాతీయ వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ రజతోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక, విజ్ఞానజ్యోతులను వెలిగించేందుకు రామకృష్ణ మఠం దశాబ్దాలుగా కృషి చేస్తోందని ప్రశంసించారు. నిరంతరం అభ్యాసంతోనే పరిపూర్ణత సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద ఆదర్శాలను ఆచరించాలని సూచించారు. 1893 సెప్టెంబర్ 11న చికాగో విశ్వవేదిక సాక్షిగా స్వామి వివేకానంద హిందూ ధర్మ గొప్పతనాన్ని చాటి చెప్పారని గుర్తు చేశారు. రామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షులు స్వామి బోధమయానంద మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం సెప్టెంబర్ 11న హైదరాబాద్‌లో ప్రారంభించిన రామకృష్ణమఠంలో ఇప్పటి వరకు 20 లక్షల మందికి పైగా యువతకు వ్యక్తిత్వ వికాసం, శీల నిర్మాణం, యోగ, ధ్యానం, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్, మఠం జాతీయ ఉపాధ్యక్షులు స్వామి సుహితానంద, డెక్స్ టెరిటీ గ్లోబల్ వ్యవస్థాపకులు శరద్ సాగర్, వి.ఐ.హెచ్. ఈ ఫాకల్టీ సభ్యులు, వాలంటీర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల బారినపడి నగదు పోగొట్టుకున్నారు..

### ఇద్దరు బాధితులకు రూ. 1.09 కోట్ల అందజేత

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** నగర సైబర్ క్రైం పోలీసులు ఇద్దరు సైబర్ బాధితులకు భారీ ఊరట కల్పించారు. వీరిద్దరు ఇటీవల సైబర్ నేరగాళ్ల బారిన పడి కోటిన్నర రూపాయలకు పైగా పోగొట్టుకున్నారు. దీనిపై ఇద్దరు బాధితులు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారించిన పోలీసులు సైబర్ నేరగాళ్లు కాజేసిన నగదు నుంచి కోటీ తొమ్మిది లక్షల పది వేల రూపాయలను తిరిగి రాబట్టారు. ఇందులో మొదటి బాధితుడు కోటీ 22 లక్షల 26 వేల రూపాయలు పోగొ ట్టుకోగా అతనికి 80 లక్షల రూపాయలు దక్కాయి. రెండవ బాధితుడు 32 లక్షల పది వేల రూపాయలు పోగొట్టుకోగా అతనికి 29 లక్షల పది వేల రూపాయలు దక్కాయి. ఈ నగదును బాధితులకు సైబర్ క్రైం పోలీసులు అందజేశారు.



## జోయెటీస్ సామర్థ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** పశువైద్య రంగంలో ప్రపంచ దిగ్గజం జోయెటీస్ ప్రవేశంతో లైఫ్‌సైన్సెస్ రంగంలో హైదరాబాద్ కొత్త మైలురాయిని దాటిందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాయదుర్గంలో మంగళవారం జోయెటీస్ గ్లోబ్ సామర్థ్య కేంద్రాన్ని జిసిసి ప్రారంభించిన అనంతమంత్రి మంత్రి మాట్లాడారు. పశువులు, పెంపుడు జంతువుల ఔషదాలు, పోషకాల ఉత్పత్తిలో జోయెటీస్‌కు ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉంది. ఆ సంస్థ ఇక్కడ 40వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సామర్థ్య కేంద్రాన్ని ఏర్పాటుచేసి బిజెనెస్ ఆపరేషన్స్ డేటా మేనేజ్‌మెంట్ పరిశోధన, అభివృద్ధి లాంటి కార్యకలాపాలను నిర్వహిస్తుందని శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఇటీవల తమ అమెరికా పర్యటన సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి, తాను జోయెటీస్ యాజమాన్యంతో చర్చలు జరిపామని గుర్తు చేశారు. ఈ జిసిసి ద్వారా పెంపకదారులకు ఔషదాల సరఫరా, ఆరోగ్య నిర్వహణపై ఎప్పటికప్పుడు సూచనలు అందించి అవకాశం ఏర్పడుతుందన్నారు.



సాయుధ పోరాట యోధుల చిత్రాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న చాడ వెంకటరెడ్డి

## సాయుధ పోరాటంలో మట్టిమనుషులే ఉక్కు మనుషులయ్యారు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ

**హైదరాబాద్ (ముషీరాబాద్), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటంలో మట్టి మనుషులే ఉక్కు మనుషులై పోరాడారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం ట్యాంక్‌బండ్‌పై సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రాలతో కూడిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దొరల దౌర్జన్యాలు, దురాచారాలు మితిమీరిన సమయంలో 1931లో కమ్యూనిస్ట్ పార్టీ పోరాటాన్ని ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కాలంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కనుమరుగు చేసేందుకు కుట్ర చేశారని విమర్శించారు. పాఠ్య పుస్తకాలలో తెలంగాణ రైతాంగసాయుధ పోరాట చరిత్ర ఎక్కడా కనిపించదని, రావి నారాయణరెడ్డి పేరులేదని అంటే అప్పుడు ఆయనపేరును పొందు పరిచారని అన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ నిజాంజమీందార్లు, జాంగీర్ దౌర్జన్యాలకు వ్యతి రేకంగా జరిగిన పోరాటంలో 4 లక్షలమంది అమరులయ్యారని గుర్తు చేశారు.

#### నేటి నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, పోరాట కేంద్రాల్లో నేటి నుంచి ఈ నెల 17 వరకు తెలంగాణ రైతాంగ సా యుధ పోరాట వారోత్స వాలను నిర్వహించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. ఈ మేరకు మంగళవారం హైదరా బాద్‌లోని ముగ్ధూమ్ భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో తీర్మానం చేసినట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కార్యదర్శి వర్గం చేసిన తీర్మానాలను ఆయన మీడియాకు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాల్లో భాగంగా మంగళవారం హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.

# అటవీ అమరవీరుల ప్రేరణతో వన్యప్రాణుల సంరక్షణకు ఉద్యమించాలి

### అడవుల నరికివేతను అడ్డుకునేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం

### అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** అడవుల సంరక్షణకై ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అటవీ సంపద పరిరక్షణకు, వన్య ప్రాణుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో శత్రుమూకలతో పోరాడుతూ సైనికులు ప్రాణాలు అర్పిస్తుంటే అటవీ సంపద సంరక్షణకు ఉద్యోగులు ప్రాణాలు అర్పిస్తున్నారని పేర్కొన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్స వం సందర్భంగా అడవుల సంరక్షణకై ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మంత్రి కొండా సురేఖ అటవీ సంపద పరిరక్షణకు, వన్యప్రాణుల సంరక్షణకు అటవీ ఉద్యోగులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. మనిషి జీవితం అడవుల నుంచే ఆరంభమైంది, మానవ పరిణామ క్రమానికి అడవులు సాక్షీభూతంగా నిలిచాయన్నారు. మనిషి ఆదిమ మానవుడి నుంచి ఆధునిక మానవుడిగా రూపాంతరం చెందే క్రమంలో అడవులే ఆలవాలమయ్యాయని గుర్తు చేశారు. తల్లిగా చేరదీసిన అడవులతో మనిషికి ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడిందనీ, ఆ అనుబంధమే పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమించేలా వారిని ప్రోత్స హించిందని పేర్కొన్నారు. ప్రకృతి ప్రేమికులు అడవుల సంరక్షణకు తమ ప్రాణాలను అర్పించిన సంఘటనలు చరిత్రలో ఎన్నో నమోదయ్యాయనీ, అదే స్ఫూర్తితో నేటికీ ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ప్రకృతి ప్రేమికులు అటవీ సంపద రక్షణకు, అడవుల పునరుద్ధరణకు గొప్ప సంకల్పంతో పోరాడుతున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో విధి నిర్వహణలో భాగంగా 22 మంది అటవీ శాఖ సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమనీ, అడవుల సంరక్షణ కోసం వారు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ శాఖను బలోపేతం చేసే దిశగా అవసరమైన ఉద్యోగులు, సిబ్బంది నియామకంపై కసరత్తు చేస్తున్నదనీ, అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా, అడవుల నరికివేతను అడ్డుకునే దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# తెలంగాణలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయం

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**వికారాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అధికార పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో బీజేపీకి సైతం అన్నే సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. వికారాబాద్ జిల్లా గురించి గతంలో ఉన్న నాయకులు అనేక మాటలు మాట్లాడారని, అభివృద్ధి మాత్రం చేయలేదని చంద్రశేఖర్‌రావుతోపాటు అన్న ఒక పార్టీతో తమ్ముడు ఒక పార్టీలో ఉన్న వ్యక్తులు ప్రాంతానికి అన్యాయం చేశారని మండిపడ్డారు. రఘునందన్ హైడ్రా గురించి మాట్లాడితే.. రేవంత్‌రెడ్డికి సపోర్ట్ చేస్తుండని, బీఆర్‌ఎస్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, తాను ఎవరికీ వత్తాసు పలకనని దేశం కోసం ధర్మం కోసం మాట్లాడతానని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీజేపీ గెలిస్తేనే ఈ దేశం క్షేమంగా ఉంటుందని, అందుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించారు. ప్రతి ఒక్కరు వెయ్యి మంది లక్ష్యంగా పెట్టుకుని సభ్యత్వం చేయించాలని తెలిపారు. అనంతరం అనంతగిరిలోని శ్రీ అనంతపద్మనాభ స్వామిని బీజేపీ నాయకులతో కలిసి ఆయన దర్శించుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

# గణేశుని మండపంలో సైబర్ నేరాలపై అవగాహన

### నిర్వాహకులపై టిజిఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రశంసలు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరూ సైబర్ మోసాల బారిన పడుతున్నారు. ఈ మోసాల నుంచి ఎలా బయట పడాలి అనే అంశాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు. వినాయక చవితి ఉత్స వాలలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగిం చేందుకు సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ యువ కిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మండపం డెకరేషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలు సంబంధిత వివరాలను ఫోటోల రూపంలో ప్రచురించారు. టిజిఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ఇందుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ఈ విషయంపై ఆయన ట్వీట్ చేస్తూ సైబర్ నేరాలపై అవగాహన కలిగిస్తూ వినూత్న ఆలోచనతో వినాయక మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం, భక్తి భావంతో పాటు సమాజ హితం ఎంతో ముఖ్యమని ఈ అసోసియేషన్ గుర్తించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. సైబర్ నేరాలు రోజురోజూకూ పేట్రేగి పోతున్నాయనీ, అమాయకులను మోసగాళ్లు మాయమాటలతో కోట్లల్లో కుచ్చు టోపి పెడుతున్నారన్నారు. సమాజం పట్ల బాధ్యతతో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా సజ్జన్నార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# తెలుగు 'జ్ఞానపీఠం' అధిరోహించిన విశ్వనాథ

### జయంతి సభలో కవిసమ్రాట్ విశ్వనాథ కవితావైభవాన్ని ఆవిష్కరించిన వక్తలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 10, ప్రభాత వార్త:** తెలుగునాట తొలి జ్ఞానపీఠ అవార్డుగ్రహీత కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అని వక్తలు కీర్తించారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ మాడ్గుల ప్రఫుల్ల రచించిన 'శ్రీమద్రామాయణ కల్ప వృక్షము-రసాను శీలనము' గ్రంథావిష్కరణ సభ మంగళవారం సాయంత్రం నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో దర్శనం సంపాదకులు మరుమాముల వెంకటరమణశర్మ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా మహామహోపాధ్యాయ ప్రాచార్య శలాక రఘునాథశర్మ, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త వల్లూరి రామచంద్రమూర్తి హాజరై ఈ ఆధ్యాత్మిక గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. 'శ్రీమద్రామాయణ కల్పవృక్షము-రసానుశీలనము' సత్యాన్వేష గ్రంథం ఇది అన్నారు. నిర్గుణో పాసనతో గ్రంథ రచనను ప్రారంభించారన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాన్ని చదవాలన్నారు.

గౌరవ అతిథులుగా ఆధ్యాత్మికవేత్త, రచయిత డాక్టర్ అనంతలక్ష్మి, శృంగేరి ఆస్థాన పౌరాణికులు డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి, శతావధాని డాక్టర్ పాలపర్తి శ్యామలా నంద ప్రసాద్, విఖ్యాత పౌరాణికులు మల్లాది రామ నాథశాస్త్రి, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ మనవడు విశ్వనాథ సత్యనారాయణ, విశ్వనాథ రచనల పరిశోధకులు ఆచార్య ఎన్.వేణు విశ్వనాథ కవితా వైభవాన్ని వివరించారు. ప్రాచార్య పద్మావతమ్మ, శంకరమఠం ధర్మాధికారి కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రంథాన్ని మరుమాముల దత్తాత్రేయ శర్మ నిర్వహించారు. కార్యక్రమంలో అనంతపురం శంకరమఠం మేనేజర్ మడకశిర శ్రీకం సత్యప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో ప్రొఫెసర్ మాడ్గుల ప్రఫుల్ల రచించిన 'శ్రీమద్రామాయణ కల్పవృక్షము-రసానుశీలనము' గ్రంథాన్ని ఆవిష్కరించిన దృశ్యం. చిత్రంలో ఆచార్య శలాక రఘునాథశర్మ, ఎన్. అనంతలక్ష్మి, ఎం.వెంకటరమణశర్మ, ఆచార్య ఎస్.వేణు, ఎన్.అనంతకృష్ణ తదితరులు

# హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు


### ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులపై ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం: బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని, తీర్పును స్వాగతిస్తున్నామని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి వేసిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు నాలుగువారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించిందన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని గతంలో కోర్టులో పిటిషన్ వేశామన్నారు. ఈ సందర్భంగా అనర్హత పిటిషన్లను వెంటనే స్పీకర్ ముందు ఉంచాలని స్పీకర్ కార్యదర్శిని ఆదేశిస్తూ నాలుగు వారాల్లో తేల్చాలంటూ తీర్పునివ్వడం ప్రజాస్వామ్యంలో చారిత్రాత్మకమైందన్నారు. హైకోర్టు తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ తీర్పును స్వాగతించడం మంచి పరిణామం అన్నారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్‌రెడ్డికి, ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే దృషికి తీసుకెళ్లి తీర్పును గౌరవించేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి పిసిసి చీఫ్‌గా ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు పార్టీ మారితే వారి ఇళ్ల ముందుకు చావు డప్పు కొట్టమన్నారు. ఆయనే ఇప్పుడు ఇతర పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో అనైతికంగా చేర్చుకుంటున్నారు. ఇది ఎవంత వరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ఆర్ఆర్ కాంగ్రెస్ అనేలా ఉంది. ఏఐసిసి నిర్ణయానికి విరుద్దంగా ఆర్ఆర్ కాంగ్రెస్ నడుచుకుంటున్నట్లుగా అన్పిస్తుందన్నారు. పిఏసి చైర్మన్ విషయంలో సంప్రదాయాలకు విరుద్ధంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తుందన్నారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పద్దుల కమిటీ, ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతి పైసా గురించి, తప్పుడు లెక్కల గురించి ప్రశ్నించే పిఏసి కమిటీ. ఎప్పుడు కూడా ప్రతిపక్షానికి ఇవ్వడం జరుగుతుందని, కానీ ఆ ఆనవాయితీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోవడం సబబు కాదన్నారు. ఇది రాజ్యాంగ విరుద్దం అన్నారు.

హైడ్రా ఆరంభ శూరత్వమే తాము ముందుగానే చెప్పామని, కావాలనే హైడ్రా కోరలను ముఖ్యమంత్రి పీకేశారన్నారు. కుటుంబ ప్రెషన్స్, ఓవైసికి భయపడి హైడ్రాపై సిఎం వెనక్కి తగ్గారు. హైడ్రా వెనుక వందల కోట్లు చేతులు మారాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దినదినగండంగా మారిందన్నారు.

# అక్రమ ఔషధాల తయారీపై డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అక్రమ ఔషధ తయారీపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు నిర్వహించారు. మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలో నిర్వహించిన దాడుల్లో ఎలాంటి అనుమతి లేకుండా తయారు చేస్తున్న రూ.65,000 విలువైన గ్లైకోరిల్ కాఫ్ సిరప్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు ఐడిఎ కూకట్‌పల్లిలో నిర్వహించిన దాడుల్లో ఎలాంటి అనుమతి లేకుండా గ్లైకోరిల్ కాఫ్ సిరప్‌ను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ డ్రగ్‌ను అధికారికంగా తయారు చేయడానికి డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి లైసెన్స్ పొందిన వారు మాత్రమే అర్హులు కాగా నిబంధనలకు విరుద్ధంగా తయారు చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు 100 మి.లీ.ల 635 గ్లైకోరిల్ కాఫ్ సిరప్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులు ప్రశాంత్ నగర్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్ శ్రీబిందు, కూకట్‌పల్లి డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సహజ ఆధ్వర్యంలో జరిగాయి. కాగా అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ఔషధాలు తయారు చేసినా వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ విబి కమలాసన్ రెడ్డి హెచ్చరించారు.



## రక్తదానానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** యువత స్వచ్ఛందంగా బ్లడ్ డొనేషన్‌కు ముందుకు రావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో 180వ వరల్డ్ వైఎంసిఎ మూవ్‌మెంట్, 100వ ఇండియాస్ ఒలింపిక్ జర్నీని పురస్కరించుకుని వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్, లయన్స్ క్లబ్ ఇంట ర్నేషనల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో థలసీమియా, క్యాన్సర్, హెచ్ఐవి బాధితుల కోసం ఈనెల 14న నిర్వహించనున్న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో స్వచ్ఛందగా బ్లడ్ డొనేషన్ చేయడానికి యువత ముందుకు రావాలనీ, దీని ద్వారా థలసీమియా, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఎంతగానో మేలు చేసినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహణ కన్వీనర్ సుజీవ్, జవహర్ కెన్నడి, డా.నవీన్, డా.జాసన్, జేమ్స్, డేవిడ్ పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

## యూట్యూబ్, సోషల్ మీడియా లేకపోతే మీ గెలుపెక్కడిది?

### షాద్‌నగర్‌లో సిఎం రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్య

**షాద్‌నగర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి యూట్యూబర్లు, సోషల్ మీడియా తీరుపై అసహనంతో మాట్లాడుతున్నారని, వాటిని అడ్డం పెట్టుకునే అధికారంలోకి వచ్చారన్న విషయం మరిచిపోరాదని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం ఆయన జడ్చర్ల వెళ్తూ.. షాద్‌నగర్‌లో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. యూట్యూబర్లపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రభుత్వ బండారాన్ని బయటపెడుతున్న సోషల్ మీడియా రంగాలను తట్టుకోలేక వాటిపై అక్కసుతో మాట్లాడడం భావ్యం కాదని హితవు పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ సహకార ఛైర్మన్ రాజా వరప్రసాద్, షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఉంటున్న నైజీరియన్ పట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** దేశంలో అక్రమంగా వుంటూ అసాంఘీక కార్యకలాపాల కు పాల్పడుతున్న నైజీరియాకు చెందిన ఇకేజి ఇన్నోసెంట్ ఎం దుకా (56) అనే వ్యక్తిని హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎండుకా 2009లో భారత్‌లోకి టూరిస్ట్ వీసాపై ముంబాయి వచ్చి కొంతకాలం స్రాప్ వ్యాపారం చేశాడు. అనంతరం 2014లో తమిళనాడుకు మకాం మార్చి టీ షర్ట్‌ల వ్యాపారం చేసి ఈ ఏడాద హైదరాబాద్‌కు వచ్చాడు. నగరం లోని పంజాగుట్టలో ఇతను అక్రమంగా వుంటున్న విషయాన్ని పోలీసులు తెలుసుకుని అరెస్టు చేశారు. ఇతని వద్ద వున్న పత్రాలను పరిశీలించి అన్నీ తప్పుడువని తేల్చారు. నిందితుడిని బలవంతంగా నైజీరియాకు ముంబాయి మీదుగా తరలించారు. దీనిపై ఢిల్లీలోని నైజీరియా దేశ రాయబార కార్యాలయానికి సమాచారం అందించారు. ఇ టువంటి వ్యక్తులు ఇంకా ఎవరైనా వుంటే పోలీసులకు సమాచారం అందించాలని నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ డిసిపి సుధీంద్ర కోరారు.

## కెసిఆర్, కెటిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే సకలజనుల రిపోర్టు బయటపెట్టాలి

### రూ.150 కోట్లు సిఎం రిలీజ్ చేస్తే రెండునెలలలో కులగణన పూర్తి: పిసిసి మాజీ అధ్యక్షుడు విహెచ్



మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సకల జనుల సర్వే రిపోర్టును కెటిఆర్, కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బయటపెట్టాలని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ సకల జనుల రిపోర్టును చీఫ్ సెక్రటరీకి ఇవ్వాలని ఆయన కోరారు. విహెచ్ మాట్లాడుతూ కులగణన వెంటనే ప్రభుత్వం ప్రారంభించాలని ఆయన సూచించారు. సిఎం రూ.150కోట్లు కేటాయించితే బిసి కులగణన రిపోర్టు రెండు నెలలలోవస్తుందని ఆయన వివరించారు. బిసి కులగణన కంప్లీట్ అయ్యాక సర్పంచ్ ఎన్నికలు వస్తే బడుగులకు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం సకల జనుల సర్వే చేసింది కానీ ఇప్పటివరకు అ రిపోర్టును బయటపెట్టలేదు. బిసి గణనకు ఆ రిపోర్టు ఇస్తే ఉపయోగపడుతుంది. బిసి కులగణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని విహెచ్ అన్నారు. మూడు నెలలో కులగణన రిపోర్టు ఇవ్వాలని కోర్టుకూడా చెప్పింది అని హన్మంతరావు గుర్తుచేశారు. బిసి కమీషన్ వచ్చింది 90శాతం ప్రజలకున్యాయంచేయాలనేది రాహుల్‌గాంధీ భావన అని విహెచ్ వివరించారు. కులగణ కోసమే దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ పాదయాత్ర చేశారని ఆయన అన్నారు.

# మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌కు ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్

## 14, 15 తేదీల్లో మూడోరౌండ్ పోటీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 :** దేశంలో తొలిసారిగా చెన్నైలో నైట్‌రేస్‌తో రేసింగ్ ప్రియులను అలరించిన ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్‌ఎఫ్) మూడోరౌండ్‌కోసం తిరిగి మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌కు తిరిగివస్తుంది. ఐఆర్‌ఎస్‌లో భాగంగా ఈనెల 14,15 తేదీల్లో ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్‌ఎల్), ఫార్ములా 4ఇండియన్ ఛాంపియన్‌షిప్ (ఎఫ్4ఐసి) మూడో రౌండ్‌పోటీలు జరగనున్నాయి. గతవారం చెన్నైలో నైట్‌స్ట్రీట్ సర్క్యూట్ రేస్ విజయవంతంగా నిర్వహించిన ఉత్సాహంతో మూడోరౌండ్‌లో ఆరుజట్లు, డ్రైవర్లు , అభిమానులకు మరింత వినోదాన్ని అందించేందుకు సిద్ధమువుతన్నారు. పదునైన ములుపులతో 3.7 మీటర్లు విస్తరించిన మద్రాస్ ఇంటర్నేషల్ సర్క్యూట్ చెన్నైలోని ఇరుంగట్టుకోట్టైలో ఉంది. దేశంలోని మోటార్‌స్పోర్ట్స్ అభిమానులను అలరించాలన్నదే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామం కొండారెడ్డిపల్లి

## మోడల్ సోలార్ విలేజ్‌గా చేసేందుకు ప్రక్రియ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 10:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా చేసేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు మంగళవారం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ,నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బి.సంతోష్,రెడ్కో వీసీ ఎండీ అనిల,సంస్థ డైరెక్టర్ (కమర్షియల్) కె.రాములు,ఇతర శాఖల ముఖ్య అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటిస్తూ పలువురు గ్రామస్థులతో, రైతులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ ఈ పైలట్ ప్రాజెక్ట్ వివరాలు తెలియజేశారు. గ్రామంలో దాదాపు 499 గృహ వినియోగ దారులు, 66 వాణిజ్య వినియోగ దారులు, 867 వ్యవసాయ వినియోగ దారులు, ఇతర కేటగిరీలతో కలుపుకుని మొత్తం 1451 వినియోగదారులు ఉన్నారు. ఈమోడల్ ప్రాజెక్ట్ అమలు చేయడం కోసం మంగళవారం నుంచి గ్రామంలో ఇంటింటి సర్వే మొదలు పెట్టారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి డిపిఆర్,తదుపరి ప్రక్రియ జరగనుంది.



ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు దంపతులకు ఆచార్య జీవియస్ సాహితీ పురస్కారం ప్రదానం చేస్తున్న రమణాచారి, వరప్రసాదరెడ్డి, చెన్నయ్య, శ్రీసౌమ్య తదితరులు

# పెద్దలను గౌరవించుకోవడమే మానవ జీవితానికి సార్థకత: డా. కె.వి.రమణాచారి

## లక్ష్యసాధనలో వెనుకంజ వేయరాదు : చాగంటి కోటేశ్వరరావు

### చాగంటికి ఆచార్య జీవియస్ సాహితీ పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** ప్రతీకుటుంబం తమ ఇంటిపెద్దలు తల్లిదండ్రులు, అమ్మమ్మ నానమ్మ తాతగార్లు తప్పకుండా గౌరవించుకోవడమన్న గొప్పదని, మానవత్వానికి, మనిషికి సార్థకతను చేకూరుస్తుందన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ఈ కార్యక్రమం ఆదిశగా సాగుతూ తరతరాలకు స్ఫూర్తినిస్తూ దోహదపడుతుందన్నారు. ధ్రువం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య సభాసమన్వయ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథి పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి, ఆత్మీయ అతిథులు డా. ముక్తేవిభారతి, సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీసౌమ్య వారణాసి తదితరులతో కలిసి చాగంటి కోటేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించి ఆచార్య జీ.వి.సుబ్రహ్మణ్యం సాహితీ నగదు పురస్కారం జ్ఞాపిక ప్రదానం చేశారు. అనంతరం ఆచార్య సి.మృణాళినిని సత్కరించి సుశీలా సుబ్రహ్మణ్యం సారస్వత నగదు పురస్కారం జ్ఞాపిక ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం కావిస్తూ తాను భౌతికంగా జీ.వి.సుబ్రహ్మణ్యంను చూడక మాట్లాడకపోయినా ఆయన వ్రాసిన పుస్తకాలు చదివానని, జీవితంలో లక్ష్యసాధనకు పరిశ్రమించారో విన్నానని, ఆ మహనీయుని ఆశీర్వచనంగా సాహితీ పురస్కారం అందుకున్నానన్నారు. చాగంటి వారు ప్రచవనాన్ని కొనసాగిస్తూ సహనమంటే ఒకలక్ష్యాన్ని పెట్టుకొని సాధించడానికి చేసే ప్రయత్నంలో ఎక్కడా ఎదురుదెబ్బలకు అధైర్యపడకుండా ముందుకు వెళ్లాల్సిన లక్షణమన్నారు.

# శాసనసభ నిబంధనల ప్రకారం పిఎసి చైర్మన్ నియామకం

## నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి

### బిఆర్‌ఎస్ నేతలకు మంత్రి శ్రీధర్‌బాబు హెచ్చరిక

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** శాసనసభ నిబంధనల ప్రకారం పిఎసి చైర్మన్‌ను నియామకం చేశామని,అరెకపూడి గాంధీ స్వయంగా బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన వ్యక్తినని క్లారిటీ ఇచ్చారని శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమలు,ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు వివరించారు. అసెంబ్లీ ఆవరణలో సిఎల్‌పి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్పీకర్‌ను బిఆర్‌ఎస్ నేతలు అవమాన పరిచేలా మాట్లాడటం సరికాదని హితవు చెప్పారు. రాహుల్‌గాంధీ పై విమర్శలు చేసే బిఆర్‌ఎస్ నేతలు నోరు అదుపులోపెట్టుకోవాలని హెచ్చరించారు. వ్యక్తులపై భిన్నాభిప్రాయలు ఉన్నప్పటికి ప్రతి ఒక్కరూ వ్యవస్థలను గౌరవించాల్సిందే అని ఆయన అన్నారు.పిఎసి చైర్మన్ నియామకం విషయంలో బిఆర్‌ఎస్ విమర్శలు ఆయన తిప్పికొట్టారు. ప్రజాపద్దుల కమిటి చైర్మన్‌గా నియామకమైన అరికెపూడి గాంధీ స్వయంగా తాను ప్రతిపక్ష ఎమ్మెల్యేను అని చెపుతున్నారని బిఆర్‌ఎస్ నేతలకు పిఎసి చైర్మన్‌తో అభిప్రాయభేదాలు వుంటే తమకేం సంబంధమని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ హయాంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్‌కు కాకుండా పిఎసి పదవి ఎవరికి ఇచ్చారో అందరు చూశారని ఆయన గుర్తుచేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు బిఆర్‌ఎస్ నేతల మాటలు ఉన్నాయని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

# మా ఇంట్లోని బంగారు నగలు చోరీ

## పుస్తెలతాడు, గాజులు, హార్డ్‌డెస్క్ పోయాయని పోలీసులకు లావణ్య ఫిర్యాదు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** సినీహీరో రాజ్‌తరుణ్–లావణ్య కేసులో మరో ట్విస్ట్ తెరపైకి వచ్చింది. మంగళవారం లావణ్య నార్సింగి పోలీసుస్టేషన్‌కు వచ్చి తన ఇంట్లోని రూ.12.లక్షల విలువైన బంగారు నగలు, హార్డ్‌డెస్క్ చోరీకి గురయ్యాయని ఫిర్యాదు చేశారు. లావణ్య మీడియాతో మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం జైలుకు వెళ్లానని, అప్పటి నుంచి తన ఇంటిలోని బీరువా తాళాలు రాజ్‌తరుణ్‌తోనే ఉన్నాయని, మూడు రోజుల క్రితం ముంబయికి వెళ్లి అతడి వద్ద నుంచి తాళాలు తీసుకు వచ్చానని తెలిపారు. బీరువా తెరిచి చూస్తే పుస్తెలతాడు, నాలుగు బంగారు గాజులు, చైన్, కమ్మలు, ఉంగరాలు, హార్డ్‌డెస్క్, ఇంటి డాక్యుమెంట్ కూడా కనిపించలేదని, అందుకే నార్సింగి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. నేను జైలులో ఉన్న సమయంలో మా ఇంటికి మాల్వీమల్హోత్ర వచ్చిందని, మూడురోజులపాటు నా ఇంట్లో ఉందని, నా బంగారాన్ని ఆమెనే ఎత్తుకెళ్లినట్లు అనుమానం ఉందని తెలిపింది. రాజ్‌తరుణ్, మాల్వీ మల్హోత్ర ఇద్దరు ముంబయిలో ఒకే ఇంట్లో ఉన్నారని తెలిపింది. నా రాజ్‌తరుణ్ నాకు కావాలని మా అసోసియేషన్‌ను ఆశ్రయిస్తానని లావణ్య వివరించింది.

# కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### సంచలనాత్మకంగా రూపొందించిన డా. అలేఖ్య చాకలి ఐలమ్మ నృత్యరూపకం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ధీశాలి, వీరనారీమణి చాకలి ఐలమ్మ స్ఫూర్తి అన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి గడీకంచెను బద్దలుకొట్టి ప్రజాభవన్‌కు జ్యోతి రావుఫులే, చేనేత విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్‌బాపూజీ పేరుపెట్టామని, నగరంలో కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరుపెట్టనున్నట్లు హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఐలమ్మ మనవరాలు శ్వేతను తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తామన్నారు. తెలంగాణ ప్రజల తెగువ పోరాటపటిమను చాటిచెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ జీవితచరిత్రను తొలిసారిగా డా. అలేఖ్యపుంజాల చాకలి ఐలమ్మగా భారతీయ శాస్త్రీయ సంప్రదాయ కూచిపూడి, జానపద నృత్యశైలిలో ప్రదర్శించిన చాకలి ఐలమ్మ నృత్యరూపకం ప్రదర్శనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రదర్శనను ఆసాంతం తిలకించి అభినందించి ప్రసంగించారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే ప్రధానమంత్రులుగా ఇందిరాగాంధీ, పి.వి.నరసింహా రావులు భూసంస్కరణలు అమలుచేశారని గుర్తుచేశారు. భూమి పేదల ఆత్మగౌరవం, జీవన ఆధారమని, ఐలమ్మ ప్రేరణతో ధరణిని కట్టుదిట్టంగా అమల్లోకి తెచ్చి పేదల భూములు కాపాడుతున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, విప్ ఆది శ్రీనివాస్, సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, ఎ.కోదండరెడ్డి, దేవాదాయశాఖ కమిషనర్ శైలజ, పర్యాటకశాఖ ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, డా. కంచె ఐలయ్య, ఐలమ్మ మునిమనువరాలు శ్వేత తదితరులు పాల్గొని తెలంగాణ ముద్దుబిడ్డ చాకలి ఐలమ్మకు ఘననివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ ధీశాలి, వీరవనిత చాకలి ఐలమ్మ జీవితవృత్తాంతాన్ని తొలిసారి కూచిపూడి నృత్యరూపకంగా తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ప్రతిష్టాత్మక జాతీయ కళావేదిక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళవారం 7గంటల నుండి తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ప్రముఖ నాట్యగురువు, కళాతపస్వి డా. అలేఖ్య పుంజాల బృందం కలిసి అద్భుతంగా ప్రదర్శించారు. ఆధునిక సామాజిక పరిణామానికి, భూపోరాటానికి నాందిపలికిన మహిళ చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ నృత్యరూపకంలో ఐలమ్మ పాత్రను అలేఖ్య పుంజాల పోషించారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని స్మరించుకొంటూ తిరుగులేని ఆమె పోరాట పటిమ, వీరత్వం, ధైర్యస్ఫూర్తిని, సమాన హక్కులు, అవకాశాల కోసం పోరాటంలో చేసిన కృషిని, ఆమె వారసత్వ సామాజిక న్యాయం, సాధికారత కోసం చేసిన ప్రయత్నాలను ముందుతరాలకు అందించే దిశగా ప్రదర్శింపబడిన చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్యరూపకం ప్రముఖ సినీగేయ రచయిత డా. వడ్డేపల్లికృష్ణ రచించగా వి.బి.ఎస్.మురళి బృందం సంగీతం అందించగా చాకలి ఐలమ్మ జీవితచరిత్రను నృత్యరూపకంలో తిలకించిన అశేషప్రేక్షకులు జోహార్ ఐలమ్మ, ఐలమ్మ అమర్‌హై అని రవీంద్రభారతి మార్మోగించారు.



సభలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్క, పొన్నం ప్రభాకర్, డి.శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వి.హనుమంతరావు తదితరులు

# మెగా కృష్ణారెడ్డి రూ.5 కోట్ల విరాళం, లలితా జ్యుయెలర్స్ రూ.కోటి.. సియెంట్ కంపెనీ రూ.కోటి.. దిల్‌రాజు రూ.25 లక్షలు





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 10:** సిఎం సహాయనిధికి విరాళాల వెల్లువ కొనసాగుతున్నాయి. సిఎం సహాయ నిధికి మెగా కృష్ణారెడ్డి రూ.5కోట్ల విరాళం అందజేశారు. మంగళవారం సాయంత్రం సిఎం రేవంత్‌రెడ్డిని స్వయంగా కలిసి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా పాల్గొన్నారు. సిఎం సహాయ నిధికి లలితా జ్యువెలర్స్ అధినేత కిరణ్ రూ.కోటీ విరాళం అందజేశారు. సిఎం రేవంత్‌ను స్వయంగా కలిసి చెక్‌ను అందజేశారు.సిఎం సహాయ నిధికి మైత్రా ఎనర్జీ గ్రూప్,అక్షిత్ ట్రీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్లు విక్రం కైలాస్,రవి కైలాస్ రూ.కోటీ విరాళం అందజేశారు. సిఎం సహాయ నిధికి సియెంట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం రూ.కోటీ విరాళం అందజేసింది. సిఎం రేవంత్‌కు స్వయంగా చెక్‌ను అందజేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎంతో పాటు,మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొన్నారు. సిఎం సహాయనిధికి సినీ నిర్మాత దిల్‌రాజు రూ.25లక్షల విరాళం అందజేశారు. సిఎం రేవంత్‌రెడ్డిని స్వయంగా కలిసి చెక్‌ను అందజేశారు.

# రూ.6.85 లక్షల కోట్ల రుణభారంతో సతమతం

## స్థూలపన్ను ఆదాయంలో రాష్ట్రాలకు తక్కువే

### సమాంతర విభజన సూత్రాన్ని సవరించాలి

### 16వ ఫైనాన్స్‌కు ఆర్థికమంత్రి విక్రమార్క విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు ఇచ్చే వాటాను పెంచాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచిం చారు. ఇందులో భాగంగా అదనంగా కేంద్ర పన్నుల ఆదాయంలో రాష్ట్రాలకు ఇచ్చే వాటా 41 శాతం నుండి 50 శాతానికి పెంచాలని కోరారు. హైదరాబాద్ ప్రజా భవన్‌లో మంగళ వారం చైర్మన్ డాక్టర్ అరవింద్ పనగారియా నేతృత్వంలో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఆర్థిక వృద్ధిలో వేగంగా అడుగులు వేస్తున్నప్పటికీ, గత ఆర్థిక సంవత్సరాంతానికి రూ.6.85 లక్షల కోట్లకు పైగా రుణ భారంతో సతమత మవుతున్నామని తెలిపారు.

దీంతో రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాలు తీర్చేందుకు మళ్లించాల్సి వస్తోందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అసమాన వృద్ధి నమోదవుతోందని, తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నప్పటికకీ సంపద, ఆదాయ పంపిణీలో పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఈ అసమానతలను పరిష్కరించే విషయంలో పురోగతి నెమ్మదిగా ఉందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్రం మౌలిక సదుపాయాలు, సంక్షేమంపై గణనీయమైన నిధులను వినియోగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఉచితాలని తప్పుగా చెప్పబడే కొన్ని సంక్షేమ కార్యక్రమాలు, రైతు భరోసా, పంట రుణాల మాఫీ, ఆహార సబ్సిడీ వంటివి బలహీన వర్గాలకు ఆర్థిక స్థిరత్వం, సామాజిక భద్రతను కలుగ చేసే పెట్టుబడులనేది గుర్తించాలన్నారు. ఇదే సమయంలో ఏళ్ల తరబడి రాష్ట్రాలతో పంచుకోని సెస్‌లు, సర్‌చార్జీలు కేంద్రానికి పెరిగాయని, అయితే మొత్తం స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాలు తక్కువ వాటాను కలిగి ఉన్నాయన్నారు. ఈ పన్నుల వాటాను పెంచడం వల్ల రాష్ట్రాలు సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడంతో పాటు, మౌలిక సదుపాయల అంతరాలను పరిష్కరించడానికి, స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడానికి వసరమైన ఆర్థిక బలాన్ని ఇస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ్ ఝూ, అన్నీ జార్జ్ మాధ్యూ, డాక్టర్ మనోజ్ పాండా, డాక్టర్ సౌమ్య క్రాంతి ఘోష్‌తో పాటు, రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం గ్యాస్ ఖర్చు రోజుకు ఐదు రూపాయలే!

## కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పురీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం ద్వారా వంటగ్యాస్‌పై ప్రజలు చేసే ఖర్చు భారీగా తగ్గిందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ వెల్లడించారు. ఈ పథకం లబ్ధిదారులు ఒక్కరోజు వంటగ్యాస్ కోసం రూ.5 మాత్రమే ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఉజ్వల యోజన పథకం పరిధిలోకి రాని వ్యక్తులు మాత్రం రోజుకు దాదాపు రూ.12 ఖర్చు చేస్తున్నారని తెలిపారు. భారత్‌లో ఎల్‌పిజి కనెక్షన్ల సంఖ్య 2014లో 14 కోట్లు ఉండేదని, ప్రస్తుతం 33 కోట్లకు చేరుకుందని మంత్రి అన్నారు. ఉజ్వల యోజన పథకాన్ని అమలు చేయడం ద్వారానేఇది సాధ్యమైందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు బొగ్గు, కట్టెలు వంటి సంప్రదాయ ఇంధనాలపై ఆధారపడడం తగ్గించారని, దీంతో వారి ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతున్నాయని అన్నారు. ఉజ్వల లబ్ధిదారులకు రూ.500కు ఎల్‌పిజి సిలిండర్‌ను అందిస్తున్నాం. దీని ద్వారా ఒక కుటుంబం వంట చేసుకోవడానికి ఒకరోజు గ్యాస్ ఖర్చు రూ.5 అవుతుంది. కానీ ఈ పథకం కిందకు రాని వారు సాధారణ సిలిండర్ వాడటం వల్ల రోజుకు దాదాపు రూ.12 ఖర్చు చేయాల్సి వస్తోంది అని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ఎల్‌పిజి ధరల అంశాన్ని రాజకీయం చేస్తున్నారని హర్దీప్‌సింగ్ పురీ విమర్శించారు. ఇప్పుడు సిలిండర్ల ధరలపై రాజకీయ దుమారం రేపుతున్న ప్రతిపక్షాలు వారి పాలనలో ప్రజలకు సిలిండర్లే ఇవ్వలేదనే అంశాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన వంట ఇంధనాన్ని అందిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం ప్రజలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.

# అరకు నుంచి ముంబయికి గంజాయి అక్రమ రవాణా

## నగరంలో పట్టుబడిన అంతర్రాష్ట్ర ముఠా..

### రూ.కోటి విలువైన సొత్తు సీజ్

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** అరకు నుంచి ముంబాయికి గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుంచి 254కేజీల గంజాయితోపాటు రెండు కార్లు, ఏడు సెల్‌ఫోన్లు, ఒక నాటుతుపాకి,11బుల్లెట్లు, 3,700నగదును స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం సాయంత్రం గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అరకు నుంచి నగరం మీదుగా ముంబాయికి గంజాయి రవాణా అవుతుందన్న విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సైబరాబాద్ పోలీసులు అలర్ట్ అయ్యారు. రాజేంద్రనగర్ ఎస్ఓటి, శాంతిభద్రతల పోలీసులు రెండు టీమ్‌లుగా ఏర్పడి రాజేంద్రనగర్ సమీపంలోని రింగురోడ్డు వద్ద కాపుకాశారు. రింగురోడ్డు పైనుంచి వచ్చిన స్మగ్లర్లు రాజేంద్రనగర్ వద్ద సర్వీసురోడ్డుకు చేరుకొని రెండు కార్లలో గంజాయి పాకెట్లు ఒకదాని నుంచి మరో కార్లోకి మారుస్తుండగా దాడిచేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుచేసిన పోలీసులు వారివద్దనున్న సొత్తును స్వాధీనం చేసుకొని మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

**కాల్పులు జరుగలేదు:డిసిపి**

నిందితుడు సచిన్‌సింగ్ ఒక పిస్టల్‌ను కలిగివున్నాడని,అతనివద్ద పాయింట్ 32ఎంఎం నాటు తుపాకీతోపాటు 11 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నామని నిందితులను అదుపులోకి తీసుకున ౖ సందర్భంలో ఎలాంటి కాల్పులు జరుగలేదని తెలిపారు. ఈఘటనలో నిందితులకు పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లుగా వస్తున్నవి పుకార్లు మాత్రమేనని వివరణ ఇచ్చారు.

# టిజిఆర్టీసీలో కార్మిక సంఘాలను అనుమతించాలి

## ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టియుసి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** టీజీ ఆర్టీసీలో యూనియన్లను అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఎస్‌డబ్ల్యుయు, ఐఎన్‌టి యుసి డిమాండ్ చేశాయి. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి చేసిన విజ్ఞప్తిలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు గడచినప్పటికీ ఒక్క రూపాయి ఖర్చు లేని ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమైందని పేర్కొన్నారు. దీనికి తోడు ఆర్టీసీలో యూనియన్లను అనుమతించక పోవడంతో పాటు కార్మికులను రెచ్చగొట్టే విధంగా పాత వారి స్థానంలో కొత్త వారిని తీసుకోవాలని ఈనెల 2న ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘాల కాలపరిమితి 2018ననే ముగిసినందున ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే, 2013 వేతన సవరణ బాండ్లు డబ్బులు వినాయక చవితికి ముందుగా చెల్లించడం కార్మికులకు సంతోషాన్ని కలిగిస్తోందనీ, అయితే డ్రైవర్లకు చెల్లించి కండ క్టర్లకు చెల్లించకపోవడం విచారకరమన్నారు. ఈ వైఖరి వల్ల డబ్బులు రాని కార్మికులు ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తానికి అవకాశమున్న దృష్ట్యా ఆ డబ్బులు చెల్లించాలన్నారు.

# మూడు నెలల్లో బిసి కులగణన నివేదిక ఇవ్వండి

## రాష్ట్ర సర్కార్‌కు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** మూడు నెలల్లో తెలంగాణలో బిసి కుల గణన చేసి నివేదికను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిసి కులగణనపై దాఖలైన పిటీషన్‌ను హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ మంగళవారం విచారించింది. పిటీషనర్ తరపున ఎన్ శ్రీనివాసయాదవ్ వాదనలు వినిపించారు. అనంతరం ఈ సందర్భంగా రాష్ట్రంలో బిసి కుల గణనను త్వరిత గతిన పూర్తి చేసి నివేదికు రూపొందించాలని ధర్మాసనం స్పష్టం స్పష్టం చేస్తూ ఈ పిటీషన్‌పై విచారణను ముగించింది. కాగా రాష్ట్రంలో బిసి కుల గణన చేపట్టేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బిసి కుల గణన పూర్తిన తర్వాత వాటి లెక్కలు తేలిన తదుపరే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా ఇటీవల రాష్ట్ర బిసిఇ కమిషన్ నూతన చైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియమించింది.

## 'హైడ్రా'కు ప్రత్యేకంగా

# 15మంది సిఐలు, 8 మంది ఎస్‌ఐలు నియామకం

## డిజిపి కార్యాలయం కీలక ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 10:** చెరువుల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రాకు ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 15 సిఐ స్థాయి, 8 మంది ఎస్‌ఐ స్థాయి పోలీసు అధికారులను కేటాయించింది. ఈ మేరకు డిప్యూటేషన్‌పై ఆదేశాలు ఇస్తూ డిజిపి కార్యాలయం మంగళవార ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం చెరువులను కబ్జా చేసిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా పరిశీలిస్తూ కూల్చి వేయిస్తున్నారు. ఈ సిబ్బంది కేటాయింపుతో ఆక్రమణల తొలగింపు వేగవంత కానున్నాయి. హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలో హైడ్రా తన వ్యూహాన్ని మార్చుకుంది. చెరువుల ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్లపై రీసర్వే చేసి కొత్తగా మార్క్ చేశాకే కూల్చివేతలకు దిగబోతుంది. ఇప్పటికే శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న వారి జోలికి వెళ్లబోమని హైడ్రా ప్రకటించింది. కొత్తగా నిర్మించే అవాసాల కూల్చివేతలకు సంబంధించి బిల్డర్ల ద్వారా బాధితులకు పరిహారం ఇప్పించేలా అండగా ఉండాలని నిర్ణయించుకుంది.



ఖైరతాబాద్ గణేశ విగ్రహం వద్ద పూజల అనంతరం మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో సెంట్రల్ జోన్ డిసిపి అక్షాంక్ష్ యాదవ్ తదితరులు

# ఖైరతాబాద్ గణేశ విగ్రహానికి కొత్వాల్ ఆనంద్ పూజలు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ ఆనంద్ మంగళవారం నాడు ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు స్వాగతం పలికి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆనంద్ మాట్లాడుతూ హైదరాబాద్ చరిత్రలో ఖైరతాబాద్ గణేష్ విగ్రహానికి ఒక ప్రత్యేక చరిత్ర వుందని అన్నారు. ఈసారి నిమజ్జనం రోజున ఉదయం ఆరున్నర గంటలకు ఊరేగింపు మొదలవుతుందని, అంతకు ముందే ప్రత్యేక పూజలు పూర్తవుతాయని ఆయన తెలిపారు. ఈ విగ్రహ నిమజ్జనం మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు పూర్తవుతుందని ఆనంద్ తెలిపారు. దీనివల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాల నిమజ్జనం మరింత సాఫీగా జరిగే ందుకు ఆస్కారం వుంటుందని ఆయన తెలిపారు.అనంతరం పాతబస్తీలోని దక్షిణ మండల డిసిపి కార్యాలయాన్ని కొత్వాల్ ఆనంద్ సందర్శించారు.

# నేర విశ్లేషణ మాడ్యూల్ అభివృద్ధిలో తెలంగాణ పోలీసు శాఖకు కేంద్ర హోంశాఖ అవార్డు

## అమిత్‌షా నుంచి జ్ఞాపికను అందుకున్న సిఎస్‌బి డిజి శిఖాగోయల్



**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు విభాగానికి మరో ప్రతిష్టాత్మకమైన అవార్డు వరించింది. నేరగాళ్ల భరతం పట్టే క్రమంలో "నేర విశ్లేషణ మాడ్యూల్ అభివృద్ధి" పై రాష్ట్ర పోలీసులు సాధించిన ప్రగతికిగానూ కేంద్రం ప్రత్యేకంగా అవార్డును అందించింది. దేశ రాజధాని ఢిల్లీలో ఇండియన్ సైబర్ క్రైం కో ఆ ర్డినేషన్ సెంటర్ (14సి) మొదటి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ అవార్డును రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సిఎస్‌బి) డిజి శిఖా గోయల్‌కు అందించారు. నేర గణాంకాల విశ్లేషణ, నేరాల మధ్య వున్న పోలికల ఆధారంగా నేరాలను అనుసంధానించడం, తద్వారా నేర గాళ్ల నెట్‌వర్క్‌ను గుర్తించడం, దేశ వ్యాప్తంగా వున్న చట్ట సంబంధ విభాగాలను సమన్వయం చేసుకోవడంలో తెలంగాణ పోలీసు విభాగం సాధించిన ప్రగతిని గుర్తించి న కేంద్రం ఈ అవార్డును అందించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ అధికారులతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# 'వెట్టైయాన్ -ది హంటర్' నుంచి లిరికల్ సాంగ్

మెరుపై వచ్చిందే..

మడత పెట్ట వచ్చిందే.. మనసు పెట్టి వచ్చిందే.. అంటూ పక్కా మాస్ బీట్‌తో అమ్మాయి పాడే పాట వింటూంటే అందరూ స్టెప్పులేయాలనిపిస్తోంది. ఇంతకీ అంతలా అందరినీ మడత పెట్టేలా వచ్చిందెవరో తెలుసుకోవాలంటే 'వెట్టైయాన్ - ది హంటర్' సినిమా చూసేయాల్సిందేనంటున్నారు మేకర్స్. సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా భారీ బడ్జెట్ చిత్రాలను రూపొంది స్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వెట్టైయాన్- ది హంటర్'. 'వెట్టైయాన్ - ది హంటర్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. టి.జె. జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్‌సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికతో రాబోతున్న నాలుగో సినిమా 'వెట్టైయాన్- ది హంటర్'. పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు పుట్ స్టాపింగ్ ట్యూన్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిందర్ నాలుగోసారి రజినీకాంత్ వేట్టైయాన్ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు.'మనసిలాయో' అంటూ సాగే ఈ పాట వింటుంటే ఎనర్జిటిక్ బీట్‌తో సాగుతుంది. రజినీకాంత్, మంజు వారియర్ మధ్య వచ్చే పాట అని తెలుస్తుంది. అలాగే ఇందులో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ సైతం స్టెప్పులేస్తూ కనిపించటం విశేషం. సూపర్‌స్టార్ ఇమేజ్‌కు తగ్గట్టు ఆయన అభిమానులు సహా అందరినీ దృష్టిలో పెట్టుకుని అనిరుథ్ మరోసారి తనదైన పంథాలో బాణీలను అందించినట్లు 'మనసిలాయో' అనే పాటను వింటుంటే తెలుస్తోంది సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీనివాస్ మౌళి రాసిన పాటను నకేష్ అజీజ్, అరుణ్‌కౌండిన్య, దీప్తిసురేష్ పాడారు. ఆసక్తికరమైన మరో విషయమేమంటే ఈ పాట వెర్షన్‌కోసం లెజెండ్రీ ప్లే బ్లాక్ సిర్ మలేషియా వాసుదేవన్ వాయిస్‌ను ఏ ఐలో క్రియేట్ చేసి ఇందులో ఉపయోగించటం విశేషం. రజనీ కాంత్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమి తాబ్ బచ్చన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు.



# 'కుబేర' పోస్టర్లు, గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ - అవార్డ్- విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మోస్ట్ - వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర. లీడ్‌రోల్స్‌తో సహా రష్మికమందన్న పాత్రని పరిచయం చేసిన పోస్టర్లు, గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ధనుష్, నాగార్జున కనిపించిన ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా యూనిట్ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ పోస్టర్ ధనుష్, నాగార్జున పోషించిన పాత్రల మధ్య ఉన్న డిఫరెన్స్ చూపిస్తుంది. ధనుష్ పాత్ర మ్యాసీ హెయిర్ గుబురు గడ్డంతో కనిపించగా, నాగార్జున లుక్ మోడరన్ అవుట్ ఫిట్స్‌లో స్టయిలీష్ అవతార్‌లో కనిపించారు. ఈ పోస్టర్ సినిమా థీం కోర్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈ సినిమా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో జిమ్ సర్భ్ కీలకపాత్ర పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి. అమిగోస్ క్రియేషన్స్ ప్రవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్‌రావు అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. కుబేర చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది.






# 'మత్తువదలరా2' ఫన్, థ్రిల్ మూవీ

బ్లాక్‌బస్టర్ మత్తువదలరాకు సీక్వెల్ 'మత్తువదరా2' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహ లీడ్ రోల్‌లో తన సైడ్‌కిక్‌గా సత్య నటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీసింహ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**'మత్తువదలరా2'కు ఎలా ప్రీపరేషన్ జరిగింది?** చాలా బాగా జరిగింది. గెటప్పు, క్యారెక్టర్ స్టయిలింగ్ మారింది. 'హీ' టీం ఏజెంట్స్‌గా చూపించాం. ఫస్ట్ పార్ట్‌కన్నా యాక్షన్ సీన్స్ ఎక్కువగా వుంటాయి.

**మత్తువదలరా2 ఆలోచన మొదటి నుంచి ఉందా?** రిలీజెయ్యాక హిట్ అయిన తర్వాత సీక్వెల్ చేద్దామని నాకు, చెర్రీకి వుండేది. డైరెక్టర్ రితిష్‌లాస్ట్ ఇయర్స్ స్ట్రిప్ట్ రాయడం స్టార్ట్ చేశారు.

**పార్ట్ వన్ పెద్ద హిట్ అయ్యింది కదా .. రెండో పార్ట్ అంచనాలు విషయంలో ఒత్తిడి తీసుకున్నారా?** సినిమా హిట్ అయ్యిందని పార్ట్ 2 తీస్తే ఖచ్చితంగా ఒత్తిడి వుంటుంది. కానీ డైరెక్టర్ రితిష్‌కి ఈ కథ ఫస్ట్‌పార్ట్‌కి మ్యాచ్ అయ్యేలా ఆర్గానిక్‌గా వచ్చింది. అందుకే నేచురల్‌గా అంతా సెట్ అయ్యింది. ఈ క్రెడిట్ అంతా డైరెక్టర్‌దే.

**రిలీజ్ టైంకే సినిమా బయటికి వచ్చింది? అంతకు ముందు అంత సైలెంట్‌గా వుండటానికి కారణం?** ఇదొక కొత్త స్ట్రాటజీలా అనుకున్నాం. అనౌన్స్ చేస్తే బజ్ వస్తుంది. ఫస్ట్ పార్ట్ హిట్ కాబట్టి ఆడియన్స్ ఎక్సయిట్ అవుతారు. అయితే సినిమా పూర్తయి విడుదలకి వచ్చేసరికి దానిపై బజ్ తగ్గొచ్చు. ఎక్సయిట్మెంట్ పలచబడకముందే వేడివేడిగా వండి చేయాలనే ఉద్దేశంలో ఇలా చేశాం. ఇప్పుడున్న బజ్ చూస్తుంటే మా స్ట్రాటజీ వర్క్ అయిందనిపించింది.

**ప్రభాస్ ట్రైలర్ లాంచ్ చేశారు కదా.. ఆయన రియాక్షన్ ఏమిటి?** చాలా ఎంజాయ్ చేశారు. టీజర్ ట్రైలర్ సాంగ్ చూసి చాలా ఎక్సయిట్ అయ్యారు. ఆయనకు జెన్యూన్‌గా నచ్చితేనే అంతటైం స్పెండ్ చేస్తారు.

**ఫారియాతో వర్క్ చేయడం గురించి?** ఫారియా ఫన్నీ క్యారెక్టర్స్‌కి బాగా సెట్ అవుతుంది. నేచురల్‌గా తనలో ఫన్ వుంటుంది. ఇందులో తన పాత్ర యాక్షన్ కూడా వుంది. ఈ క్యారెక్టర్‌కి ఫారియా యాప్ట్. ఈ సినిమాలో తను సాంగ్ రాయడంతోపాటు కొరియోగ్రాఫ్ చేసింది. అది ప్రమోషన్స్‌కి బాగా యూజ్ అయ్యింది.

**ఇది మర్డర్ మిస్టరీనా .. డ్రగ్స్ బ్యాక్ డ్రాపా?** ఫస్ట్ పార్ట్‌లో మర్డర్ ఎవరు చేశారు అనే ట్రాక్‌తో పాటు డ్రగ్స్ టాక్ వుంటుంది కదా.. ఇందులో కూడా ఆ రెండిటితో పాటు ఇంకొన్ని లేయర్స్ యాడ్ అవుతాయి.

**మ్యూజిక్‌లో ఎక్సపర్మెంట్ చేస్తున్నారా?** ఫన్ పార్ట్ ఎంత హిట్ అయ్యిందో దాని బీజీఎంకి కూడా అంత మంచి పేరు వచ్చింది. సెకండ్ పార్ట్‌కి కూడా అలానే వస్తుందనే నమ్మకం వుంది.

# 'ఓఎంజి ప్రొడక్షన్స్' స్పెషల్ పోస్టర్ రిలీజ్

టాలీవుడ్‌కు పలు సూపర్ హిట్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ వీఎన్ ఆదిత్య కొత్త చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాను ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏ యూ అండ్ ఐ సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా కీలక పాత్రలో నటిస్తున్నారు. కేథరీన్ ట్రెసా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు బర్త్‌డే విశెష్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో కేథరీన్ ట్రెసా అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలతో స్ట్రాంగ్ కంటెంట్‌తో ఈ సినిమాను దర్శకుడు వీఎన్ ఆదిత్య రూపొందిస్తు న్నారు. ఈ చిత్రంలో ఎంతో మంది దేశ, విదేశాల కొత్త నటీనటులకు అవకాశం కల్పిస్తున్నారు. అమెరికన్స్, స్పానిష్ పీపుల్, ఆఫ్రికన్స్, యూరోపియన్స్, ఏషియన్స్, తమిళ్, కన్నడ, తెలుగు ఆర్టిస్టులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించనున్నారు. ఈసినిమానుయూఎస్‌లోని డల్లాస్‌లో చిత్రీకరిస్తారు. త్వరలో ఈ థ్రిల్లర్ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు. నటీనటులు: కేథరీన్ ట్రెసా, తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్: ఓ.ఎం. జీ ప్రొడక్షన్స్, సమర్పణ: ఏయు అండ్ ఐ : పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్) నిర్మాత: డాక్టర్ మీనాక్షి అనిపిండి, రచన: పద్మావతి మల్లాది, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: డాక్టర్ వీఎన్ ఆదిత్య.




# 'క' మలయాళం థియేట్రికల్ రైట్స్ దుల్కర్ సల్మాన్ సొంతం

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ 'క' సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీలో పాజిటివ్ బజ్ ఏర్పడింది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్, టీజర్‌తో పాటు వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ సాంగ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. 'క' సినిమా గురించి వస్తున్న పాజిటివ్‌టాక్ ఇతర చిత్ర పరిశ్రమల దృష్టినీ ఆకర్షిస్తోంది. తాజాగా 'క' సినిమా మలయాళ థియేట్రికల్ రైట్స్‌ను స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రొడక్షన్ కంపెనీ వేఫరర్ ఫిలింస్ సొంతం చేసుకుంది. మలయాళంటలో 'క' సినిమాను వరల్డ్ వైడ్‌గా ఈ సంస్థ థియేట్రికల్ రిలీజ్ చేయనుంది. 'క' సినిమా ఫస్ట్‌లుక్, టీజర్ చూసిన దుల్కర్ సల్మాన్ ఇంప్రెస్ అయి మలయాళ వెర్షన్ తమ వేఫరర్ ఫిలింస్ సంస్థలో విడుదల చేసేందుకు ముందు కొచ్చారు. స్ట్రాంగ్ కంటెంట్‌తో 'క' సినిమా ఈ క్రేజ్‌ను క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా తెలుగు రైట్స్‌ను నిర్మాత వంశీ నందిపాటి తీసుకున్నారు. ఇదే క్రమంలో త్వరలోనే తమిళ, కన్నడతో పాటు ఇతర భాషల బిజినెస్ క్లోజ్ కానుంది. 'క' సినిమాలో నయన్‌సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్‌సారిక, తన్వీరామ్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: శ్రీవరప్రసాద్, డీవోపీస్: విశ్వాస్‌డానియేల్, సతీష్‌రెడ్డి మాసం, మ్యూజిక్ - సామ్ సీఎస్, ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్ మాచర్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చవాన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: రితికేష్‌గోరక్: లైన్‌ప్రొడ్యూసర్: కేఎల్‌మదన్, సీయీవో - రహస్యగోరక్(కేఏ ప్రొడక్షన్స్) కాస్ట్యూమ్స్: అనూష పుంజ్ల, మేకప్ కొవ్వాడ రామకృష్ణ, ఫైట్స్: రియల్ సతీష్, రామ్‌కృష్ణన్, ఉయ్యాల శంకర్ కొరియోగ్రఫీ: పొలాకి విజయ్, వీఎఫ్‌ఎక్స్ ప్రొడ్యూసర్: ఎంఎస్ కుమార్, వీఎఫ్‌ఎక్స్ సూపర్‌వైజర్: ఫణి రాజా కస్తూరి.



# అందరికి నచ్చే మూవీ 'ఉత్సవం'

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్ బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలకపాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్‌తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ రెజీనా కసాండ్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**'ఉత్సవం'లో మిమ్మల్ని ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి?** డైరెక్టర్ అర్జున్ సాయి ఈ కథ నెరేటివ్ చేసినప్పుడు వెరీ బ్యూటీఫుల్‌గా అనిపించింది. ఈ కథలో సోల్‌వుంది. నాటకం రంగం గురించి ఆయన చాలా రిసెర్చ్ ఈ కథని రాసుకున్నారు. అలాగని ఇది సందేశాత్మక చిత్రం కాదు. అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ ఇది. ఇది నాకు చాలా నచ్చింది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?** ఇందులో నేను కార్పొరేట్ ఎంప్లాయ్‌గా కనిపిస్తాను. తనకి లవ్‌మీద పెద్ద ఇంప్రెషన్ వుండదు. చాలా ఇండిపెండెంట్. నా క్యారెక్టర్ ఇండిపెండేట్ విమెన్ రిలేట్ చేసుకునేలా వుంటుంది. కథలో చాలా కీలకంగా వుంటుంది. ఈ క్యారెక్టర్ చేయడం చాలా రిఫ్రెషింగ్‌గా అనిపించింది.

**మీరు చిన్నప్పుడు స్లేజ్ ప్లేస్ చేసేవారా?** నాకు చిన్నప్పటి నుంచి స్టేజ్ ప్లేస్ ఇష్టం. స్కూల్,కాలేజ్ డేస్‌లో ప్లేస్ చేశాను.

**దీలిప్ ప్రకాష్ గురించి?** దిలీప్‌హార్ట్‌వర్కింగ్ యాక్టర్. చాలా పాజిటివ్ సోల్. ఎప్పుడూ పాజిటివ్ మైండ్ సెట్‌తో వుంటారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. తనతో వర్క్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. తనకి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటాను.

**మైత్రీ మూవీ మేకర్స్ సినిమాని రిలీజ్ చేయడం ఎలా అనిపిస్తుంది?** ఇది చాలా మంచి సినిమా. డైరెక్టర్ అర్జున్ సాయి తొలి సినిమాగా ఇలాంటి గొప్ప కథని చెప్పాలని అనుకున్నారు. దీనికి మైత్రీ మూవీ మేకర్స్ లాంటి పెద్ద సంస్థ సపోర్ట్ చేయడం వారు తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేయడం చాలా ఆనందంగా వుంది.



# సెప్టెంబర్ 14న 'లైఫ్ స్టోరీస్'

అక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో వస్తున్న సినిమా లైఫ్ స్టోరీస్. జీవితంలోని చిన్న, రోజువారీ క్షణాల్ని మనసుకు హత్తుకునే విధంగా చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా తీసిన ఒక సంకలన చిత్రం. సెప్టెంబర్14న విడుదలవుతున్న ఈ చిత్రం ప్రేమ, స్థితిస్థాపకత, అనుబంధం యొక్క చిన్న న చిన్న విషయాలను ప్రతిబింబించే వివిధ వయసుల వ్యక్తుల నుండి విభిన్న కథలను తీసుకుని తీసిన సినిమా. సాంప్రదాయక కథనాలలా కాకుండా, లైఫ్ స్టోరీస్ సింప్లిసిటీగా ఉండే సాధారణ విషయాలలో అందాన్ని కనుగొంటుంది, సాధారణ సంఘటనలు మన జీవితాలపై ఎలా తీవ్ర ప్రభావం చూపగలవో చూపిస్తుంది. యూనిమేటర్ నుంచి లైవ్-యాక్షన్ ఫిల్మ్ మేకింగ్‌లో తన నైపుణ్యాన్ని చూపిస్తూ ఉజ్వల్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం దృశ్యమాన కథనాన్ని భావోద్వేగ లోతుతో మిళితం చేసింది. జీవితంలోని నిశ్శబ్దమైన ఇంకా ముఖ్యమైన అంశాలపై దాని ప్రత్యేక దృష్టితో లైఫ్‌స్టోరీస్ అన్ని వయసుల ప్రేక్షకుల జీవితాలకు దగ్గరగా తీసిన చిత్రం. ప్రతి ప్రేక్షకుడు సినిమాతో కనెక్ట్ అవుతారు. నటీనటులు: సత్యకేతినీడి, షాలిని కొండేపూడి, దేవియాని శర్మ, ఎం. వివాన్‌జైన్,లక్ష్మిసుంకర, రాజు గొల్లపల్లి, హ్యారీ - గోల్డెన్ రిట్రీవర్, ప్రదీప్‌రాపర్తి, గజల్‌శర్మ, శరత్ సుసర్ల, స్వర్ణడెబోరా, రాహుల్ తదితరులు. రచన, దర్శకత్వం అండ్ నిర్మాత: ఉజ్వల్ కశ్యప్, బ్యానర్: అక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్, ప్లానెట్ గ్రీన్ స్టూడియోస్, నిర్మాత: ఎమ్‌ఎమ్ విజయజ్యోతి, సంగీత దర్శకుడు: విన్ను, పాటలు: రామ్‌ప్రసాద్, సుపర్ణవొంటైర్, బెంట్ ఆఫ్ మైండ్, సింజిత్ యర్రమిల్లి, బిజిఎం: విన్నూ, డిఓపి: ప్రణవ్ ఆనంద, ఎడిటర్: వినయ్, డిజిటల్ మీడియా: డిజిటల్ దుకాణం, పిఆర్ఓ: మధు విఆర్.



# ఎన్నో అవార్డులను గెలుచుకున్న రజత్ రజనీకాంత్

రజత్ రజనీకాంత్ లీడ్ యాక్టర్, రైటర్, డైరెక్టర్, ఎడిటర్‌గా చేస్తూ ఎన్నో ఇంటర్నేషనల్ ఫిలిం అవార్డులు అందుకుని తనకుంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. అందులో తనకు గుర్తింపు తెచ్చి పెట్టిన సినిమా సర్వైవర్. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, జియో సినిమా అందుబాటులో వున్న ఈ సినిమాకి మంచి స్పందన లభించింది. కేన్స్ వరల్డ్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్‌లో బెస్ట్ ట్రైలర్, బెస్ట్ యాక్షన్ ఫిలింకి అవార్ట్ అందుకున్న సినిమా సర్వైవర్. రజత్ రజనీకాంత్ ఎంచుకున్న కథ, యాక్షన్ ఎపిసోడ్స్, ఆర్టిస్టులు పెర్మార్మెన్స్ అనిన్న బాగున్నాయి. అదే విధంగా పర్ఫామెన్స్‌కి మూడు ఇంటర్నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డ్స్ అందుకున్నారు. సినిమా మీద ఫ్యాషన్‌తో 2018 నుంచి మూడు సినిమాలు చేశారు. చేసిన ప్రతి సినిమాకి అవార్డు అందుకుంటున్నారు. కానీ సర్వైవర్ సినిమా ద్వారా ఎక్కువ గుర్తింపు పొందారు. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ రజత్ పర్ఫామెన్స్ గురించి మాట్లాడుతున్నారు. కచ్చితంగా ముందు ముందు ఇంకా మంచి సినిమాలు చేస్తారని ఆశిస్తున్నారు.



# హార్మోన్లు సుమతులంగా ఉండాలంటే.. !

హార్మోన్ల అసమతౌల్యత.. ప్రస్తుతం చాలామంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ఇది. అతిగా బరువు పెరగడం, నిద్ర పట్టకపోవడం, బద్ధకంగా అనిపించడం, రుతు సంబంధిత సమస్యలు.. మొదలైనవన్నీ హార్మోన్ల అసమతౌల్యతకు కారణాలు కావచ్చు. అయితే శరీరంలో వివిధ రకాల హార్మోన్లన్నీ సవ్యంగా విడుదలైనప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతాం. మరి ఇందుకోసం నిపుణులు సూచించే



కొన్ని సలహాలేంటో తెలుసుకుందాం..

**ఏడెనిమిది గంటల నిద్ర..** నిద్రలేమితో కూడా హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. కాబట్టి రోజుకి కనీసం 7-8 గంటలు నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే హార్మోన్లు సమతుల్యంగా ఉంటే శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. అంతేకాకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలూ దరిచేరవు.

**వ్యాయామం చేయాలి..** హార్మోన్ల అసమతుల్యత ఏర్పడినప్పుడు వాకింగ్, స్విమ్మింగ్.. లాంటి వ్యాయామాలు చేయాలి. ఇలా చేయడం వల్ల కొద్ది కాలంలోనే ఈ సమస్యను దూరం చేయవచ్చు ఎలాంటి వ్యాయామాలు చేయాలన్న విషయంలో నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి.

**ఆహారంలో విషయంలో..** హార్మోన్లను సమతుల్యంగా ఉంచుకోవడానికి.. మన తీసుకునే ఆహారంలో కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు తగినంత మేర ఉండేలా చూసుకోవాలి. రోజు రెండుమూడు రకాల కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. ముఖ్యంగా ఆకుకూరలు.. ఎందుకంటే వీటిలో ఫైబర్ ఎక్కువగా



ఉంటుంది. ఇది రక్తంలోని ఇన్సులిన్ స్థాయిని సమన్వయ పరుస్తుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి యాపిల్, జామ పండ్లను ఎక్కువగా తినాలి.

**కొబ్బరినూనెతో..** హార్మోన్లపై కొబ్బరి నూనె ప్రభావం చాలానే ఉంటుంది. శరీరంలో వివిధ హార్మోన్ల ఉత్పత్తి కావడానికి కొబ్బరి నూనె కూడా ఉపయోగపడుతుంది. అంతేకాదు.. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకుంటే బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది.

**వెజిటబుల్ ఆయిల్స్...** మన శరీరంలో కొవ్వుల పాత్ర చాలానే ఉంది. శరీరంలో హార్మోన్ల ఉత్పత్తికి, వివిధ కనాలు తిరిగి నిర్మితమవడానికి కొవ్వులు ఎంతో ఉపయోడపతాయి. ఈ క్రమంలో వెజిటబుల్ ఆయిల్స్ లో పాలీశ్చాచురేటెడ్ కొవ్వులు అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి వంటకాల్లో ఈ



నూనెల్ని వాడటం మంచిది.

**కాఫీ..** అలవాటైందనో లే ఇష్టమనో కొందరు పదే పదే కాఫీ తాగుతుంటారు. కానీ కాఫీ ఎక్కువగా తాగకూడదు. ప్రత్యేకించి గర్భవతిగా ఉన్నప్పుడుకాఫీ తాగితే కొన్ని సందర్భాల్లో అది ఆరోగ్యం పైన దుష్ప్రభావం చూపించే ప్రమాదమూ లేకపోలేదు.

**టాక్సిన్స్‌కి దూరంగా..** ఇంట్లో వివిధ వస్తువులను శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలు, క్రిమి సంహారక మందులు, ప్లాస్టిక్ మొదలైన వాటిలో విష పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి సాధ్యమైనంత వరకు ఇలాంటి వాటిని ఉపయోగించకపోవడమే ఉత్తమం. □

# సవాళ్ల కేసుల దర్యాప్తులో కీలకపాత్ర ..



సంపత్‌మీనా,



సీమా పహుజా..

ప్రాణాలు రక్షించాల్సిన వైద్యురాలు.. అత్యంత పాశవికంగా బలైంది. నలుగురినీ కాపాడే వారికే రక్షణ లేదని తోటివైద్యుల ఆగ్రహం ఓవైపు. అత్యంత కిరాతకంగా చంపేస్తే.. ఆత్మహత్యగా చిత్రీకరించాలను కోవడం చూసి సామాన్య జనాలు చూపుతున్న కోపం మరోవైపు. ఎక్కడ నిందితులను కాపాడతారోనన్న భయంతో న్యాయం చేయాలంటూ నిరసనలు కొనసాగిస్తున్నారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం దీన్ని సుమోటోగా తీసుకుని కేసును సిబిఐకి అప్పగించింది. అలా దర్యాప్తు బాధ్యతలిప్పుడు ఇద్దరు మహిళల చేతుల్లోకి వెళ్లాయి. వాళ్లే సంపత్‌మీనా, సీమా పహుజా.. ఇంతకీ వీళ్ల ప్రత్యేకతేంటి?

2017,, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో 17 ఏళ్ల బాలిక కిడ్నాప్‌కి గురైంది. బాధితురాలిపై స్థానిక ఎమ్మెల్యే సహా మరికొందరు అత్యాచారం చేశారు. అదేమన్న ఆమె తండ్రిపై తప్పుడు కేసులు మోపి ఆయన మరణానికి కారణమయ్యారు. వారి కుటుంబాన్నీ ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు. అయినా బాధితురాలు న్యాయపోరాటం చేసింది. ఈ కేసు సిబిఐ చేతుల్లోకి వెళ్లక ప్రధాన నిందితుడికి యావజీవశిక్ష పడింది. ఇంకొకటి హాథ్రాస్ ఘటన. 19 ఏళ్ల దళిత అమ్మాయిని ఉన్నత వరానగనికి చెందిన నలుగురు సామూహిక అత్యాచారం చేశారు. తీవ్ర గాయాలపాలైన ఆ అమ్మాయి రెండు వారాల తరవాత చనిపోయింది. కనీసం అయినవాళ్లని ఆఖరి చూపు కూడా చూసుకోనియకుండా ఆ అమ్మాయిని దహనం చేశారు. ఇదీ అప్పుడు దేశవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఇలాంటి ఎన్నో కేసుల్లో నిందితులను జైలుకు పంపడంలో కీలక పాత్ర పోషించారు సిబిఐ ఆఫీసర్లు సంపత్ మీనా, సీమా పహుజా!

**మానవ అక్రమ రవాణాను అడ్డుకుని...** సంపత్ మీనా.. సిబిఐ అడిషనల్ డైరెక్టర్, ఝార్ఖండ్ కేడర్‌కి చెందిన 1994 బ్యాచ్ ఐపిఎస్ ఆఫీసర్. మహిళల ఇబ్బందులు, మానవ హక్కులపై కృషి చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. తండ్రి, భరనత ఇద్దరూ ఐపిఎస్ ఆఫీసర్లే. డిప్యూటేషన్ మీద 2017లో సిబిఐలోని వచ్చిన మీనా.. గత ఏడాది ఆగస్టులో సిబిఐ అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఢిల్లీలో 'ద బ్యూరో ఆఫ్ పోలీస్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్'లో ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉన్నప్పుడు పిల్లల అక్రమ రవాణాను అడ్డుకున్నారు. తప్పిపోయిన పిల్లలను కనిపెట్టి, వారికి పునరావాసం కలినపంచే ఆపరేషన్ ముస్కాన్‌ను ముందుకు తీసుకెళ్లడమే కాదు. ఝార్ఖండ్‌లో 700 మంది పిల్లలు తిరిగి తల్లిదండ్రులను చేరుకేనేలా చూశారు. రాంచీలో ఎస్‌ఎస్‌పిగా చేసిన తొలి మహిళా ఐపిఎస్, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఆమె చూపిన




ధైర్యసాహసాలకు పురస్కారాలూ దక్కాయి. ఉన్నావ్ కేసులో కీలకంగా వ్యవహరించి రాష్ట్ర పతి పురస్కారాన్నీ అందుకున్నారు.

**సాంకేతికతతో చెక్ చెప్పేస్తూ...** 2017 హిమాచల్‌ప్రదేశ్ 'గుడియా' కేసు గురించి విన్నవారెవరికైనా 'సీమా పహుజా' గుర్తొస్తారు. పదోతరగతి అమ్మాయి స్కూలుకి వెళ్లే దారిలో కనిపించకుండా పోయి, రెండ్రోజుల తరవాత శవమై దొరికింది. ఏమాత్రం ఆధారాల్లేని ఈ కేసుని విజయ వంతంగా ఛేధించారు సీమ. దీనికోసం అడ్వాన్స్‌డ్ డిఎన్‌ఎ టెక్నాలజీని వాడారు. హాథ్రాస్ హత్యాచార కేసులోనూ సైంటిఫిక్ టెక్నాలజీతోనే విజయం సాధించారామె. జీనియస్ ఆఫీసర్‌గా సీమకి పేరు. సిబిఐలో ఎస్‌పిగా ఉన్న ఈమె 1993లో ఢిల్లీ పోలీసు విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా చేరి ప్రమోషన్లు అందు కున్నారు. డిఎస్‌పి అయ్యాక మాన అక్రమ రవాణా, హత్యలు, మైనర్ బాలికలపై జరిగే నేరాలను అడ్డు కున్నారు. నిజానికి కుటుంబ బాధనయతల రీత్యా సీమ పదవీ వివరణ చేయానుకున్నారు. అప్పటి సిబిఐ డైరెక్టర్ నచ్చజెప్పడంతో ఆగిపోయారు. ఎన్నో కేసుల దర్యాప్తులో కీలకపాత్ర పోషించారు. ఈ క్రమంలో అందుకున్న పురస్కారాలూ బోలెడు. పనిలో కచ్చితత్వం, ఎలాంటి ఒత్తిళ్లకూ తల్గొగకపోవడం వీరితత్వం. అందుకే అత్యుత్తమ అధికారిణులుగా పేరొందిన వీళ్లిద్దరినీ రంగంలోకి దింపారు. 25 మంది ఉన్న బృందాన్ని నడిపిస్తూ మీనా పర్యవేక్షణ బాధ్యతలు తీసుకుంటే.. క్షేత్రస్థాయిలో దర్యాప్తును సీమ పూర్తి చేయనున్నారు. □

# ఇలా చేస్తే బూజు పట్టవు !

వర్షాకాలంలో తడిదనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల వంటింటో ఉండే కొన్ని రకాల పదార్థాలు, స్నాక్స్.. వంటివి బూజు పడుతుంటాయి. ఇలా జరగకూడదంటే వాటిని నిల్వ చేసే విషంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి.



◆. బయటి నుంచి కొని తెచ్చుకున్న స్నాక్స్ చాలవరకు ప్యాకెట్లలో పిల్వ చేస్తారు. అయితే వీటిని ఒక్కసారి తెరిచాక.. వాటిని అలాగే వదిలేస్తే.. అవి మెత్తగా అయిపోతాయి కొన్ని కొన్ని స్నాక్ ఐటమ్స్ జూజు పడతాయి కడా! కాబట్టి సాక్స్ ఇంట్లో చేసినా, బయటి నుంచి తెచ్చుకున్నా గాలి చొరబడని గాజు జార్లలో నిల్వ చేయడం మంచిది.




◆ వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండడం, తడిదనం వల్ల ఆ వాతావరణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. తద్వారా క్రిములు, ఫంగస్.. వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిల్వ చేసే పదార్థాలు, నిత్యావసర సరుకుల్ని తేమ లేని చోట భద్రపరచాలి. అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెల్ ప్యాకెట్లను ఉంచాలి.

◆ తేమకు ఉప్పు, చక్కెర.. వంటివి గడ్డ కడతాయి. కాబట్టి ఈ రెండూ కలగలిసిన స్నాక్స్‌ని రెండు ఒకచోట నిల్వ చేయకుండా విడివిడిగా భద్రపరచడం వల్ల రుచి కోల్పోకుండా, మెత్తబడకుండా జాగ్రత్త పడచ్చు.

✦. తినగా మిగిలిన చపాతీలు, వేపుళ్లను అల్యూమినియం ఫాయిల్స్‌లో ప్యాక్ చేసి నిల్వ చేయడం వల్ల వాటి రుచి కోల్పోకుండా జాగ్రత్త పడవచ్చు.


✦. గోధుమ పిండి, శెనగపిండి.. వంటివి తేమ తగిలితే పాడవుతాయి. కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరచి.. అందులో కొన్ని బీర్యాని అకుల్ని వేయాలి. తద్వారా ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసు కుంటాయి. □

వయసు పెరిగినా అందం తరిగిపోకూడదనే అందరూ కోరుకుంటారు. ఈ క్రమలోనే పలు చికిత్సలు తీసుకోవడంతో పాటు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. అయినా కొందరికి చిన్న వయసులోనే ముఖంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడు తుంటాయి. ఇలాంటి వృద్ధాప్య ఛాయల్ని దూరం చేయడంలో 'ఫేసియల్ కప్పింగ్' పద్ధతి చక్కగా దోహదం చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు. బాడీ కప్పింగ్‌ను పోలి ఉన్నా. ఎన్నో విధాలుగా అందాన్ని ద్విగుణీకృతం చేసే ఈ పద్ధతిని పాటించే అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు.



# ఫేషియల్ కిప్పింగ్‌తో యవ్వనంగా !

మరి, ఏంటీ ఫేషియల్ కప్పింగ్? సౌందర్య పోషణలో దీని పాత్రేంటి? తెలుసుకుందాం..



**బాడీ కప్పింగ్..** చాలామందికి తెలిసిన పద్ధతే! శారీరక నొప్పుల్ని దూరం చేసుకునేందుకు చాలామంది ఈ చికిత్స తీసుకుంటారు. ఫేషియల్ కప్పింగ్' కూడా ఇలాంటిదే! కానీ దీని ప్రయోజనాలు వేరుగా ఉంటాయి. చర్మానికి రక్తప్రసరణను పెంచి పునరుత్తేజితం చేసే ఈ సౌందర్య థెరపీతో వృద్ధాప్య ఛాయల్నీ దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. బాడీ కాప్పింగ్‌లో భాగంగా శరీరంపై కప్స్ అమర్చుకున్నప్పుడు మచ్చలు పడే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ. ఫేషియల్ కప్పింగ్‌లో ఈ సమస్య ఉండకపోవచ్చంటున్నారు.

✦ కప్పింగ్‌లో మాదిరిగానే ఫేషియల్ కప్పింగ్‌లోనూ సిలికాన్, గ్లాస్ మెటీరియల్‌తో రూపొందించిన వివిధ రకాల కప్స్ ఉపయోగిస్తారు. అయితే ఇవి కాస్తమృదువుగా ఉండడం వల్ల చర్మంపై మచ్చలు పడే అవకాశం చాలా తక్కువంటున్నారు నిపుణులు. ఫేషియల్ కప్పింగ్ కోసం ప్రత్యేకమైన కిట్స్ కూడా మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించి ఫేషియల్ కప్పింగ్ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం.

✦ముందుగా ముఖాన్ని శుభ్రం చేసుకొని కాస్త తేమగా ఉండేలా తుడుచుకోవాలి.

✦ ఇప్పుడుచేతులు, మునివేళ్లతో ముఖంపై కాసేపు మర్దన చేసుకోవాలి. కొన్ని ఫేస్ ఆయిల్/ సీరమ్‌ని కూడా వాడచ్చు. దీనివల్ల కప్



మచ్చలు చర్మంపై పడకుండా జాగ్రత్తపడచ్చు.

✦. గడ్డం వల్ల నుంచి కప్పింగ్ థెరపీ మొదలుపెట్టాలి. గడ్డం వద్ద చిన్న కప్‌ని అమర్చుకోవాలి. కాసేపటి తర్వాత నోటి చుట్టూ అక్కడక్కడా కప్‌ని కొన్ని నిమిషాల చొప్పున అమర్చుకోవాలి. ఇలా ఆపై బుగ్గలు, నుదుటి వరకూ దశల వారీగా కప్‌ను అమర్చుకొని తొలగించుకోవాలి.

✦. బుగ్గలు, నుదురు వంటి విశాలమైన ప్రదేశాల్లో పెద్ద కప్స్‌ని కూడా ఉపయోగించచ్చు. ఇలా అవసరమైన ముఖ భాగాల్లో కప్పింగ్ చేసుకోవాలి.

✦. ముందుగా ఫేస్ ఆయిల్/సీరమ్ రాసుకున్న వాళ్లు కప్పింగ్ పూర్తయ్యాక ముఖం శుభ్రం చేసుకొని తడి పొడిగా ఉండేలా తుడుచుకోవాలి. ఆయిల్/సీరమ్ రాసుకోని వారు గోరువెచ్చటి నీటిని ముఖంపై చల్లుకొని తుడుచుకుంటే సరిపోతుంది. దీని వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకొని శ్వాసిస్తాయి. ఫలితంగా అందం ఇనుమడిస్తుంది. ✦. ఆపై మీ బ్యూటీ రొటీన్‌ని యథావిధిగా కొనసాగించచ్చు. ఫేషియల్ కప్పింగ్.. సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగించే పదార్థాల్ని చర్మం మరింతగా శోషించుకునేలా ప్రేరేపిస్తుంది. అవగాహన ఉన్న వారు ఫేషియల్ కప్పింగ్‌ని ఇంట్లోనే స్వయంగా చేసుకోవచ్చు. లేదంటే నిపుణులు ఎందుకంటే సరైన పద్ధతిలో దీన్ని పాటించినప్పుడు సత్ఫలితాలు పొందవచ్చుంటు న్నారు. □

# చికెన్ డోనట్స్

సాయంత్రం వేళ చికెన్ డోనట్స్ తింటే బాగుంటుంది కదూ! ఇవి పార్టీ స్టార్టర్స్ కూడా. ఈ డోనట్స్‌ను సులభంగా తయారు చేసే విధానం..

**కావలసినవి :** చికెన్ కీమా-పావుకిలో, వెల్లుల్లి తరగు-చెంచా, బంగాళదుంప-ఒకటి ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర తరుగు-పావు కప్పు, చొప్పున, క్యారెట్లు-2, చిల్లీ ఫ్లేక్స్, జీలకర్ర పొడి, బ్లాక్ పెప్పర్ పౌడర్-పావు చెంచా చొప్పున, కారం-అర చెంచా, ఉప్పు-తగినంత, మైదా పిండి, బ్రెడ్ పౌడర్-2 టేబుల్ స్పూన్లు చొప్పున, గుడ్డు-ఒకటి, నూనె-వేయించేందుకు సరిపడా.



**తయారీ :** ముందుగా బంగాళదుపంలు ఉడికించాలి. కారెట్లను తురమాలి. చికెన్, వెల్లుల్లి, బ్రెడ్ పొడి, ఉల్లిపాయ మక్కలు, క్యారెట్ తురుము,కారం, చిల్లీ ఫ్లేక్స్, ఉప్పు జీలకర్ర పొడి, బ్లాక్ పెప్పర్‌పొడి, కొత్తిమీరలను బ్లెండర్ జార్‌లోకి తీసుకుని మెత్తని పేస్టుగా చేసుకోండి. ఒక ప్లేట్‌లో నూనె రాసి.. చికెన్ పేస్ట్‌ను వడల ఆకృతిలో చేసి.. 3 గంటలు ఫ్రీజర్‌లో ఉంచండి. ఒక గిన్నెలో గిలకొట్టిన గుడ్డు, మరో గిన్నెలో మైదాపిండిని సిద్ధంగా ఉంచండి. కడాయిలో నూనె వేడి చేయండి. ఫ్రీజ్ చేసిన చికెన్ డోనట్స్‌ను ఒక్కొక్కటిగా ముందు గుడ్డు సొనలో, తరువాత మైదాపిండిలో ముంచి.. ఆపై నూనెలో వేయిండి. మీడియం మంట మీద బంగారు రంగులోకి మారాక తీస్తే.. రుచికరమైన చికెన్ డోనట్స్ రెడీ వడ్డించి ప్రశంసలు

తల్లులకు చిన్న పిల్లలు అమ్మా నేనెక్కడి నుంచి వచ్చాను నీ పొట్టలో ఎందుకు న్నానంటూ అడుగుతారు. ఊహించని ఈ ప్రశ్నలకు ఏం చెప్పాలో అర్థం కాదు. ఈ సందర్భం దాదాపు ప్రతి తల్లికీ ఎదురవుతుంది. ఇబ్బందిగా ఉన్నా వారి వయసుకు తగ్గ సమాధానం చెప్పాల్సిందే అంటున్నారు నిపుణులు. పిల్లలకు తమకెదురయ్యే ప్రతీదీ కొత్తగా, వింతగా కనిపిస్తుంది. సందేహాలెన్నో వస్తుంటాయి. వారడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం తెలిస్తేనే తృప్తి పడతారు. లేదంటే ఆ ప్రశ్నకు మరో ప్రశ్న వారి మెదడులో చేరి అయోమయానికి గురవుతారు. అందుకే ఎప్పటికప్పుడు వారి సందేహాలను తీర్చాల్సిందే. అవి వారి పాఠ్యాంశాలు, కథలు, వాటిలోని పాత్రలు,

# వారికి సమాధానం చెప్పాల్సిందే..



అంతరిక్షం, ఆహారం, ఆటలువంటివి మాత్రమే అయితే ఇబ్బంది లేదు. మరికొంత ముందుకువెళ్లి వారి పుట్టక గురించి, గర్భధారణ వంటివి ప్రశ్నిస్తే మాత్రం ఇబ్బంది అవుతుంది. ఆ వయసులో వారికి అవసరంలేనివి అడుగుతున్నరని కోప్పడి వాళ్ల నోరు మూయించొచ్చు. అయితే ఆ సందేహం వారి మనసు నుంచి దూరం కాదు. అది పెరిగి పెద్దదవుతుంది.

**ఎలా చెప్పాలంటే...** ఏడెనిమిదేళ్లలోపు చిన్నారులకైతే ఏదైనా కథ రూపంలో సమాధానమివ్వాలి. మరొకసారి మరింత సమాచారం చెబుతానని అక్కడితో సంభాషణను పూర్తిచేయొచ్చు. ఎనిమిదేళ్లు దాటిని ఆడప్లిలకు సమాధానం తప్పనిసరి. కొన్ని విషయాలు అర్థం చేసుకోగలుగుతారు. విసుక్కోకుండా మృదువుగా వారికి కావాల్సినంత మేరకు సమాచారాన్నివ్వొచ్చు. అమ్మ గర్భంలో బిడ్డ ఎదుగుదల గురించి వివరించాలి. మరింత అవగాహన తెచ్చుకొనే వయసైతే ప్రసవం గురించీ వివరించొచ్చు.

**చనిపోవడమంటే చెప్పాలి..** అమ్మమ్మ, నాయినమ్మ, జేజమ్మ ఎందుకు చనిపోయారని, వారెక్కడికి వెళ్లారని కొందరు పిల్లలకు సందేహాలొస్తుంటాయి. పదేళ్లవారికైతే జీవితంలో చివరగా వచ్చేమృతువు గురించి మృదువుగా వివరించాలి. అంతకన్నా చిన్నపిల్లలను దేవుడి దగ్గరకెళ్లాలరని చెప్పి మరిపించొచ్చు. అలానే, అన్నయ్యకన్నా నేనెందుకు భిన్నంగా ఉన్నాననే సందేహం ఆడపిల్లలకొస్తుంది. ప్రతి ఒక్కరి శరీరానికి ప్రత్యేకత ఉందని చెప్పాలి. ఆడపిల్లల్లో ఆయా వయసుకు తగినట్లు శారీరకపరమైన మార్పులెలా వస్తాయో అవగాహన కలిగించాలి. పరిశుభ్రత ప్రాముఖ్యతనూ చెప్పి పాటించేలా చేయాలి. ఇవన్నీ పిల్లల్లో శారీరకంగా ఆరోగ్యాన్నే కాకుండా మానసిక పరిపక్వతనూ పెంచుతాయి. □

# ప్రకృతే గురువు

ఆధ్యాత్మికం

**హిమాలయమంత ఉన్నతమైంది,** గంగా జలంలా పవిత్రమైంది హిందూ ధర్మం. అందుకే ఈ ధర్మం యుగయుగాలుగా మనుగడ సాగిస్తూ కొనసాగుతోంది. ఇది వేదాల్లోంచి జనించినందువల్లే ఇంతటి శక్తి కలిగుతుంది. అందుకే మనదేశాన్ని వేదభూమి, కర్మభూమి, ధర్మభూమి, పుణ్య భూమి అంటూ వర్ణించారు. సమైక్యంగా,ప్రేమభావంతో జీవించమని ఉపదేశిస్తున్నాయి వేదాలు. కుటుంబంలోనూ ఒకరితో ఒకరు ఎలా ప్రవర్తించాలో బోధిస్తాయి. తండ్రిని అనుకరించాలని, తల్లి మనసును నొప్పించకూడదని, భార్యాభర్తలు పరస్పర అవగాహనతో ఉండాలని తెలియజేస్తున్నాయి. తోడపుట్టినవాళ్లు కలహించుకో కూడదని పేర్కొంది అధర్వణవేదం. కుటుంబమే కాదు, సమాజశ్రేయస్సూ ముఖ్యమని, సకల ప్రాణికోటీ ఐక్యమత్యంగా ఉండాలని బోధిస్తుంది రుగ్వేదంలోని సంవన సూక్తం. సంవన అంటే జయించడం అనే అర్థముంది. అంటే అవసరమైనవి సాధించుకునేలా ప్రేరేపిస్తుంది. ఇలా వేద ఆధారితమైన హిందూధర్మం 'సర్వేజనాః సుఖినో భవంతు' అంటూ సర్వ జనావళి సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తుంది. ప్రకృతిలో అణువణువునా పరమాత్మను దర్శిస్తుంది. ప్రకృతినే గురువుగా భావిస్తుంది. పకృతి నుంచే పాఠాలు నేర్చుకోమంటుంది.



తులసిమొక్కకి పవిత్ర స్థానం ఇచ్చింది హిందూధర్మం. సర్వతీర్థాలను, దేవతలను కలిగున్న తులసిని తులసీమాత కీర్తించింది. హిందూధర్మం ప్రవచించే సూత్రాలన్నింటిలో ఆధ్మాత్మికత ఇమిడి ఉంటుంది. మన ఆచారాలు భక్తిని ప్రేరేపించడమే కాదు, ప్రశాంతతనిచ్చి, అభ్యున్నతి దిశగా నడిపిస్తాయి.

# సేవలో మహిళలు ముందు !



విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు సేవ చేయడానికి ముందుండేది ఆడవాళ్లే. సామాజిక కార్యకర్తలుగా, హెల్త్‌కేర్ వర్కర్లుగా పనిచేసే వాళ్లలో 70 శాతం మంది మహిళలూ, అమ్మాయిలేనట. అయితే, 50 శాతం మహిళలకు కృషికి తగ్గ గుర్తింపు, ఫలితం అందడం లేదట. ఏది ఏమైనా.. అమ్మ ప్రేమను కుటుంబానికే కాదు, సమాజానికి అందించడంలోనూ మనకు మనమే సాటి! □




# హైదరాబాద్ ఆతిథ్యంలో ప్రొ కబడ్డీ ఆరంభం

**అక్టోబరు 18 నుండి నంబరు 9 వరకూ తొలి దశ**

**ఫస్ట్ మ్యాచ్ బెంగళూరు బుల్స్‌తో తెలుగు టైటాన్స్ ఢీ**

**లీగ్‌లోని 12 టీముల్లో తెలంగాణ, ఆంధ్ర ప్లేయర్లు నిల్**

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)-2024, సీజన్ 11కు సంబంధించి షెడ్యూల్‌ను ప్రకటించారు. ఆరంభ దశ మ్యాచ్‌లకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబరు 18వ తేదీ నుండి ఈ ప్రొ కబడ్డీ లీగ్ టోర్నమెంట్ ప్రారంభం కానుండగా, హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరగనున్న తొలి పోరులో బెంగుళూరు బుల్స్‌తో తెలుగు టైటాన్స్ జట్టు తలపడనుంది. అదే రోజు జరగనున్న రెండో మ్యాచ్‌లో యు ముంబాతో దబంగ్ ఢిల్లీ పోటీ పడుతుంది. ఈ విధంగా రోజుకు రెండు మ్యాచ్‌లు చొప్పున ప్రతీ రోజూ రాత్రి ఒక జట్టు 8 గంటలకు, మరో జట్టు 9 గంటలకు జరగనున్నాయి. ఇందుకుగాను మూడు వేదికల్లో ప్రొ కబడ్డీ లీగ్ మ్యాచ్‌లు నిర్వహించాలని నిర్ణయించగా, అక్టోబరు 18వ తేదీ నుండి నవంబరు 9వ తేదీ వరకూ హైదరాబాద్‌తో తొలి దశ పోటీలు జరగనున్నాయి. ఆ తర్వాత నవంబరు 10వ తేదీ నుండి డిసెంబరు 1వ తేదీ వరకూ నోయిడాలోని ఇండోర్ స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. అనంతరం డిసెంబరు 3వ తేదీ నుండి 24వ తేదీ వరకూ పుణేలో లీగ్ సాగనుంది. ఇక ప్లే ఆఫ్స్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను తర్వాత ప్రకటించానున్నారు. ఈ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్, బెంగుళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ కేసీ, యు ముంబా, తమిళ్ తలైవాస్, పుణెరి పల్టాన్, హర్యానా స్టీలర్స్, బెంగాల్ వారియర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, గుజరాత్ జెయింట్స్, యూపీ యోదాస్, పట్నా పైరేట్స్ జట్లు పాల్గొంటున్నాయి. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన కబడ్డీ ప్లేయర్లకు ఇందులో నిరాశే ఎదురైంది. ఒక్క ఆటగాడిని కూడా వేలంలో ఫ్రాంచైజీలు కొనుగోలు చేయలేదు. ఈ రెండు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలుగు టైటాన్స్ ఫ్రాంచైజీ కూడా ఇక్కడ నుండి ఒక్క ప్లేయర్‌ను తీసుకోకపోవడం గమనార్హం. చివరకు జమ్మూ కశ్మీర్ నుండి కూడా ఇద్దరు ప్లేయర్లు ఎంపిక అవ్వగా, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్ నుండి ఒక్కొక్కరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రొ కబడ్డీ టోర్నిలో హర్యానా రాష్ట్రానికి చెందిన ఆటగాళ్లదే పూర్తి ఆధిపత్యం నడుస్తోంది. ఆ రాష్ట్రం నుండి అత్యధికంగా 106 మంది ఆటగాళ్లు ఈ ప్రొ కబడ్డీ టోర్నీలో భాగమయ్యారు. ఆ తర్వాత మహారాష్ట్ర నుండి 39 మంది, తమిళనాడు నుండి 22 మంది, ఉత్తరప్రదేశ్ నుండి 21 మంది కబడ్డీ ప్లేయర్లు ఈ ఫ్రాంచైజీ లీగ్‌లో పాల్గొనబోతున్నారు.

## రెండో రోజూ అఫ్ఘాన్, న్యూజీలాండ్ మ్యాచ్ రద్దు



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో తొలిసారిగా టెస్టు మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైన ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు వరుసగా అడ్డంకులు తప్పడం లేదు. రెండో రోజు మంగళవారం ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ మళ్లీ రద్దయింది. దీంతో ఇరు జట్ల ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తితో స్టేడియం నుండి నిష్క్రమించారు. భారత్‌లోని నోయిడా వేదికగా సోమవారం ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన టెస్టు మ్యాచ్ వర్షం కారణంగా అసలు టాస్ పడ లేదు. దీంతో రెండో రోజు మంగళవారం మరో అర్ధగంట అదనంగా మ్యాచ్‌కు కేటాయిస్తూ అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు. అయితే నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో సరైన వసతి లేని కారణంగా ఈ రోజు కూడా ఒక్క బంతి కూడా పడకుండా మ్యాచ్ రద్దయింది. కాగా స్వదేశంలో మ్యాచ్‌లు నిర్వహించే పరిస్థితి లేఇన కారణంగా ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తటస్థ వేదికలను ఎంచుకుంటోంది. ఈ క్రమంలో తొలిసారిగా కివీస్‌తో టెస్టు ఆడేందుకు భారత్‌లోని గ్రేటర్ నోయిడా మైదానాన్ని ఎంచుకుంది. ఇందుకు సంబంధించిన భారత్ క్రికెట్ నియంత్రణ మండలి నుండి కూడా ఆమోదం రావడంతో ఇరు జట్లు నాలుగు రోజుల క్రితమే నోయిడా చేరుకున్నాయి. అయినా వర్షంతో పాటు, స్టేడియంలో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులో లేకపోవడంతో ఎండ కాస్తేనే తప్ప గ్రౌండ్ ఆరే పరిస్థితి లేదు. దీంతో రెండు రోజులగా నోయిడాలో వర్షం లేకపోయినా, వాతావరణం మాత్రం పొడిగా లేదు. అయినప్పటికీ సూపర్ ఫ్యాన్లతో ఆరబెట్టేందుకు సిబ్బంది ప్రయత్నించినా గ్రౌండ్ చక్కబడ లేదు. ఫలితంగా రెండో రోజు కూడా ఆట రద్దు చేయాల్సి వచ్చింది.

## ఆసీస్‌తో నేటి తొలి టి20కై ఇంగ్లండ్ జట్టు రెడీ

**ఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో ఇంగ్లండ్ తలపడనుంది. ఇందులో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగుతున్న తొలి మ్యాచ్ కోసం తుది జట్టును మంగళవారం ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ మ్యాచ్‌లో ముగ్గురు ఇంగ్లండ్ ఆటగాళ్లు జేకబ్ బేథెల్, ఓవర్టన్, జోర్డన్ కాక్స్ టీ20లో అరంగేట్రం చేయనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ జోస్ బట్లర్ గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం కావడంతో ఫిల్స సాల్ట్ ఇంగ్లండ్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. సౌతాంప్టన్ వేదికగా బుధవారం ఈ మ్యాచ్ జరగనుంది. భారత్ కాలమానం ప్రకారం రాత్రి 11 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఇక ఆసిస్‌తో తొలి టీ20 కోసం ఇంగ్లండ్ జట్టులో ఫిల్ సాల్ట్ (కెప్టెన్), విల్ జాక్స్, జోర్డన్ కాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్, జేకబ్ బెథెల్, సామ్ కర్రన్, జేమీ ఓవర్టన్, జోఫ్రా అర్చర్, అదిల్ రషీద్, సాకిబ్ మహమూద్, రీస్ టాప్లే ఉన్నారు.

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు వెళ్లేదెవరు?

**టీమిండియా బరిలో 7 టి20, 10 టెస్ట్**

**ఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఏ టీమ్‌లు చేరుకుంటాయనేది ఆసక్తిక రంగా మారింది. అగస్టు 7న శ్రీలంకతో చివరి మ్యాచ్ ఆడిన భారత్ జట్టు ఇప్పుడు మళ్లీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైంది. వచ్చే ఆరు నెలల్లో టీమిండియా 7 టీ20లు ఆడనుంది. కానీ మధ్యలో 10 టెస్టు మ్యాచ్‌లు కూడా ఆడాల్సి ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ కావడంతో ఈ మ్యాచ్‌లే టీమిండియాకు నిర్ణయాత్మకం కానున్నాయి. ఈ మ ఊడు సిరీస్‌ల ద్వారా టీమిండయా వరల్డ్ టెస్ట్ ఛాంపియణ్‌షిప్ ఫైనల్ ఫైట్ కూడా ఖరారు కానుంది. బంగ్లాదేశ్‌లో 2 మ్యాచ్‌లు, న్యూజిలాండ్‌తో 3 మ్యాచ్‌లు క్లీన్‌స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్ ఆడటం ఖాయం. దీని ప్రకారం ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో ప్రారంభం




కానున్న సిరీస్ ద్వారా భారత్ జట్టు తిరిగి టెస్టు క్రికెట్‌లోకి రానుంది. ముఖ్యంగా ఈ నెల 19 నుండి జనవరి 7 వరకూ 3 టెస్టుల సిరీస్‌లు ఆడనుంది. ఈ టెస్టు సిరీస్‌లో భారత్ జట్టు మొత్తం 10 మ్యాచ్‌లు ఆడనుంది. ఇక్కడ బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్టు టీమిండియాకు ప్రత్యర్థులుగా కనిపించడం విశేషం. ఈ సిరీస్‌లు భారత్‌కు చాలా కీలకం. ఈ మూడు సిరీస్‌ల ద్వారా టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరే అవకాశం తప్పనిసరి. బాంగ్లాదేశ్‌తో 2 మ్యాచ్‌లు, న్యూజిలాండ్‌తో 3 మ్యాచ్‌లు క్లీన్ స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్ ఆడటం ఖరారవుతుంది. ఇక బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో జరిగే సిరీస్‌లో టీమిండియా కొన్ని మ్యాచ్‌లు ఓడిపోతే ఆస్ట్రేలియాతో జరిగే 5 మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్ నిర్ణయాత్మకమవుతుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా పర్యటకు ముందే బంగ్లాదేశ్, కివీస్‌లతో జరిగే సిరీస్‌లను చేజిక్కించుకుని తద్వారా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలని టీమిండియా పట్టుదలతో ఉంది.



## జీరో స్కోరుకే ఆరుగురు ఔట్

**మంగోలియాపై 13 బంతుల్లో మలేసియా గెలుపు**

**ఢిల్లీ:** కొద్ది రోజుల క్రింత కేవలం 17 పరుగులకే ఆలౌట్ అయి టీ20 క్రికెట్‌లో రెండో అత్యల్ప స్కోరుకు ఇన్నింగ్స్ ముగించినమంగోలియా జట్టు, ఇప్పుడు మరో ఘోర పరాజయాన్ని చవి చూసింది. మలేషియాతో జరిగిన మ్యాచ్‌తో మంగోలియా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో అత్యంత చెత్త జట్టుగా గుర్తింపు తెచ్చుకుంది. జట్టులోని ఆరుగురు బ్యాట్స్‌మెన్లు ఒక్క పరుగు కూడా చేయకుండా జీరో స్కోరుతో ఔట్ కాగా, ఒక్కరే 8 పరుగులు చేయడం మినహా, మిగిలిన వారు 4 పరుగుల కంటే ఎక్కువ స్కోరు చేయలేకపోవడం, ఒక బ్యాట్స్‌మెన్ మాత్రమే ఏకైక బౌండరీ కొట్టడం ఈ మ్యాచ్‌కు హైలెట్స్‌గా నిలిచింది. మలేషియాలోని యూకేఎం ఓవల్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ క్వాలిఫయర్ మ్యాచ్‌లో మంగో లియన్ జట్టు మరోసారి పేలవ ప్రదర్శన చేసి 31 పరుగులకే ఆలౌట్ అయింది. అయితే ఈ లక్ష్యాన్ని ఛేదించిన మలేషియా జట్టు కేవలం 13 బంతుల్లోనే విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మంగోలియా అతికష్టం మీద 16.1 ఓవర్లలో 31 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ జట్టులోని ఆరుగురు బ్యాట్స్‌మెన్లు అసలు ఖాతా తెరవ లేక సున్నాకే పెవిలియన్ చేరారు. ఓపెనర్ మోహన్ వివేకానందన్ 26బంతుల్లో 8పరుగులు చేసి జట్టులో టాప్ స్కోరర్‌గా నిలివడం విశేషం. అతనుతప్ప మరే ఇతర బ్యాట్స్‌మెన్లు 4 పరుగుల కంటే ఎక్కువ స్కోరు చేయలేకపోయారు. ఇక ఈ మ్యాచ్‌లో ఒకే ఒక్క మంగోలియన్ బ్యాట్స్‌మన్ మాత్రమే ఏకైక బౌండరీని కొట్టాడు. ఎంఖ్‌బాత్ బత్‌ఖుగ్ 5 బంతుల్లో ఒక బౌండరీతో 4 పరుగులు చేశాడు. మలేషియా తరపున విరణ్ దీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 4 ఓవర్లలో కేవలం 5 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. వీరితో పాటు రిజ్వాన్ హైదర్, పవన్‌దీప్ సింగ్, విజయ్ ఉన్ని, మహ్మద్ అమీర్, సయ్యద్ అజీజ్ ఒక్కో వికెట్ తీశారు. ఇక మంగోలియా ఇచ్చిన 31 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన మలేషయా కెప్టెన్ సయ్యద్ అజీజ్ అత్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను కేవలం 11 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 281.82 స్ట్రైక్ రేట్ వద్ద అజేయంగా 31 పరుగులు చేశాడు. కాకపోతే జుబైద్ 3 పరుగుల సహకారం అందించాడు. ఈ ఓటమితో మంగోలియా టీ20 ప్రపంచకప్ అర్హత కల కూడా గల్లంతైంది. కాగా మంగోలియా ఇప్పటికే కువైట్, హాంకాంగ్, మయన్మార్, సింగపూర్, మాల్దీవుల చేతిలో ఘోర పరాజయం పాలైంది.

## ఆ కంపెనీతో రూ.కోట్లు సంపాదించిన సెబి చీఫ్

**కాంగ్రెస్ మరో ఆరోపణ**

**ముంబై, సెప్టెంబరు 10:** హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత నుంచి రెగ్యులేటరీ సంస్థ సెబి చీఫ్ మాధవి పురీ బుచ్‌ను మరిన్ని వివాదాలు చుట్టుముడుతున్నాయి. తాజాగా ఆమెపై కాంగ్రెస్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. సెబి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తూ ఆమె ఉద్దేశపూర్వకంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని ఆరోపించింది. తన సొంత కంపెనీ నుంచి రూ.కోట్లు గడించారని పేర్కొంది. సెబీలో చేరిన తర్వాత తన సొంత అడ్వైజరీ కంపెనీ అగోరా ప్రైవేట్ లిమిటెడ్ కార్యకలాపాలు నిలిచిపోయినట్లు మాధవి చెప్పారు. కానీ ఆ సంస్థ సర్వీసులు కొనసాగడమే కాకుండా, 2016-2024 మధ్యరూ.2.95 కోట్ల మేర ఆదాయం గడించింది. ఈ కంపెనీకి మహీంద్రా అండ్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, పిడిలైట్, ఐసిఐసిఐ, విసు లీజింగ్ అండ్ ఫైనాన్స్, సెర్‌కార్ప్ వంటివి క్లయింట్‌లుగా ఉన్నాయి. ఒక్క మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ నుంచే ఆ కంపెనీకి రూ.2.59 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది సెబి నిబంధనలను ఉల్లంఘించడమే అని కాంగ్రెస్ ఆరోపించింది. అంతేకాకుండా మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ నుంచి మాధవి భర్త దావల్ రూ.4.78 కోట్ల మేర ఆదాయం పొందారని కాంగ్రెస్ తెలిపింది. మాధవి సెబి బోర్డులో పూర్తిస్థాయి సభ్యురాలుగా ఉన్న సమయంలోనే ఆమె భర్త ఈ ఆదాయాన్ని అందుకున్నారు అని ఆరోపించింది. కాగా ఇటీవల కూడా ఆమెపై కాంగ్రెస్ ఆరోపణలు చేసిన విషయం విదితమే. ముంబైలో మాధవికి చెందిన ఓ ప్రాపర్టీని సెబి దర్యాప్తు చేస్తున్న



ఓ సంస్థకు అద్దెకి ఇచ్చినట్లు పేర్కొంది. దాన్నుంచి ఆమె ఆదాయం పొందుతున్నట్లు ఆరోపించింది. మాధవి 2017లో సెబీలో చేరారు. 2022లో చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే 2019 నుంచి ఈ కంపెనీని తన భర్తే నిర్వహిస్తున్నారని మాధవి గతంలో తెలిపారు. అగోరాలోని తన వాటాలన్నింటిని 2022లో తన భర్తకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికీ అందులో ఆమెకు వాటాలున్నట్లు కొన్నికథనాలు చెబుతున్నాయి.

## 'ఇవి' సబ్సిడీపై కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** ఎలక్ట్రిక్ వాహనాలకు అందించే సబ్సిడీలకు తాను వ్యతిరేకం కాదని కేంద్ర రోడ్ రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రానున్న రెండేళ్లలో ఈవీ ధర పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఉంటుందన్నారు. భారత ఆటోమోటివ్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ 64వ వార్షిక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో మంత్రి ఈవీలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై ఈవీలకు ప్రభుత్వం అందించే రాయితీ అవసరం లేదని తెలిపినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. అవి కాస్తా వైరల్‌గా మారడంతో మంత్రి దీనిపై తాజాగా స్పష్టతనిచ్చారు. 'ఈవీలకు సంబంధించి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలకు నేను వ్యతిరేకం కాదు. దీనికి భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా నన్ను బాధ్యత వహించాలని, ఈవీలకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరితే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఈవీలు ప్రారంభమైనప్పుడు ఒక కిలోవాట్ అవర్ సామర్థ్యం కలిగిన లిథియం అయాన్ బ్యాటరీ ధర 150 డాలర్లుగా ఉండేది. ప్రస్తుతం దాని ధర 108-110 డాలర్లుగా ఉంది. ఇది రానున్న



రోజుల్లో రూ.8,300కు తగ్గుతుందని విశ్వసిస్తున్నాను. ఉత్పత్తి ఖర్చులు తగ్గినందున సబ్సిడీ లేకుండా కూడా కంపెనీలు వాటి ఖర్చులను నిర్వహించవచ్చని అంచనా వేశాను అని తెలిపారు. వచ్చే రెండేళ్లలో ఈవీ ధర పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఉంటుంది. కంపెనీల నిర్వహణ ఖర్చులు తగ్గుతున్నా యి. భవిష్యత్తులో సబ్సిడీల అవసరం ఉండకపోవచ్చు. ఒకవేళ ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారీ పరిశ్రమల శాఖ ఈ విభాగానికి మరింత రాయితీలు అవసరమని భావిస్తే, నేను దాన్ని వ్యతిరేకించను అని స్పష్టం చేశారు.

## మారుతి నుంచి కొత్త 'ఇవి' కారు


**ముంబై, సెప్టెంబర్ 10:** ప్రముఖ వాహన తయారీ కంపెనీ మారుతి సుజుకి త్వరలో 500 కి.మీ. పరిధితో కొత్త ఇవి కారును విడుదలచేయడానికి సిద్ధంగా ఉందని సంస్థ ఎంఇ, సిఇఒ హిసాషి టేకుచి సెప్టెంబరు 10న తెలిపారు. ఇండస్ట్రీ బాడీ సియామ్ 64వ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 60 కిలోవాట్-అవర్ బ్యాటరీతో నడిచే కొత్త ఈవీని లాంచ్ చేయబోతున్నాం. ఎగుమతులను పెంచడానికి మరిన్ని ఉత్పత్తులను తీసుకొస్తున్నాం. మా ఉత్పత్తులు, సేవలు, పరిష్కారాలు కస్టమర్ విశ్వాసాన్ని పెంచే విధంగా ఉంటాయని అన్నారు. ఈవీ వాహనాలపై పెద్ద ఎత్తున దృష్టి పెట్టాం. వీటిని యూరప్, జపాన్ మార్కెట్లకు ఎగుమతి చేస్తామని ఆయన అన్నారు. దేశీయ మార్కెట్లో కర్బన



ఉద్గారాలను తగ్గించడానికి తమ కార్లలో అన్ని రకాల సాంకేతికతలను వినియోగించుకోవాలని చూస్తున్నాం. ఈవీలు, హైబ్రిడ్ కార్లు కాకుండా, జీవ ఇంధనాలు, హైడ్రోజన్ వంటి మోడళ్లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు కలిగి ఉన్నామని సిఇఒ తెలిపారు. అలాగే ఎగుమతులను 2023 నాటికి పెంచుకోవాలని యోచిస్తున్నట్లు టేకుచి చెప్పారు. ప్రపంచంలో చాలా దేశాలు జీవ ఇంధనాల శక్తిని ఉపయోగిస్తున్నప్పటికీ, భారత్ వేగంగా జీవ ఇంధనాలలో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా మారగలదని, మిగతా దేశాలు భారత్ నుంచి నేర్చుకోవం ప్రారంభించగలవని ఆయన అన్నారు. ప్రత్యేకత దృష్ట్యా అభివృద్ధిచెందిన దేశంగా ఎదగగలదని చెప్పారు.

## భారత్‌లో ట్యాబ్లెట్ పిసిల జోరు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ట్యాబ్లెట్ పిసిల అమ్మకాలు భారత్‌లో జోరుగా సాగుతున్నాయి. 2024 ఏప్రిల్-జూన్‌లో దేశవ్యాప్తంగా 18.4 లక్షల యూనిట్లు కస్టమర్ల చేతుల్లోకి వెళ్లాయి. గతేడాది 2023 ఏప్రిల్-జూన్‌తో పోలిస్తే ఈ యేడాది జూన్ త్రైమాసికంలో అమ్మకాలు రెండింతలకుపైగా పెరిగి 129 శాతం వృద్ధి నమోదు చేయడం విశేషం. మార్కెట్ రీసెర్చ్ కంపెనీ ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ ప్రకారం రెండవ త్రైమాసికంలో ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం పెద్ద ఎత్తున ట్యాబ్లెట్ పిసిలను కొనుగోలు చేయడం, అలాగే గతేడాది ఏప్రిల్-జూన్‌లో అమ్మకాలు తక్కువగా ఉండడం 2024 జూన్ త్రైమాసికంలో అధిక వృద్ధి రేటుకు కారణం అయింది. 2023 ఏప్రిల్-జూన్‌లో 8లక్షల ట్యాబ్లెట్ పిసిలు అమ్ముడయ్యాయి. ట్యాబ్లెట్ పిసిల విపణిలో జూన్‌త్రైమాసికంలో 48.7 శాతం వాటాతో శామ్ సంగ్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. కమర్షియల్ సెగ్మెంట్‌లో 54.1, కంజ్యూమర్ విభాగంలో 38శాతం వాటాను శాంసంగ్ సాధించింది. ఈ కంపెనీ విక్రయాలు ఏకంగా మూడింతలై 9,01,000 యూనిట్లకు చేరుకున్నాయి. ఏసర్ 23.6 శాతం,



ఆపిల్ 9.5, లెనోవో 6.9, షావోమి 4.7శాతం వాటాతో ఆ తర్వాతి స్థానాల్లో పోటీపడుతున్నాయి. ఏసర్ అమ్మకాలు 27 వేల నుంచి 4,37,000 యూనిట్లకు పెరిగాయి. ఆపిల్ 12.3 శాతం వృద్ధితో 1,76,000 యూనిట్ల సేల్స్ సాధించింది. లెనోవో విక్రయాలు 2.8శాతం క్షీణించగా, షావోమి 85.8 శాతం దూసుకెళ్లింది. స్లేట్ ట్యాబ్లెట్ విభాగం గతేడాదితో పోలిస్తే 178.1శాతం పెరిగింది. డిటాచేబుల్ ట్యాబ్లెట్స్ సెగ్మెంట్ 23.6శాతం వార్షిక వృద్ధి నమోదు చేసింది.

# వాణిజ్యం

## ఆపిల్ ఫోన్ల అమ్మకాలను పెంచనున్న ఐఫోన్ 16


**వాషింగ్టన్, సెప్టెంబర్ 10:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ ఆపిల్ తాజాగా ఐఫోన్ 16 సిరీస్‌ను విడుదల చేసిన విషయం విదితమే. ఈ మోడల్ భారత్‌లో ఆపిల్ ఫోన్ల అమ్మకాలకు భారీ ఊతం కల్పిస్తుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. 2024 చివరి నాటికి సుమారు 1.3 కోట్ల ఐఫోన్‌లను విక్రయించడానికి కపంఎనీకి వీలు కల్పిస్తుందని, దీంతో ఆపిల్ వాల్యూమ్‌పరంగా 8శాతం మార్కెట్ వాటాను పొందగలదని విశ్లేషకులు అంచనా వేశారు. ముఖ్యంగా రాబోయే పండుగ సీజన్‌కు ముందు ఫోన్ లాంచ్ కావ డం వల్ల ప్రీమియం స్మార్ట్‌ఫోన్ సెగ్మెంట్‌లో అమ్మకాలపరంగా ఐఫోన్ 16తో పాటు ఇతర ఆపిల్ ఉత్పత్తులు కూడా రికార్డు స్థాయిలో విక్రయాలను నమోదు చేస్తాయని అంచనా. ఇండస్ట్రీ ఇంటెలిజెన్స్ గ్రూప్ సైబర్ మీడియా రీసెర్చ్ హెడ్ ప్రభు రామ్ మాట్లాడుతూ, ఈ కొత్త మోడల్ భారత్‌లో ఆపిల్ వృద్ధి వేగాన్ని మరింత వేగవంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఎక్కువ మంది కొనుగోలుదారులు పాత మోడల్‌ను విడిచి పెట్టి తాజా ఐఫోన్ మోడల్‌లకు ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. భారతదేశంలో లాంచ్ చేసిన త్రైమాసికం కాలంలో ఐఫోన్ 15తో పోలిస్తే ఐఫోన్ 16 సిరీస్ సంవత్సరానికి 30శాతం పెరుగుతుందని విశ్లేషణ పేర్కొంది. కంపెనీ 2024లో దాదాపు 12.5-13మిలియన్ల ఐఫోన్లను రవాణా చేస్తుందని అంచనా వేస్తున్నాము. అవి భారత్‌లో వాల్యూమ్‌పరంగా దాదాపు 8 శాతం కంటే ఎక్కువ మార్కెట్ వాటాను చేరుకోవడానికి సిద్ధంగాఉన్నాయని విశ్లేషకుల వెల్లడి. రాబోయే నెలల్లో పండుగల కోసం ఐఫోన్ 14,




15, మ్యాక్‌బుక్స్, ఐప్యాడ్‌లు వంటి ఉత్పత్తులపై ధర తగ్గుదలతోపాటు, పలుఆఫర్లు కూడా లభించనుండగా వినియోగదారుల నుంచి వీటి కొనుగోళ్లకు డిమాండ్ పెరిగే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయని కూడా తెలిపింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల నేపథ్యంలో దేశీయ సూచీలు రాణించాయి. అమెరికా మార్కెట్లు కోలుకోవడంతో ఆసియా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ట్రేడయ్యాయి. దీనికి విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు తోడవ్వడంతో మన సూచీలు రాణించాయి. నిఫ్టీ మళ్లీ 25వేల మార్కు ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,768.72 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు ఒడుదుడుకులు ఎదుర్కొన్నా, తర్వాత లాభాల్లోనే కొనసాగిందిద. ఇంట్రాడేలో 82,196.55 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచీ, చివరికి 361.75 పాయింట్ల లాభంతో 81,921.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 104.70 పాయింట్లు పెరిగి 25,041.10 వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.97గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.